ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, నవంబర్ 15, 2025 | సంపుటి - 22 | సంచిక 54 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జయభేరి

## భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు

- రెండో స్థానంలో నిలిచిన మాగంటి సునీత
- డిపాజిట్ కోల్పోయిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి



**హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్లకుపైగా మెజార్టీతో ఆయన గెలుపొందారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే ఇది అత్యధిక మెజార్టీ కావడం గమనార్హం. ఇకపోతే ఈ స్థానంలో పోటీచేసిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. ఓట్ల లెక్కింపు మొదలైన దగ్గరి నుంచే నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రౌండ్ రౌండ్‌కూ అది మరింత పెరిగింది. ఏ ఒక్క రౌండ్‌లోనూ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆధిక్యం దక్కించుకోలేకపోయారు. పదిరౌండ్లలోనూ ఆధిక్యం నిలుపుకోవడం విశేషం.**

**హైదరాబాద్,నవంబర్14(నినాదం):** నవీన్ యాదవ్ నయా రికార్డ్ సృష్టించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వ్యక్తిగా ఘనత సాధించారు. జూబ్లీహిల్స్ నియోజవరంలో ఇప్పటివరకు అత్యధిక మెజార్టీ పీజేఆర్ కుమారుడు విష్ణు పేరిట(2009లో 21,741) ఉండేది. ఇక, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ 2014లో 9,242, 2018లో 16,004, 2023లో 16,337 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తాజాగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,658 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించి నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా రికార్డ్ క్రియేట్ చేశాడు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికను రాష్ట్రంలో ప్రధాన పార్టీలైనా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ తరుపున స్థానికుడు నవీన్ యాదవ్ బరిలోకి దిగగా..

7

## ఫలించిన సిఎం రేవంత్ వ్యూహం

- జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్‌లో ఉత్సాహం
- వరుసగా రెండుసీట్లు గెలుచుకున్న ఘనత కంటోన్మెంట్
- జూబ్లీహిల్స్‌తో నగరంలో ఖాతా

# ఈ విజయంతో మా బాధ్యత పెరిగింది



## జూబ్లీహిల్స్‌లో ప్రజలు విలక్షణమైన తీర్పు

## రెండేళ్ల మా పాలనను గమనించి ఓటేశారు

7

- హైదరాబాద్ అభివృద్ధిలో ఇక మరింత దూకుడు
- విపక్షాలు విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలి
- రాష్ట్ర సమస్యల పరిష్కారంలో కిషన్ రెడ్డి సహకరించాలి
- సచివాలయానికి రావాలని స్వయంగా ఆహ్వానిస్తున్నా
- కెటిఆర్, హరీష్ రావులు బాధ్యతాయుత పాత్ర నిర్వహించాలి
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ వెల్లడి

## 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- శాఖల వారీగా పాల పాలసీపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- ఏర్పాట్లు, పాలసీ రూపకల్పనపై రేవంత్ సమీక్ష



**హైదరాబాద్, నినాదం:** డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహించబోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుం టున్న సందర్భంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ సమ్మిట్ గురించి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. తరువాయి 7లో..

## మిర్యాలగూడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

7

**హైదరాబాద్‌లో రిజిస్ట్రార్ ఇంట్లో కూడా..**

**రూ.63,160 స్వాధీనం, వివరాలు తెలిపిన ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర**



**నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 14(నినాదం):** నల్గొండ జిల్లా మిర్యాలగూడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు శుక్రవారం ఆకస్మాత్తుగా దాడులు చేశారు. ఏకకాలంలో హైదరాబాదులోని రిజిస్ట్రార్ ఇంట్లో కూడా సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ జగదీశ చంద్ర మాట్లాడుతూ నల్గొండ జిల్లా మిర్యాలగూడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై అనేక ఫిర్యాదులు అందాయని ఆ మేరకు అకస్మాత్తుగా దాడులు నిర్వహించామని చెప్పారు.

## కాంగ్రెస్ ప్రజాపాలనకు ప్రజల తీర్పు.. జూబ్లీహిల్స్ గెలుపు

- టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్
- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు ప్రజలు



**హైదరాబాద్, (నినాదం):** ఇచ్చిన తీర్పే.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ గెలుపు అని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ అన్నారు. హైదరాబాద్ లోని ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు ఎంత దుష్ప్రచారం చేసినా ఓటర్లు ప్రతిపక్షాల కుట్రలను పసిగట్టి, అభివృద్ధికే పట్టం కట్టారన్నారు.

7

## నేడు బీహార్.. రేపు బెంగాల్

- బీహార్‌లో సొంతంగా 92 స్థానాల్లో గెలుపు
- జూబ్లీహిల్స్‌లో గెలిచింది ఎంఐఎం మాత్రమే
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి బండి



**హైదరాబాద్,నవంబర్14(నినాదం):** నేడు బిహార్‌లో విజయం సాధించామని.. రేపు పశ్చిమ బెంగాల్‌లో సైతం బీజేపీ విజయం సాధిస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై శుక్రవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుతో కలిసి బండి సంజయ్ విలేకరతో మాట్లాడారు. బిహార్‌లో స్వతహాగా బీజేపీ 92 స్థానాల్లో గెలిచిందన్నారు. ఇక బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ ఉప ప్రాంతీయ పార్టీగా మారిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పని అయిపోయిందని.. ఇక ఆయన పబ్జి ఆడుకోవాలంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుపై మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో గెలిచింది ఎంఐఎం అభ్యర్థి అని చెప్పారు. తరువాయి 7లో..

## బీహార్ ఫలితాలతో కాంగ్రెస్ ఖేల్ ఖతం

6

- వరుస పరాజయాలు మూట కట్టుకున్న పార్టీ
- బీహార్‌లో ఓట్ చోరీ పేరుతో నానాయాగీ చేసిన రాహుల్
- ఫలితాల వెల్లడితో రాహుల్.. ఎక్కడ అంటూ నెటిజన్ల ప్రశ్న

## బీహార్‌లో అడ్రస్ లేని ప్రశాంత్ కిశోర్

- వ్యూహకర్తకే షాకిచ్చిన సొంత రాష్ట్రం
- ఖాతా కూడా తెరవడం కష్టమే

## స్పీకర్ సమక్షంలో ఎమ్మెల్యేల విచారణ



**అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాసరెడ్డి హాజరు**

**హైదరాబాద్,నవంబర్14(నినాదం):** పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో శుక్రవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాసరెడ్డి కేసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించారు. ఆ క్రమంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని పిటిషనర్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అలాగే ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పిటిషనర్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. తరువాయి 7లో

## దేశానికి గేట్‌వేలా మారుతున్న ఏపీ

- పెట్టుబడిదారుల లక్ష్యంగా ఎదుగుతోన్న రాష్ట్రం
- పెట్టుబడులకు అనుకూలంగా 25 పాలసీలు అమలు
- 2047లోగా నంబర్ వన్ ఎనానమీ దిశగా భారత్
- 17 నెలల్లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- వచ్చే పదేళ్లలో వన్ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులకు ప్లాన్
- స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ
- విశాఖ సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు కీలక ప్రసంగం

5



### అభివృద్ధి, సంక్షేమంలో బాబు రోల్ మోడల్

- హైదరాబాద్‌ను గ్లోబన్ ఐటి కేంద్రంగా తీర్చి దిద్దారు
- మోడీ నేతృత్వంలో అర్థికాభివృద్ధి భారత్ దూకుడు
- విశాఖ సిఐఐ సదస్సులో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

5

### విశాఖలో అట్టహాసంగా సిఐఐ సదస్సు

**గవర్నర్, సిఎంలతో కలసి ప్రారంభించి ఉపరాష్ట్రపతి**

**ఎపి గ్రోత్ ఇంజన్‌గా మారిందన్న పలువురు పారిశ్రామికవేత్తలు**

5

### గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖపట్నం

- 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం
- విజనరీ సీఎం చంద్రబాబు వల్లే ఇదంతా సాధ్యం
- ఎపి గురించే కాకుండా దేశం గురించి ఆలోచించే నేత చంద్రబాబు
- సిఐఐ సదస్సులో కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్



## ఫోరెన్సిక్ విభాగంలో 60 పోస్టులు

**నోటిఫికేషన్ విడుదల**

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీలో 60 పోస్టులకు నోటిఫికేషన్ జారీ అయింది. సైంటిఫిక్ ఆఫీసర్స్, సైంటిఫిక్ అసిస్టెంట్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, ల్యాబ్ అసిస్టెంట్స్ పోస్టులకు నోటిఫికేషన్ వెలువడిరది. ఈనెల 27 నుంచి డిసెంబరు 15 వరకు దరఖాస్తులు స్వీకరించ నున్నారు. నోటిఫికేషన్ పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌లో చూడాలని అధికారులు తెలిపారు.

7



## మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**ఈనెల 16 నుంచే ప్రత్యేక సర్వీసులు**

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో బాలల దినోత్సవం





నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 14 (నినాదం) : నిజామాబాద్ నగరంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ గూపనపల్లి బ్రాంచ్ లో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ కో ఆడినేటర్ మహిపాల్ రెడ్డి పిల్లలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు స్వప్న మాట్లాడుతూ చాచా నెహ్రూ అని పిల్లలు ప్రేమగా పిలుచుకునే భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటామని, నేటి బాలలే-రేపటి పౌరులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రీప్రైమరీ కోఆర్డినేటర్ సౌజన్య, డీన్ ఈశ్వర్, ఇంచార్జీ శశిచంద్ర, ప్రైమరీ ఇంచార్జీ శ్రీలత, ప్రి ప్రైమరీ ఇంచార్జీ లావణ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాలందరూ,విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే వినాయక నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో పిల్లల ప్రీతిపాత్రుడైనటువంటి జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా జాతీయ బాలల దినోత్సవంను పాఠశాలలో పిల్లల ఆటపాటలతో చాలా ఘనంగా జరుపుకున్నారు. నేటి బాలలే రేపటి బావిభారత పౌరులు అని విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. లత, డీన్ సంకరి రాజ్ కుమార్, ఇంచార్జిలు, తోటి సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వజ్ఞ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు




ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 14(నినాదం): వీడీఓఎస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత తొలి ప్రధాని పండిట్ జవ హర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల బంగారు భవిష్యత్తులోనే భారతదేశ భవితవ్యం ఆధారపడి ఉంది. దేశ భవిష్యత్ నిర్మాణం పాఠశాలల్లోనే జరుగుతుంది గాని పార్లమెంట్‌లో కాదు అని నెహ్రూ గారి సందేశాన్ని విద్యార్థులకు గుర్తుచేశారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని వాటి సాధనకు క్రమశిక్షణ, ప్రణాళిక, కృషి అవసరమని సూచించారు.అలాగే స్వాతంత్ర్యం అనంతరం నెహ్రూ దేశ తొలి ప్రధానిగా చేసిన సేవలను, పిల్లలపై ఆయనకున్న అపారమైన ప్రేమను వివరిస్తూ నవంబర్ 14న ఆయన పుట్టినరో జునే బాలల దినోత్సవంగా ఎందు కు జరుపుకుంటామో వివరించా రు. విద్యార్థులకు పునాది పాఠ శాలే..నేటి విద్యాలయాలే ఆధునిక దేవాలయాలు అన్న నెహ్రూ గారి వ్యాఖ్యలను కూడా ఉటంకిం చారు.కార్యక్రమంలో భాగంగా చిన్నారులు చాచా నెహ్రూ, మహా త్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ తదితర జాతీయ నాయకుల వేష ధారణలతో ఆకట్టు కున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యా లు, సాంస్కృతిక కార్యక్ర మాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయు లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### ఆరోగ్యంగా జీవించాలంటే
## వ్యాయామం అవసరం
### లయన్స్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి




కల్వకుర్తి, నవంబర్ 14 (నినాదం) : సమాజంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించాలంటే శారీరక శ్రమ, వ్యాయామం అవసరమని లయన్స్ డిస్టిక్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని లయన్స్ క్లబ్ కల్వకుర్తి, లయన్స్ క్లబ్‌ఆఫ్ ఆమనగల్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచం మధుమేహ దినోత్సవం సందర్భంగా మధుమేహంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా మహేంద్రకుమార్‌రెడ్డి హాజరై ర్యాలీ ప్రారంభించి, మాట్లాడుతూ రోజురోజుకు ప్రజలలో మధుమేహం (డయాబెటిక్) వ్యాధి విస్తరిస్తుంద న్నారు. నేటి సమాజంలో ఆహారపు అలవాట్లు వ్యవహార శైలి ఈ వ్యాధి వ్యాప్తికి ప్రధాన కారణమన్నారు. డయాబెటిక్ వచ్చినవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ఆహార అలవాట్లను మార్చుకోవడంతో పాటు ప్రతినిత్యం వ్యాయామంతో, వాకింగ్ చేయాలన్నారు. ప్రతిరోజు వాకింగ్ చేయడంతో పాటు ప్రతి వ్యక్తికి 6 నుండి 8 గంటల పాటు నిద్ర అవసరమన్నారు.ప్రతిమూడు నెలలకు ఒకసారి వైద్యులను సంప్రదించి దయాబెటిక్ పరీక్ష చేయించుకోవాలని మహేంద్ర కుమార్ రెడ్డి కోరారు.

## జూబ్లీహిల్స్ గెలుపు.. కాంగ్రెస్ నేతల సంబరాలు



దమ్మపేట, నవంబర్ 14(నినాదం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా మండల పరిధిలోని చిన్నగొల్లగూడెం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విజయోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుర్రం మల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకే మొగ్గు చూపారని, ఇది ప్రజా విజయమని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే ఉత్సాహం తో భారీ మెజారిటీతో కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధిస్తుందని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరుమూళ్ళ పవన్, మచ్చల శివ, పూచి గోపి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల కళాశాలలో బాలల దినోత్సవం



నిజామాబాద్‌ప్రతినిధి,నవంబర్ 14(నినాదం): జక్రాన్ పల్లి ఆదర్శ పాఠశాల, కళాశాలలో శుక్రవారం ఘనంగా బాలలదినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులు పాల్గొని ఒక్కరోజు టీచర్లుగా క్లాసులు బోధించారు.అదేవిధంగా విద్యార్థులు ప్రిన్సిపాల్, టీచర్లు అందరిని శాలువాతో సన్మానించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, కంచరి రవికుమార్, సత్యం,ఇఫ్రా,బాల్‌రాజ్ సాయికుమార్, గంగరాజు, నజీర్, రహీం,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

---

**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda**

**రామాంతపూర్ బ్రాంచ్,**
3-12-50/ఎ, గణేష్ నగర్, శ్రీనివాస పురం రోడ్, రామాంతపూర్, హైదరాబాద్-500013. ఫోన్: 91 40 2703 0032, 2703 0478, సెల్ నెం. 917993316563, ఇ-మెయిల్: ramant@bankofbaroda.com

### సంక్షిప్త వాహన ఇ-వేలము ప్రకటన

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన తనఖాత/రుణ ఒప్పందం ప్రకారం క్రింద ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి తనఖా పెట్టిన మోటారు వాహనాన్ని బ్యాంకు తిరిగి స్వాధీనము చేసుకోవడమైనది/జప్తు చేయడమైనది మరియు క్రింద తెలిపిన ఖాతా/లులలోని బకాయి మొత్తములను వసూలు చేసుకొనుటకు "ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో", మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాదిపదికన అమ్మబడును. రుణగ్రహీత/లు/ హామీదారు/ల వాహనము/మొత్తం బకాయిలు/రిజర్వు ధర/ఇ-వేలం తేది & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం ఈ క్రింది విధముగా ఉన్నవి.

**రుణగ్రహీత/లు/హామీదారు పేరు & చిరునామా:** కృష్ణ బాబు బివి, ఫ్లాట్ నెం. 26, ఇంటి నెం. 8-26/హెచ్‌హెచ్‌హెచ్/402, ఫ్లాట్ నెం. 402, హరి హర హిల్స్, రోడ్ నెం. 10ఎ, బండారి లేఅవుట్, నిజాంపేట, కెవి రంగారెడ్డి, తెలంగాణ-500090. **మొత్తం బకాయిలు:** 13.11.2025 నాటికి రూ. **5,45,258/-** (రూపాయలు ఐదు లక్షల నలభై ఐదు వేల రెండు వందల యాభై ఎనిమిది మాత్రమే) దానిపై ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ + ఏదైన చట్టపరమైన ఖర్చులు వగైరా. (రికవరీ ఏదైన ఉంటే అది తీసివేయగా)

| క్ర. సం. | వాహనము యొక్క వివరణ | రిజర్వు ధర | బయానా |
|---|---|---|---|
| 1. | Vehicle Make & Model RTO Regd No.: REGD NO TS08JG3219 MAKERS NAME: TATA MOTORSMAKERS CLASS: TATA PUNCH ADV 1.2P BS6 MT REGD: 08-08-2022, MFG: August 2022, Vehicle Colour: DAYTONA GREY, CHASIS NO: MAT634022NPHV9305, ENGINE NO: REVTRN1OHXXME2936 | రూ. 5,85,000/- | రూ. 58,500/- |
| | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | |

ఖాతా పేరు: SARFAESI వేలం ప్రక్రియ సేకరణ ఖాతా నెం. 34010015181219, IFSC కోడ్ BARB0RAMANT, (Fifth letter ZERO), బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, రామాంతపూర్ బ్రాంచ్.

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://baanknet.com/ఇ-వేలము తేది/రోజు/సమయం: 16.12.2025, మంగళవారము మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేది: 16.12.2025, మంగళవారము సా. 04.00 గం.లలోగా, ఔత్సాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనమును తేది: 15.12.2025, సోమవారము ఉ. 10.00 గం.ల నుండి సా. 05.00 గం.లలోగా (మెస్సర్స్ బ్రైట్ సెక్యూరిటీస్ అండ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్, ప్లాట్ నెం. 480, రోడ్ నెం. 5ఎ, గోపాల్ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, 9989894455 పార్కింగ్ యార్డు వద్ద) తనిఖీ చేసుకొనవచ్చును. ఆన్‌లైన్ వేలం ప్రాసెస్ కొరకు అధీకృత అధికారి, శ్రీ ప్రకాష్ రాథోడ్, ఫోన్ నెం. +91 7993316563 వారిని సంప్రదించవలెను.

**ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు:**

1) ఎటువంటి కారణము తెలపకుండా అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 2) ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును నిర్వహించటకు/వాయిదావేయుటకు/రద్దుచేయుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 3) అధీకృత అధికారి తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి ఇతర భారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు https://baanknet.com కు రిఫర్ చేయవలెను).
గమనిక: పార్కింగ్ యార్డ్ నుండి వాహనాలను విడుదల చేసిన తేదీ నుండి వాహనాలను విడుదల చేసే తేదీ వరకు వాహన పార్కింగ్ ఛార్జీలు మరియు RTO సంబంధిత ఛార్జీలను బిడ్డర్ భరించాలి.

తేది: 14.11.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

---

**HINDUJA HOUSING FINANCE**

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015, CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**అనుబంధము-IV-ఎ (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము) ఇ-వేలం కమ్ అమ్మకం కోసం బహిరంగ ప్రకటన (అనుబంధము-IV-ఎ ) (రూల్ 8(6))**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం") క్రింద హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్) దాని కార్పొరేట్ ఆఫీస్ 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015 మరియు ప్రాంతీయ కార్యాలయము: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్- అశోక్ భూపాల్ చాంబర్స్, యూనిట్ నెం. 101, మున్సిపల్ నెం. 1-8-271 నుండి 273 & 1-8-301 నుండి 302, 1వ అంతస్తు, సర్దార్ పటేల్ రోడ్ సికింద్రాబాద్-500003 వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే హెచ్‌హెచ్‌ఎఫ్ యొక్క అధీకృత అధికారి ("ఏఓ") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసు ప్రకారం సెక్షన్ 13(4) కు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయి మొత్తాన్ని రాబట్టుకోవడానికి క్రింద తెలిపిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే & అక్కడ ఏముందో అది" ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్ www.bankeauctions.com లో ఇచ్చిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా దిగువ సంతకముదారుచే అమ్మకం నిర్వహించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం: | స్వాధీనతా తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేది |
|---|---|---|---|---|---|
| 1 | 1. లలిత కటకం, 2. ఆకాష్ కటకం, ఇరువురి నివాసం: ఇంటి నెం. ఎల్‌ఐజి-156, 3వ అంతస్తు, VII ఫేజ్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్. రుణ ఖాతా నెం. AP/HDB/SCDB/A000000090. | 16/11/2024 & రూ. 27,09,724/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 18/02/2025; 05/11/2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 29,23,773/- | రూ. 30,00,000/-; బయానా (ఇఎండి) రూ. 3,00,000/- | 15-డిసెంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు; బయానా చివరి తేది: 16-డిసెంబర్-2025న ఉ. 10 గం॥ల వరకు; ఇ-వేలం తేది/సమయం: 16-డిసెంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, బాచుపల్లి మం॥, నిజాంపేట గ్రా॥ వద్ద గ్రామకంతం లోపల "రెడ్డి నిలయం"లోని 27.33 చ॥గ॥లు (164 చ॥గ॥లలోనిది) భూమి అవిభాజ్యవాటాతో పాటు 750 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని) మరియు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో ఫ్లాట్ నెం. 201 (రెండవ అంతస్తు)లోని ఇంటి నెం. 1-97/201 (పిటిఐఎన్ నెం. 1266200348) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 6' వెడల్పు కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఫ్లాట్ నెం. 202. **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, సి) ఖాతా నెం. HHFLTDAPHDBSCDBA090, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 2 | 1. అబ్దుల్ సత్తార్ మొహమ్మద్ 2. అబ్దుల్ జబ్బర్ మొహమ్మద్ 3.అరీఫ బేగం ఇరువురి నివాసం: ఇంటి నెం. 11-3-266/1, మహమూద్‌గూడ, పాన్ షాప్ దగ్గర, వారాసిగూడ, సికింద్రాబాద్ జిల్లా, హైదరాబాద్, టిజి-500061. రుణ ఖాతా నెం. AP/HDB/SCDB/A000000098 | 21/12/2024 & రూ. 15,89,826/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 25/05/2025; 17/10/2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 18,47,426/- | రూ. 43,83,000/-; బయానా (ఇఎండి) రూ. 4,38,300/- | 15-డిసెంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు; బయానా చివరి తేది: 16-డిసెంబర్-2025న ఉ. 10 గం॥ల వరకు; ఇ-వేలం తేది/సమయం: 16-డిసెంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** టిజి-500061, హైదరాబాద్, సికింద్రాబాద్, వారాసిగూడ, పాన్ షాప్ దగ్గర, మహమూద్‌గూడ వద్ద సర్వే నెం. 18లో 60 చ॥గ॥లు లేదా 50.16 చ॥మీ॥ల విస్తీర్ణములో 300 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో నివాస ఇంటి నెం. 11-3-266/1, పిటిఐఎన్ నెం. 1181110323 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నెం. 11-3-266/1, దక్షిణం: ఇంటి నెం. 11-3-266/1 యొక్క భాగము, తూర్పు: 15'0 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి భూమి. **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, సి) ఖాతా నెం. HHFLTDAPHDBSCDBA098, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 3 | 1. భీమిశెట్టి అనూష 2. భీమిశెట్టి ఆంజనేయులు ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-78, రామాలయం వీధి, సోమారం గ్రా॥, నేరేడుచర్ల మం॥, సూర్యాపేట, తెలంగాణ-508218. రుణ ఖాతా నెం. AP/HDB/NLGD/A000000134. | 31/07/2024 & రూ. 9,31,845/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 21/10/2024; 06/11/2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 12,04,773/- | రూ. 13,76,640/-; బయానా (ఇఎండి) రూ. 1,37,664/- | 15-డిసెంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు; బయానా చివరి తేది: 16-డిసెంబర్-2025న ఉ. 10 గం॥ల వరకు; ఇ-వేలం తేది/సమయం: 16-డిసెంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** జిల్లా రిజిస్ట్రార్ నల్గొండ, సూర్యాపేట రెవెన్యూ జిల్లా, సబ్ రిజిస్ట్రార్ హుజూర్‌నగర్, మండల పరిషత్ నేరేడుచర్ల, సోమారం గ్రా॥ పరిధి వద్ద 129 చ॥గ॥ల విస్తీర్ణముతో సిసి రూఫ్ ఇంటి నెం. 1-62 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: భీమిశెట్టి జయమ్మ ఇల్లు, దక్షిణం: భీమిశెట్టి యేసు ఖాళీ భూమి, తూర్పు: సిసి రోడ్డు, పడమర: కలం వెంకటేశ్వర్లు ఇల్లు. **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, సి) ఖాతా నెం. HHFLTDAPHDBNLGDA134, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 4 | 1. ఇంజమూరి పెద నాగేష్ 2. ఇంజమూరి పద్మ ఇరువురి నివాసం: ఇంటి నెం. 7-40, నేరేడుచర్ల టౌన్ & మం॥, సూర్యాపేట, తెలంగాణ-508218. రుణ ఖాతా నెం. AP/HDB/NLGD/A000000121. | 31/07/2024 & రూ. 8,21,318/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 21/10/2024; 06/11/2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 1087326/- | రూ. 15,86,880/-; బయానా (ఇఎండి) రూ. 1,58,688/- | 15-డిసెంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు; బయానా చివరి తేది: 16-డిసెంబర్-2025న ఉ. 10 గం॥ల వరకు; ఇ-వేలం తేది/సమయం: 16-డిసెంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** జిల్లా రిజిస్ట్రార్ నల్గొండ, సూర్యాపేట రెవెన్యూ జిల్లా, సబ్ రిజిస్ట్రార్ హుజూర్‌నగర్, మండల పరిషత్ నేరేడుచర్ల, నేరేడుచర్ల మం॥ & మున్సిపాలిటీ పరిధి, బ్లాక్ నెం. 7 వద్ద 50 చ॥గ॥ల విస్తీర్ణముతో సిసి రూఫ్ ఇంటి నెం. 7-40 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇంజమూరి లక్ష్మి ఇల్లు, దక్షిణం: మున్సిపాలిటీ రోడ్డు, తూర్పు: దారి మరియు నాగులపాటి రాఘవయ్య ఇల్లు, పడమర: షేక్ ఖాజా మొయినుద్దీన్ ఖాళీ భూమి. **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, సి) ఖాతా నెం. HHFLTDAPHDBNLGDA121, డి) IFSC Code: HDFC0004989. | | | | |

**ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకానికి నిబంధనలు & షరతులు: 1.** ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే, అక్కడ ఏమైనా & రికోర్స్ లేని ప్రాతిపదికన" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. **2.** ఆస్తి/ఆస్తుల వివరాలు ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా వదిలివేయుటకు బాధ్యత వహించరు. వాస్తవంగా ఉన్నవి & కొలతలు భిన్నంగా ఉండవచ్చు. **3.** సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఇ-వేలం అమ్మకపు నోటీసు అనేది సాధారణ ప్రజలకు వారి బిడ్‌లను సమర్పించడానికి ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ తరఫున ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండదు మరియు పరిగణించబడదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/లు సమర్పించే ముందు ఆస్తి/ఆస్తుల శీర్షిక & ప్రస్తుత స్థితి మరియు క్లెయిమ్‌లు/బకాయిల గురించి స్వంతంగా స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. **4.** వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అందించిన వేలం ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ పద్ధతి" ద్వారా మాత్రమే జరుగుతుంది, వారు ఇ-వేలం వేదిక ద్వారా వేలం ప్రక్రియ మొత్తాన్ని ఏర్పాటు చేసి సమన్వయం చేసుకోండి. **5.** బిడ్డర్లు తమకు నచ్చిన ప్రదేశం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. **6.** వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం. 68, 3వ అంతస్తు, సెక్టార్ 44, గురుగావ్, హర్యానా-122003 (సంప్రదింపు నెం. 7291981124,25,26)ను సంప్రదించవచ్చు. మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, కుమారి ధరణి, మొబైల్: 9948182222. ఇమెయిల్: andhra@c1india.com. **7.** ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు https://www.bankeauctions.comలో ముందుగానే తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ అందుకున్న వెంటనే ఉద్దేశించిన బిడ్డర్లు పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్చుకోవాలని సూచించారు. **8.** ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% (పైన పేర్కొన్న విధంగా) తిరిగి చెల్లించదగిన బయానాని ఆసక్తి గల బిడ్డర్లు డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో **16-డిసెంబర్-2025** లేదా అంతకు ముందు చెల్లించాలి. **9.** ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ ఫారమ్ (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్)ను సక్రమంగా నింపి బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, అధీకృత అధికారి, హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ బ్రాంచ్ కార్యాలయము: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, అశోక భూపాల్ చాంబర్స్, యూనిట్ నెం. 101, మున్సిపల్ నెం. 1-8-271 నుండి 273 & 1-8-301 నుండి 302, 1వ అంతస్తు, సర్దార్ పేట్ రోడ్, సికింద్రాబాద్-500003 అనే చిరునామాకు సీలు వేసిన కవర్‌లో **16-డిసెంబర్-2025న** ఉ. 10.00 గం॥లలోగా సమర్పించాలి. సీల్డ్ కవర్ పై "ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్ సంబంధించిన (పైన పేర్కొన్న విధంగా) ఆస్తుల రుణ ఖాతా కోసం" అని వ్రాయాలి. **10.** బయానాతో బిడ్డను సమర్పించడానికి చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి తాను అందుకున్న బిడ్డను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ బిడ్డను కోట్ చేసి, సెక్యూర్డ్ క్రెడిటార్‌తో పేర్కొన్న ఇఎండిని చెల్లించిన) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు నిర్ధారించాలి, తద్వారా ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆ బిడ్డర్లు మాత్రమే ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రక్రియలలో పాల్గొనడానికి వీలు కల్పిస్తారు. **11.** అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కరికి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేయబడితే ఇ-వేలం ముగింపు సమయం ఆటోమేటిక్‌గా ప్రతిసారి 10 నిమిషాలు పొడిగించబడుతుంది. **12.** ఒకసారి వేసిన బిడ్డను రద్దు చేయలేరు లేదా ఉపసంహరించుకోలేరు. బిడ్డర్‌కు ఇచ్చిన యూజర్ ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతనే చేసినట్లుగా పరిగణించబడుతుంది. **13.** ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడటానికి అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ మొత్తాన్ని అధీకృత అధికారి, శ్రీ ఎస్. భాస్కర్ (సిఎల్‌ఎం), ఎ. ప్రీతమ్ (ఆర్ఆర్‌ఎం), బ్రాంచ్ కార్యాలయము: హిందూజ హౌసింగ్ లిమిటెడ్, అశోక భూపాల్ చాంబర్స్, యూనిట్ నెం. 101, మున్సిపల్ నెం. 1-8-271 నుండి 273 & 1-8-301 నుండి 302, 1వ అంతస్తు, సర్దార్ పేట్ రోడ్, సికింద్రాబాద్-500003 మరియు సర్వీసు ప్రొవైడర్ ఇద్దరికీ ఇమెయిల్ ద్వారా ధృవీకరించాలి. **14.** విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన రోజునే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి, అతని పేరున కొట్టివేయబడుతుంది మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు డిడి/పే ఆర్డర్/NEFT/RTGS/చెక్ ద్వారా హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున చెల్లించాలి. **15.** విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్దేశ సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని మళ్ళీ అమ్మకానికి ఉంచబడుతుంది. **16.** విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన పూర్తి అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా మరింత సమయం ఇవ్వవచ్చు. **17.** విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% (అమ్మకపు ఆదాయం నుంచి) టిడిఎస్ కింద చెల్లించాలి మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు అమ్మకపు ధర మొత్తాన్ని (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గించిన తర్వాత) డిపాజిట్ చేయాలి, అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని దినాలలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేదా అధీకృత అధికారి తగినదిగా భావించే పొడిగించిన సమయంలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేనిచో బయానా డిపాజిట్ జప్తు చేయబడుతుంది. **18.** అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ మున్సిపల్/ పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏవైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్‌లు చేయాలి. **19.** మొత్తం కొనుగోలు ధర/బిడ్డ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నులు/ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి అమ్మకపు సర్టిఫికేట్ జారీ చేస్తారు. **20.** రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలు, ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. **21.** అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం అమ్మకపు చర్యలను వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం అమ్మకం షెడ్యూల్ చేయబడిన అమ్మకపు తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. **22.** అధీకృత అధికారి నిర్ణయం తుదిగా ఉంటుంది, దానికి కట్టుబడి ఉండాలి మరియు ప్రశ్నించ వీలులేనిది. **23.** బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లు అందరు, ఇ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి అర్థం చేసుకున్నట్లుగా మరియు వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. **24.** మరిన్ని తదుపరి వివరాలు మరియు సందేహాల కోసం, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లోని అధీకృత అధికారి, ఎస్. భాస్కర్ (సిఎల్‌ఎం) సెల్ నెం. 8247673058 ను సంప్రదించవలెను. **25.** ఈ ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) ప్రకారం, పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం అమ్మకం నిర్వహించడం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారులకు 15 రోజుల నోటీసుగా కూడా ఉంటుంది.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 15.11.2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**ప్రత్యేక సూచనలు/హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైన లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటికి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించబడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు/ బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.**

## రైతుల శ్రేయస్ కోసమే సహకార బ్యాంకు ఏర్పాటు
### బ్యాంకు వారోత్సవాల్లో వివి పాలెం సొసైటీ చైర్మన్ రావూరి




ఖమ్మం, నవంబర్ 14(నినాదం): రైతుల శ్రేయస్ దృష్టిలో ఉంచుకొని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ సహకార పరపతి సంఘాలను ఏర్పాటు చేసిందని వి వెంకటాయపాలెం సొసైటీ చైర్మన్ రావుల సైదు బాబు అన్నారు. శుక్రవారం వెంకటాయపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం 72 వ అఖిల భారత సహకార వారోత్సవాల దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘ ఉపాధ్యక్షుడు రావెళ్ళ శ్రీనివాసరావు సంఘ డైరెక్టర్లు బానోతు వెంకన్న ,మొర్రిమేకల నాగేశ్వరరావు, సంఘ సెక్రెటరీ తిరుపతిరావు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

---

**HINDUJA HOUSING FINANCE**

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV — స్వాధీనత ప్రకటన — (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) ల పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | **1. శ్రీ అయితా పవనకల్యాణ్ (రుణగ్రహీత), 2. శ్రీమతి అయితా మరియ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 2-76, నాగుర్లపల్లె, నాగుర్లపల్లె, నర్సంపేట, రూరల్, నర్సంపేట, తెలంగాణ, ఇండియా - 506132. **రుణ ఖాతా నెంలు. AP/WGL/WRNG/A000000754.** | 13.08.2025 రూ. 6,21,160/- | 12-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఆస్తి యొక్క షెడ్యూల్: సబ్ రిజిస్ట్రార్ నర్సంపేట అధికారి పరిధి, రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధి, వరంగల్ జిల్లా, నర్సంపేట మం॥, నాగుర్లపల్లి గ్రా॥ వద్ద 511.90 చ॥గ॥లు లేదా 428.10 చ॥మీ॥ల విస్తీర్ణములో 521.75 చ॥అ॥ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా, ఇంటి నెం. 2-76 కలిగిన ఖాళీ స్థలం గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఆర్ & బి రోడ్డు (మదన్నపేట నుండి నర్సంపేట), పడమర: ఖాళీ స్థలం మరియు బుర్రి సాంబయ్య ఇల్లు, ఉత్తరం: ఖాళీ స్థలం మరియు కుక్కుముడి యాశోబ్ ఇల్లు, దక్షిణం: కందికొండ శోభారాణి ఖాళీ స్థలం | | |
| 2 | **1. కుమారి గీడి అపర్ణ (రుణగ్రహీత), 2. శ్రీ గీడి విజయ్ కుమార్ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 5-73, పల్లగుట్ట, వరంగల్, రూరల్, వరంగల్, తెలంగాణ, ఇండియా- 506144 **మరియు ఇంకా ఇక్కడ కూడా నివాసం:** కుమారి గీడి అపర్ణ & విజయ్ కుమార్, ఇంటి నెం. 5-71/1, పల్లగుట్ట గ్రా॥, చిల్పూర్ మం॥, జనగాం జిల్లా, పల్లగుట్ట జనగాం, రూరల్, వరంగల్, తెలంగాణ, ఇండియా - 506144. **రుణ ఖాతా నెంలు. AP/WGL/WRNG/A000000627.** | 23.07.2025 రూ. 9,33,581/- | 12-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఆస్తి యొక్క షెడ్యూల్: ఎస్.ఆర్.ఓ. ఘన్‌పూర్ పరిధిలోని ఆధార్ నెం. 4847 0063 7071, తెలంగాణ-506144, జనగాం జిల్లా, చిల్పూర్ మం॥, పల్లగుట్ట గ్రా॥, డోర్ నెం. 5-71/1లోని నివాస భూమిలో 129.50 చ॥గ॥లు లేదా 108.27 చ॥మీ॥ల విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో భూమి మరియు ఆర్.సి.సి. భవనము యావదాస్తి. ఆర్‌సిసి ప్లింత్ ఏరియా: 540 చ॥అ॥లు: సరిహద్దులు: తూర్పు: 3 అడుగుల వెడల్పు దారి, పడమర: దార సుదర్శన్ ప్లాటు, ఉత్తరం: దార మోస ఎల్లయ్య ఇల్లు, దక్షిణం: 3 అడుగుల వెడల్పు దారి. | | |
| 3 | **1. శ్రీ మన్నన్ షేక్ (రుణగ్రహీత), 2. శ్రీమతి మున్నీసా బేగం షేక్ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 6-125, మునగాల, మునగాల మం॥, కనకదుర్గ దేవాలయం దగ్గర రూరల్, మునగాల, తెలంగాణ, ఇండియా - 508233 **మరియు ఇంకా ఇక్కడ కూడా నివాసం:** ఇంటి నెం. 6-190, మునగాల (గ్రా॥), మునగాల మం॥, మెయిన్ రోడ్, రూరల్, మునగాల, తెలంగాణ, ఇండియా - 508233. **రుణ ఖాతా నెంలు. AP/WGL/KMAM/A000000085.** | 13.08.2025 రూ. 6,41,022/- | 12-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఆస్తి యొక్క షెడ్యూల్: జిల్లా రిజిస్ట్రార్ నల్గొండ, సబ్ రిజిస్ట్రార్ కోదాడ, సూర్యాపేట జిల్లా, మునగాల మం॥, మునగాల రెవెన్యూ, మునగాల రెసిడెన్షియల్ ఏరియా, బ్లాక్ నెం. 6, మునగాల గ్రా॥ వద్ద మొత్తం 111 చ॥గ॥లు లేదా 92.796 చ॥మీ॥ల విస్తీర్ణములో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ ఏరియా 104 చ॥అ॥ల విస్తీర్ణంలో, నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ ఏరియా 104 చ॥అ॥లవిస్తీర్ణంలో ఇంటి నెం. 6-190 మరియు అసెస్‌మెంట్ నెం. 886 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: షేక్ అక్బర్ ఇల్లు, దక్షిణం: షేక్ నూరుద్దీన్ ఇల్లు, తూర్పు: బొబ్బిలి మట్టా రెడ్డి ఇల్లు, పడమర: జి.పి. రోడ్డు. | | |
| 4 | **1. శ్రీ నాగరాజు ఆదపు (రుణగ్రహీత), 2. శ్రీమతి ఉమా ఆదపు (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: 15-2-6/5, ఖానాపురం, ఖానాపురం హవేలీ, మెయిన్ రోడ్, అర్బన్, ఖమ్మం (అర్బన్), తెలంగాణ, ఇండియా - 507002. **రుణ ఖాతా నెంలు. AP/WGL/KMAM/A000000228.** | 13.08.2025 రూ. 11,86,476/- | 11-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఆస్తి యొక్క షెడ్యూల్: ఖమ్మం జిల్లా మరియు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ఖానాపురం వద్ద సర్వే నెం. 177/^ఎ & 177/^బి లలో స్థలం విస్తీర్ణము 100.00 చ॥గ॥లు కలిగిన ప్లాట్ నెం. 9లోని నివాస గృహము ఇంటి నెం. 15-2-6/5 యావదాస్తి. సరిహద్దులు: బిఏరియా 384.38 చ॥అ॥ల ఆర్‌సిసి: ఉత్తరం: ఇతరుల భూమి, దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 10, పడమర: ప్లాట్ నెం. 9 భాగములోని ఎస్. రాధిక యొక్క ప్లాటు. | | |
| 5 | **1. శ్రీ నానగిరి కిషన్ (రుణగ్రహీత), 2. శ్రీమతి నానగిరి కవిత (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 5-1-180/9-2, సంజయ్ నగర్, జనగాం, జనగాం, అర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా 506167. **రుణ ఖాతా నెంలు. AP/WGL/WRNG/A000000534.** | 13.08.2025 రూ. 7,15,781/- | 12-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఆస్తి యొక్క షెడ్యూల్: ఎస్.ఆర్.ఓ. జనగాం పరిధిలోని ఆధార్ నెం. 2073 8996 4645, తెలంగాణ-506167, జనగాం టౌన్ మరియు జిల్లా, సంజయ్ నగర్ వద్ద 88.00 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్‌తో కూడిన భూమి మరియు ఆర్.సి.సి. భవనం భూమి నివాసం డోర్ నెం. 5-1-180/9-2 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బి.సి. హాస్టల్, పడమర: ఎం.సి రోడ్డు, ఉత్తరం: జి. రాజు ఖాళీ స్థలం, దక్షిణం: హింగె మహేందర్ కాళీ స్థలం. | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 15-11-2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

---

## కీర్తి ఇండస్ట్రీస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: ప్లాట్ నెం. 40, ఐ.డి.ఎ., బాలానగర్, హైదరాబాద్-500037 CINNO.:L11100TG1982PLC003492

**30 సెప్టెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికపు మరియు అర్ధ సంవత్సరపు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల సారాంశము**

(రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | త్రైమాసికపు ముగింపు 30.09.2025 | 30.06.2025 | 30.09.2024 | అర్ధ సంవత్సరపు ముగింపు 30.09.2025 | 30.09.2024 |
|---|---|---|---|---|---|---|
| | | (ఆడిట్‌కానివి) | | | (ఆడిట్‌కానివి) | |
| | కొనసాగుతున్న ఆపరేషన్స్: | | | | | |
| I. | ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము | 2,247.52 | 3,058.36 | 2,213.22 | 5,305.88 | 5,410.80 |
| II. | ఇతర ఆదాయము | 21.48 | 17.49 | 13.45 | 38.97 | 26.90 |
| III. | మొత్తం ఖర్చులు | 3,028.14 | 3,477.55 | 3,512.64 | 6,505.69 | 7,556.34 |
| IV. | ప్రస్తుత కాలమునకు నికర లాభం/(నష్టం) (మినహాయించబడిన/లేదా అసాధారణ ఐటమ్స్‌కు పన్ను ముందు) | (759.14) | (401.70) | (1,285.97) | (1,160.84) | (2,118.63) |
| V. | ప్రస్తుత కాలమునకు నికర లాభం/(నష్టం) పన్నుకు పూర్వము (మినహాయించబడిన/లేదా అసాధారణ ఐటమ్స్‌కు తరువాత) | (759.14) | (401.70) | (1,285.97) | (1,160.84) | (2,118.63) |
| VI. | ప్రస్తుత కాలమునకు నికర లాభం/(నష్టం) పన్ను తరువాత (మినహాయించబడిన/లేదా అసాధారణ ఐటమ్స్‌కు తరువాత) | (531.43) | (284.49) | (583.74) | (815.51) | (1,177.19) |
| | నిలిపివేసిన ఆపరేషన్స్: | | | | | |
| VII. | ప్రస్తుత కాలమునకు నికర లాభం/(నష్టం) పన్ను తరువాత నుండి నిలిపివేయబడిన నిర్వహణలు | (12.02) | 45.49 | 131.96 | 33.06 | 177.01 |
| VIII. | ప్రస్తుత కాలమునకు నికర లాభం/(నష్టం) (VI+VII) | (543.45) | (239.00) | (451.78) | (782.45) | (1,000.18) |
| IX. | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (ప్రస్తుత కాలమునకు లాభం/(నష్టం) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)) | (543.45) | (239.00) | (451.78) | (782.45) | (1,000.18) |
| X. | చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఒక్కొక్కటి రూ. 10/- ల ముఖ విలువతో) | 801.67 | 801.67 | 801.67 | 801.67 | 801.67 |
| XI. | ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/-ల చొప్పున) | | | | | |
| | ఆపరేషన్స్ కొనసాగుతూ: బేసిక్ & డైల్యూటెడ్ (త్రైమాసికానికి వార్షికం కానివి) | (6.63) | (3.55) | (7.28) | (10.17) | (14.68) |
| | ఆపరేషన్స్ నిలిపివేసిన: బేసిక్ & డైల్యూటెడ్ (త్రైమాసికానికి వార్షికం కానివి) | (0.15) | 0.57 | 1.65 | 0.41 | 2.21 |

**గమనికలు:**

ఎ) 30 సెప్టెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికపు మరియు అర్ధసంవత్సరపు కొరకు పైన తెలిపిన కంపెనీ యొక్క ఫలితములను సంబంధిత రూల్స్‌తో చదువబడుతూ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద సూచించినట్లుగా భారతీయ గణాంక ప్రామాణికమును (Ind-AS)కు అనుగుణంగా మరియు సెబీ ద్వారా జారీ చేసిన మార్గదర్శకములు మరియు ఇతర గణాంక విధానాలను అనుసరించి తయారు చేయడమైనది.
బి) పైన తెలిపిన ఫలితములు ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడినవి మరియు తేది: 13.11.2025న జరిగిన సంబంధిత సమావేశములలో బోర్డు డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
సి) పూర్వపు ఆర్థిక ఫలితాల నమూనాలో ఎక్కడైతే అవసరమని భావించినారో అక్కడ రీ గ్రూప్/తిరిగి ఏర్పాట్లు/తిరిగి పేర్కొనబడినవి.
డి) పైన తెలిపిన ఆడిట్‌కానీ ఆర్థిక ఫలితాల నమూనా యొక్క సవివరమైన సారాంశమును సెబి LODR రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజ్‌లో దాఖలు చేసినారు. ఆడిట్‌కానీ ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com మరియు కంపెనీల వెబ్‌సైట్ www.keerthiindustries.com వద్ద కూడా లభ్యమగును.

కీర్తి ఇండస్ట్రీస్ లిమిటెడ్ కొరకు
సం/- (Er. J.S. రావు)
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00029090

ప్రదేశము: హైదరాబాద్
తేది: 13.11.2025

---

**GAYATRI**

## గాయత్రి షుగర్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ & కార్పొరేట్ ఆఫీస్: 6-3-1090, బి2, టి.ఎస్.ఆర్. టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082, తెలంగాణ, ఇండియా,
ఇ-మెయిల్: compliance.gayatrisugars@gayatri.co.in, CIN: L15421TG1995PLC020720

**30 సెప్టెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికపు మరియు అర్ధ సంవత్సరపు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల సారాంశము**

(రూ. లక్షలలో)

| వివరములు | త్రైమాసికపు ముగింపు 30.09.2025 (ఆడిట్‌కానివి) | త్రైమాసికపు ముగింపు 30.09.2024 (ఆడిట్‌కానివి) | అర్ధ సంవత్సరపు ముగింపు 30.09.2025 (ఆడిట్‌కానివి) |
|---|---|---|---|
| ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం | 1,356.25 | 1,160.73 | 4,141.17 |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) (పన్ను మినహాయించిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ పూర్వము) | (2,121.25) | (2,133.31) | (3,980.90) |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్నుకు పూర్వము (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (2,121.25) | (2,133.31) | (3,980.90) |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్ను తర్వాత (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (2,121.25) | (2,133.31) | (3,980.90) |
| ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/(నష్టం) కలిగియుండి (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) | (2,130.55) | (2,144.11) | (3,999.51) |
| ఈక్విటీ వాటా మూలధనం | 7,430.05 | 6,736.38 | 7,430.05) |
| రిజర్వులు (రివాల్యేషన్ రిజర్వు మినహాయించి) క్రితం సంవత్సరం ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీటల్ చూపిన విధంగా | - | - | - |
| ఒక్కొక్క షేర్ నుండి ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) (ఆపరేషన్స్ కొనసాగిన లేక కొనసాగకపోయిననూ) బేసిక్ (రూ. లలో): | (2.86) | (3.21) | (5.36) |
| డైల్యూటెడ్ (రూ. లలో) (*యాంటీ డైల్యూటివ్) | *(2.86) | *(3.21) | *(5.36) |

**గమనిక:**

1. పైన తెలిపిన ఫలితములను ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి మరియు సిఫార్సు చేసి మరియు 14.11.2025న జరిగిన కంపెనీయొక్క బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించడమైనది.
2. సెబి (లిస్టింగ్ & అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు/సంవత్సరపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్చేంజ్‌లో నమోదు చేయడమైనది. ఈ వివరణాత్మక త్రైమాసికపు/సంవత్సరపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనాను స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ అనగా BSE లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్: www.bseindia.com వద్ద మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.gayatrisugars.com వద్ద కూడా లభ్యమగును.

బోర్డువారి ఆదేశానుసారం
గాయత్రి షుగర్స్ లిమిటెడ్ కొరకు
సం/- టి. సరితరెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00017122)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14.11.2025

# COSYN LIMITED

CIN: L72200TG1994PLC017415
ప్లాట్ నెం. 15, టిపి హౌస్, 3వ అంతస్తు, జైహింద్ ఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ- 500 081-ఇండియా.
ఫోన్ నెం: +91 733 066 6517 - 20, ఫ్యాక్స్: +91 (40) 4000 9888,
ఇ-మెయిల్ ఐడి: comsec@cosyn.in. వెబ్‌సైట్: www.cosyn.in

**31 సెప్టెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికపు మరియు అర్ధ సంవత్సరపు (స్వతంత్ర మరియు ఏకీకృత) ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల సారాంశం**

(రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | స్వతంత్ర | | | | | | ఏకీకృత | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | త్రైమాసికపు ముగింపు | | | ఆరు నెలల ముగింపు | | సంవత్సరపు ముగింపు | త్రైమాసికపు ముగింపు | | | ఆరు నెలల ముగింపు | | సంవత్సరపు ముగింపు |
| | | 30.09.2025 (ఆడిట్‌కానివి) | 30.06.2025 (ఆడిట్‌కానివి) | 30.09.2024 (ఆడిట్‌కానివి) | 30.09.2025 (ఆడిట్‌కానివి) | 30.09.2024 (ఆడిట్‌కానివి) | 31.03.2025 ఆడిట్‌అయినవి | 30.09.2025 (ఆడిట్‌కానివి) | 30.06.2025 (ఆడిట్‌కానివి) | 30.09.2024 (ఆడిట్‌కానివి) | 30.09.2025 (ఆడిట్‌కానివి) | 30.09.2024 (ఆడిట్‌కానివి) | 31.03.2025 ఆడిట్‌అయినవి |
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము (నికరం) | 634.04 | 71.30 | 328.58 | 705.34 | 671.51 | 1,480.55 | 634.04 | 71.30 | 328.58 | 705.34 | 671.51 | 1,480.55 |
| 2 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) (పన్ను మరియు అసాధారణ ఐటమ్స్ పూర్వము) | 3.19 | 4.45 | 1.58 | 7.64 | 6.33 | 41.28 | 3.19 | 4.45 | 1.55 | 7.64 | 6.30 | 41.21 |
| 3 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) పన్నుకు పూర్వము, (అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 3.19 | 4.45 | 1.58 | 7.64 | 6.33 | 41.28 | 3.19 | 4.45 | 1.55 | 7.64 | 6.30 | 41.21 |
| 4 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్ను తర్వాత (అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 2.21 | 3.73 | 1.07 | 5.94 | 4.64 | 16.02 | 2.21 | 3.73 | 1.04 | 5.94 | 4.61 | 15.94 |
| 5 | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (లాభము/(నష్టము) కలిగియున్నవి ప్రస్తుత కాలమునకు (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయము (పన్ను తర్వాత)) | 2.21 | 3.73 | 1.07 | 5.94 | 4.64 | 16.02 | 2.21 | 3.73 | 1.04 | 5.94 | 4.61 | 15.95 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10/- చొప్పున) | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 | 750.00 |
| 7 | ఒక్కొక్క షేర్ నుండి ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/- చొప్పున) (ఆపరేషన్స్ కొనసాగిన మరియు కొనసాగక పోయిననూ) బేసిక్ & డైల్యూటెడ్ | 0.03 | 0.05 | 0.01 | 0.08 | 0.06 | 0.21 | 0.03 | 0.05 | 0.01 | 0.08 | 0.06 | 0.21 |

**గమనిక:**
1. సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్స్ 33 క్రింద స్టాక్‌ఎక్స్చేంజ్‌లో పైన తెలిపిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక సారాంశం యొక్క నమూనాను దాఖలు చేసినారు. ఈ వివరణాత్మక ఆర్థిక ఫలితాల నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా **www.bseindia.com** మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా **www.cosyn.in** వద్ద లభించును.

తేది: 14.11.2025
ప్రదేశం: హైదరాబాద్
కంపెనీ వెబ్‌సైట్‌లో ఫలితాలను వీక్షించడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి.

డైరెక్టర్ల తరపున మరియు కొరకు
సం/-
రావి విష్ణు
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01144902

# కెర్నెక్స్ మైక్రో సిస్టమ్స్ (ఇండియా) లిమిటెడ్

KERNEX Delivering Railway Safety
నమోదిత కార్యాలయము: ప్లాట్ నెం. 38-41, హార్డ్‌వేర్ పార్క్, టిఎస్‌ఐఐసి లేఅవుట్, సర్వే నెం. 1/1, కంచ ఇమరత్, రావిర్యాల (గ్రా॥), మహేశ్వరం మం॥, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-501510.

**30 సెప్టెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికపు మరియు సంవత్సరంపు కొరకు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాలు (స్వతంత్ర & ఏకీకృత) సారాంశం**

(రూ. లక్షలలో)

| వివరములు | స్వతంత్ర | | | | ఏకీకృత | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | త్రైమాసికపు ముగింపు | | ఆరు నెలల ముగింపు | సంవత్సరపు ముగింపు | త్రైమాసికపు ముగింపు | | ఆరు నెలల ముగింపు | సంవత్సరపు ముగింపు |
| | 30.09.2025 (ఆడిట్‌కానివి) | 30.09.2024 (ఆడిట్‌కానివి) | 30.09.2025 (ఆడిట్‌కానివి) | 31.03.2025 ఆడిట్‌అయినవి | 30.09.2025 (ఆడిట్‌కానివి) | 30.09.2024 (ఆడిట్‌కానివి) | 30.09.2025 (ఆడిట్‌కానివి) | 31.03.2025 ఆడిట్‌అయినవి |
| నిర్వహణల నుండి మొత్తం ఆదాయం | 4,534.92 | 4,115.97 | 9,874.69 | 18,965.11 | 4,711.68 | 4,121.94 | 10,304.67 | 18,977.39 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్స్‌కు ముందు) | 508.62 | 723.01 | 1,459.12 | 3,337.43 | 910.36 | 679.97 | 1,865.54 | 3,250.61 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభం/(నష్టం) పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్స్‌కు తరువాత) | 508.62 | 723.01 | 1,459.12 | 3,337.43 | 910.36 | 679.97 | 1,865.54 | 3,250.61 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభం/(నష్టం) పన్ను తరువాత (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్స్‌కు తరువాత) | 250.34 | 724.51 | 986.87 | 5,091.71 | 652.09 | 681.47 | 1,393.30 | 5,004.88 |
| ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (ప్రస్తుత కాలమునకు లాభం/(నష్టం) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)) | 250.34 | 724.51 | 986.87 | 5,071.56 | 649.17 | 681.47 | 1,390.38 | 4,987.13 |
| ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10/-) | 1,675.94 | 1,675.94 | 1,675.94 | 1,675.94 | 1,675.94 | 1,675.94 | 1,675.94 | 1,675.94 |
| రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వులు కలపకుండా క్రితం సంవత్సరం బ్యాలెన్స్ షీటులో చూపిన విధంగా) | | | | 15,700.90 | | | | 14,115.11 |
| ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (అసాధారణ ఐటమ్స్‌కు ముందు) (ఒక్కొక్కటి రూ. 10/- (ఎ) బేసిక్ | 1.49 | 4.32 | 5.89 | 30.38 | 3.87 | 4.09 | 8.38 | 29.98 |
| (బి) డైల్యూటెడ్ | 1.49 | 4.32 | 5.87 | 30.35 | 3.86 | 4.09 | 8.36 | 29.95 |

**గమనికలు:**
1. పైన తెలిపిన ఫలితములను ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి మరియు సిఫార్సు చేసి మరియు 13 నవంబర్, 2025న జరిగిన కంపెనీయొక్క బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించడమైనది.
2. సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు/సంవత్సరపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేయడమైనది. ఈ వివరణాత్మక త్రైమాసికపు/సంవత్సరపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా BSE లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్: www.bseindia.com వద్ద మరియు NSE లిమిటెడ్ www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ అనగా www.kernex.in వద్ద కూడా లభ్యమగును.

బోర్డువారి ఆదేశానుసారం
కెర్నెక్స్ మైక్రో సిస్టమ్స్ (ఇండియా) లిమిటెడ్ కొరకు
సం/- శ్రీలక్ష్మి మంతెన
మేనేజింగ్ డైరెక్టర్
DIN:07996443

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13.11.2025

# బ్యాంక్ ఆఫ్ బరోడా — రామాంతపూర్ బ్రాంచ్,

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
3-12-50/ఎ, గణేష్ నగర్, శ్రీనివాస పురం రోడ్, రామాంతపూర్, హైదరాబాద్-500013. ఫోన్: 91 40 2703 0032, 2703 0478, సెల్ నెం. 917993316563, ఇ-మెయిల్: ramant@bankofbaroda.com

## బంగారం వేలము నోటీసు

ఈ క్రింద తెలిపిన వ్యక్తులకు తెలియజేయడమేమనగా వారి రుణ ఖాతాలలో బకాయిలు చెల్లించుటలో విఫలమైనారు. రిజిస్టర్డ్ పోస్టు ద్వారా నోటీసులు పంపిననూ అవి బట్వాడా కాకుండా బ్యాంకుకు తిరిగి వచ్చినవి. కావున **15.12.2025**న లేదా ఆలోగా వారి పూర్తి రుణములను మరియు ఇతర చార్జీలతో చెల్లించి తనఖా పెట్టిన సెక్యూరిటీలను విడిపించుకోవలసిందిగా కోరుతూ, విఫలమైనచో **16.12.2025**న లేదా ఏదైన ఇతర సౌకర్యమైన తేదీన బ్యాంకు వారి విచక్షణ మేరకు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా **మ. 02.00 గం॥లకు** బ్యాంకు ఆవరణములో రుణగ్రహీత యొక్క బాధ్యతపై బ్యాంకు ద్వారా బహిరంగ వేలము నిర్వహించి సెక్యూరిటీలను అమ్మబడును.

| క్ర. సం. | రుణ తేది | రుణ నెం. | రుణగ్రహీత పేరు మరియు చిరునామా | గరిష్ట బరువు గ్రా॥లలో | నికర బరువు గ్రా॥ లలో |
|---|---|---|---|---|---|
| 1. | 07-02-2025 | 34010600 007117 | శ్రీ మొగడంపల్లి కృష్ణ గౌడ్, ఇంటి నెం. 3-12-121/ఎ/1, ఫ్లాట్ నెం. 001, సాయి సీమందర్ అపార్ట్‌మెంట్స్, గణేష్ నగర్, రామాంతపూర్, అంబర్‌పేట్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500013. | 71.60 | 54.50 |

**సదరు వేలమును క్రింది నిబంధనలను అనుసరించి నిర్వహించబడును:**
'ఏది ఎలా ఉందో అది అలానే' నిబంధనపై.
1. విజేత బిడ్డరు బిడ్డు మొత్తమును ఒకేసారి RTGS/NEFT/ఆన్‌లైన్ విధానములో మాత్రమే చెల్లించవలెను మరియు సదరు ఆభరణములను డెలివరీ చేసుకోవడంలో అతను/ఆమె విచక్షణ మేరకు పూర్తిగా వారిదే బాధ్యత ఎటువంటి కారణము లేకుండా సదరు బిడ్డరుకు మా బ్యాంకుతో ఎటువంటి రీకోర్స్ లేదు.
2. సదరు ఖాతాలో తనఖా పెట్టిన ఆభరణములను అవసరమైన మేరకే అన్ని లేదా ఏవైన వాటిని మాత్రమే వేలము వేయుటకు లేదా ఎటువంటి ముందస్తు కారణము తెలుపకుండా మరియు పూర్తి విచక్షణ మేరకు వేలము నిలిపివేయుటకు బ్యాంకు వారికి పూర్తి హక్కులు కలవు.
3. ఎటువంటి ముందస్తు కారణము తెలుపకుండా ఏదైన బిడ్డు స్వీకరించుటకు లేదా నిరాకరించుటకు బ్యాంకు వారికి పూర్తి హక్కులు కలవు.
4. బ్యాంకు వారి సౌకర్యం మేరకు ఏ సమయములోనైన ఏదైన తదుపరి తేదీకి వేలం అమ్మకం వాయిదా/నిర్వధిక వాయిదా వేయుటకు బ్యాంకు వారికి పూర్తి హక్కులు కలవు మరియు ఇందుకు సంబంధించి ఏదైన ముందస్తు నోటీసుతో క్లెయిమ్ చేసుకొనుటకు ఏ వ్యక్తికి హక్కులు ఉండవు.
5. ఒక వేళ విజేత బిడ్డరు బిడ్డు మొత్తము చెల్లించలేక పోయినచో మరియు/లేదా ఏదైన కారణములతో వాయిదా/నిర్వధిక వాయిదా/తాజా వేలము అమ్మకము నిర్వహించుటకు గాను అవసరమైనచో వేలము పూర్తి చేయుటకు అతను/ఆమె వైఫల్యత కారణముగా బ్యాంక్ వారికి ఏదైన నష్టము వాటిల్లినచో అందుకుగాను అతను/ఆమె బ్యాంకు వారికి నష్టపరిహారం చెల్లించవలసియున్నది.

తేది: 14.11.2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

# హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

## అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులు పూర్తైన తరువాత దిగువ తెలిపిన రుణగ్రహీత/లు/హామీదారు/లు లకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు నిబంధనలోని నిబంధన 8తో చదవబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూలీ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు **భౌతికముగా స్వాధీనం** చేసుకోవడమైనదని రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా, దరఖాస్తు నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | నాటికి రావలసిన బకాయి మొత్తం | భౌతికంగా స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ పిప్పెర శ్రీధర్ .....రుణగ్రహీత, 2. శ్రీమతి పిప్పెర అమృత ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-3-220, చైతన్యనగర్, మెట్‌పల్లి, సెమీఅర్బన్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా - 505325. రుణ నెం. AP/KRM/VMLD/A000000059 & AP/KRM/JGTL/A000000112 & CO/CPC/CPOF/A000002004. | 02/05/2024, రూ. 15,04,426/- (రూపాయలు పదిహేను లక్షల నాలుగు వేల నాలుగు వందల ఇరవై ఆరు మాత్రమే) | 14-11-2025 రూ. 16,91,506/- | 11-11-2025 |
| | **ఆస్తి వివరణ:** ఆస్తి యొక్క షెడ్యూల్: రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మెట్‌పల్లి అధికార పరిధి జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి టౌన్ మరియు మం॥, చైతన్య నగర్ వద్ద 99.11 చ॥గ॥లు లేదా 82.86 చ॥మీ॥ల ఏరియాలోని ఇంటి నెం. 1-3-220/1 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మంచర్ల కుమార స్వామి ఇల్లు (ఇంటి నెం. 1-3-219), మోచి సంగ భవన్ & మర్రి జయ శ్రీ ఖాళీ భూమి మరియు పెండెం బాలయ్య, పడమర: పిప్పెర గంగు ఇల్లు (ఇంటి నెం. 1-3-220), ఉత్తరం: సూరుకుట్ల శ్రీనివాస్ ఇల్లు (నేను అమ్మాను), దక్షిణం: 15' వెడల్పు రోడ్డు. | | | |
| 2 | 1. శ్రీమతి గొడికె మంజుల .....రుణగ్రహీత, 2. శ్రీ గొడికె రాజు ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-1-216, హాజీపుర, కోరుట్ల, జగిత్యాల్, తెలంగాణ-505326. రుణ నెం. AP/KRM/JGTL/A000000074. | 27-02-2024, రూ. 10,55,988/- (రూపాయలు పది లక్షల యాభై ఐదు వేల తొమ్మిది వందల ఎనభై ఎనిమిది మాత్రమే) | 14-11-2025 రూ. 12,59,664/- | 13.11.2025 |
| | **ఆస్తి వివరణ:** సబ్ జిల్లా రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కోరుట్ల అధికార పరిధి మరియు జగిత్యాల జిల్లా, కోరుట్ల టౌన్ మరియు మం॥, భీమునిదుబ్బ వద్ద సర్వే నెంలు. 123 మరియు 125 లలో భూమి విస్తీర్ణము ఏరియా 195.00 చ॥గ॥ల (163.03 చ॥మీ॥లు)తో ఆర్‌సిసి గృహము నెం. 1-1-216 భాగము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గొడికె శ్రీనివాస్ యొక్క కొత్తగా కాంట్రాక్టింగ్ ఇంటి నెం. 1-1-216 (భాగము), పడమర: మంచాల శ్రీనివాస్ ఇంటి నెం. 1-1-215, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఆర్.టి.సి. డిపో ప్రహరి గోడ. | | | |

ఈ ఆస్తితో వ్యవహరించరాదని ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా పైన తెలిపిన డిమాండ్ మొత్తానికి మరియు దానిమీద తదుపరి వడ్డీకి **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు/హామీదారు/లు లను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ప్రదేశం: కరీంనగర్, తేది: 15-11-2025
సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



**భీమదేవరపల్లి నవంబర్ 14 (నినాదం) :** మొంథా తుఫాను వల్ల పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. తుఫాను వల్ల మృతి చెందిన బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలన్నారు. ముల్కనూర్ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఉన్నచోటే ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తకొండ వీరభద్రుని బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మండల సురేందర్, నాయకులు సంపత్, నవాబ్ పాషా, దర్నా శ్రీనివాస్, మార్పాటి మహేందర్ రెడ్డి, శనిగరపు సదానందం, గుడికందుల రాజు, చిరంజీవి తదితరులు ఉన్నారు.

# హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

## అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి స్వప్న అక్కి శ్రీనయ్య (రుణగ్రహీత), 2. శ్రీనయ్య తండ్రి రాములు (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 2-23, జూపల్లి గ్రామం, వెల్దండ మండలం, నాగర్ కర్నూల్ జిల్లా, తెలంగాణ-509324. రుణ ఖాతా నెం.లు AP/MHB/DNWD/A000000004. | 24/02/2025 Rs.12,00,000/- | 13-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఎస్ఆర్ఓ జడ్చర్ల పరిధిలోని తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, బదేపల్లి, సాయి నగర్ కాలనీ వద్ద ఉన్న బ్లాక్ నెం.13, సర్వే నెం. 102లోని 150 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.167లోని సగం పూర్తి అయిన గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.166, దక్షిణం: ప్లాట్ నెం.167 మిగిలిన భాగము, తూర్పు: 20 అడుగుల రోడ్డు పశ్చిమం: ప్లాట్ నెం. 163. గమనిక: " ఈ నోటీసు ద్వారా, ఈ ఎల్ఎఎన్ జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా గుర్తుచేసుకుంటున్నాము." | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 15-11-2025
సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## బిసి బాలుర వసతి గృహాన్ని సందర్శించిన తహశీల్దార్ ఇబ్రహీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కల్వకుర్తి, నవంబర్ 14 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో గురువారం విద్యార్థులను కొట్టిన విషయం గురించి విచారించేందుకు తహశీల్దార్ ఇబ్రాహీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్ కుమార్ లు హాస్టల్ ను సందర్శించారు. వారు విద్యార్థులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరికీ సమాచారం ఇవ్వకుండా హాస్టల్ వార్డెన్ వ్యవహరిస్తున్నారని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల తీరు మారకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ సురేష్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామరాజు, గోరటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, నాయకులు చంద్రకాంత్ రెడ్డి, పాండు రంగా రెడ్డి, నాని యాదవ్, దున్న భాస్కర్, భరత్ రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

# సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్

CIN: L18100TG2007PLC053831
రిజిస్టర్డ్ ఆఫీస్: 1వ అంతస్తు, సూర్య టవర్స్, 105, ఎస్.పి. రోడ్డు, సికింద్రాబాద్, తెలంగాణ-500003. కార్పొరేట్ ఆఫీస్: ఎ-101, కన్హ అపార్ట్‌మెంట్,128, ఛావని, కటోల్ రోడ్, నాగ్‌పూర్-440013, ఎంహెచ్. టెలి నెం. 040 27813360, 0712-2591072 ఇ-మెయిల్: samba.ngp@gmail.com, వెబ్‌సైట్: www.suryaamba.com

**30.09.2025తో ముగిసిన ఆడిట్‌కాని స్వతంత్ర ఆర్థిక ఫలితాల సారాంశం**

(అంకెలు రూ. లక్షలలో)

| వివరములు | త్రైమాసికపు ముగింపు | | | అర్ధ సంవత్సరపు ముగింపు | | సంవత్సరపు ముగింపు |
|---|---|---|---|---|---|---|
| | 30-09-2025 ఆడిట్‌కానివి | 30-06-2025 ఆడిట్‌కానివి | 30-09-2024 ఆడిట్‌కానివి | 30-09-2025 ఆడిట్‌కానివి | 30-09-2024 ఆడిట్‌కానివి | 31-03-2025 ఆడిట్‌అయినవి |
| ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము (నికరం) | 5,787.79 | 5,260.44 | 5,402.71 | 11,048.23 | 10,436.28 | 21,539.66 |
| ప్రస్తుత కాలమునకు లాభము (మినహాయించబడిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్‌కు పన్ను పూర్వము) | 102.55 | 81.22 | 22.45 | 183.76 | 47.37 | 284.97 |
| *పన్ను తరువాత ప్రస్తుత కాలానికి లాభం | 79.34 | 61.04 | (81.66) | 140.37 | (62.59) | 117.29 |
| ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం పన్ను తరువాత (ప్రస్తుత కాలానికి లాభం/(నష్టము) కలిగి ఉన్నది (పన్ను తరువాత)) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | 80.62 | 62.31 | (86.76) | 142.92 | (72.74) | 122.37 |
| చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఒక్కొక్కటి రూ. 10/- ల ముఖ విలువతో) | 293.19 | 293.19 | 293.19 | 293.19 | 293.19 | 293.19 |
| రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) & గత సంవత్సరపు ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో తెలిపిన విధముగా ఇతర ఈక్విటీ | - | - | - | - | - | 5,981.66 |
| ఒక షేరుకు ఆదాయములు (వార్షికము కానివి) (రూ. లలో) | | | | | | |
| బేసిక్: | 2.71 | 2.08 | (2.79) | 4.79 | (2.13) | 4.00 |
| డైల్యూటెడ్: | 2.71 | 2.08 | (2.79) | 4.79 | (2.13) | 4.00 |

*రిపోర్టింగ్ కాలమునకు మినహాయించిన మరియు అసాధారణ ఐటమ్‌లు ఏమీలేవు

**గమనికలు:**
1. 30 సెప్టెంబర్, 2025తో ముగిసిన త్రైమాసిక మరియు అర్ధ సంవత్సరపు కంపెనీ ఆర్థిక ఫలితములు ఆడిట్ కమిటీచే సమీక్షించబడి సిఫార్సు చేయబడినవి మరియు తేది: 14 నవంబర్, 2025న జరిగిన కంపెనీ బోర్డుచే సమావేశంలో ఆమోదించబడినవి. 30 సెప్టెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికపు మరియు అర్ధ సంవత్సరపు స్వతంత్ర ఆర్థిక ఫలితాలలో మార్పులేని అభిప్రాయంతో సంస్థ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు సంక్షిప్త సమీక్ష నివేదికను జారీచేసారని కంపెనీ ధృవీకరించినది.
2. ప్రస్తుత కాలమునకు ప్రజెంటేషన్ అనుగుణంగా అవసరమని భావించిన చోట గత కాలపు సంఖ్యలు రీ గ్రూప్ చేయబడినవి.
3. సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లో రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు ఆర్థిక ఫలితాల యొక్క పైన తెలిపిన వివరమైన నమూనా యొక్క సారాంశము స్టాక్ ఎక్స్ఛేంజ్ వద్ద దాఖలు చేయబడినవి. సవివరమైన ఆర్థిక ఫలితములు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: www.suryaamba.com లో లభించును.

సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ కొరకు
సం/- వీరేందర్ కుమార్ అగర్వాల్
(మేనేజింగ్ డైరెక్టర్)
DIN: 00013314

తేది: 14.11.2025
ప్రదేశం: సికింద్రాబాద్

# ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

IKF Home Finance
ఫీనిక్స్-టవర్ 3 చే ఈక్వినాక్స్, 10వ అంతస్తు, డైమండ్ హిల్స్, లూంబిని అవెన్యూ, రాయిదుర్గ్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500081

## స్వాధీనత ప్రకటన - స్థిరాస్తి కొరకు (అనుబంధము-4) రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపైన ఐకెఎఫ్‌గా పిలువబడుతుంది)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు నోటీసులో తెలిపిన మొత్తం మరియు దానిమీద వడ్డీ సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు (దిగువ తెలిపిన పేర్లు) గా ఉన్న మిమ్మల్ని కోరుతూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున దిగువ సంతకముదారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 4 క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకున్నారని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు ఆస్తితో వ్యవహరించరాదని, సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైన దిగువ తెలిపిన మొత్తానికి మరియు దానిమీద వడ్డీకి **"ఐకెఎఫ్"** హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా పైన పేర్కొన్న రుణగ్రహీతలను మరియు సాధారణప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు/రుణ ఖాతా నెం. | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం. **LNSRD01023-240009046** 1) శ్రీ గడ్డమోళ్ళ ఎల్లయ్య తండ్రి మల్లయ్య గడ్డమోళ్ళ, 2) శ్రీమతి అంతారం సుశీల, భర్త శ్రీ గడ్డమోళ్ళ ఎల్లయ్య క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: ఇంటి నె. 12-98, డాకూర్ గ్రా॥, ఆండోల్ మం॥, చర్చి దగ్గర, సంగారెడ్డి, మెదక్, తెలంగాణ-502270. | సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా జోగిపేట్, ఎస్ఆర్ఓ జోగిపేట్ అధికారి పరిధి, సంగారెడ్డి జిల్లా, డాకూర్ గ్రామ పంచాయతీ మరియు ఆండోల్ మం॥, డాకూర్ గ్రా॥ వద్ద 126.11 చ॥గ॥లు లేదా 105.44 చ॥మీ॥ల విస్తీర్ణముతో ఆర్‌సిసి గృహము మరియు ఖాళీ స్థలం ఇంటి నెం. 12-98 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** గ్రామ పంచాయతీ రోడ్డు, **దక్షిణం:** దారి, **తూర్పు:** టెక్మల్ జీవరత్నం యొక్క ఇల్లు, పడమర: టెక్మల్ సామెల్ యొక్క ఇల్లు. | **24.03.2025 & 18.03.2025** నాటికి రూ. **8,90,044.92** (రూపాయలు ఎనిమిది లక్షల తొంభై వేల నలభై నాలుగు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 11.11.2025 |

ప్రదేశం: జోగిపేట్, తెలంగాణ
తేది: 11.11.2025
సం/- అధీకృత అధికారి
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

# సూర్యవంశీ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ CIN : L14220TG1978PLC002390

Suryavanshi
రిజిస్టర్డ్ ఆఫీస్: సూర్య టవర్స్, 105, 6వ అంతస్తు, సర్దార్ పటేల్ రోడ్డు, సికింద్రాబాద్-500003, తెలంగాణ. ఫోన్: 91-40-040-27843333. ఇ-మెయిల్ ఐడి: info@suryavanshi.com, వెబ్‌సైట్: www.suryavanshi.com.

**30.09.2025తో ముగిసిన త్రైమాసికపు కొరకు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాలు**

(రూ. లక్షలలో)

| వివరములు | త్రైమాసికపు ముగింపు | | | ఆరు నెలల ముగింపు | | సంవత్సరపు ముగింపు |
|---|---|---|---|---|---|---|
| | 30-09-2025 (ఆడిట్‌కానివి) | 30-06-2025 (ఆడిట్‌కానివి) | 30-09-2024 (ఆడిట్‌కానివి) | 30-09-2025 (ఆడిట్‌కానివి) | 30-09-2024 (ఆడిట్‌కానివి) | 31-03-2025 (ఆడిట్‌అయినవి) |
| నిర్వహణల నుండి మొత్తం ఆదాయం (నికర) | 137.64 | 135.59 | 22.30 | 273.23 | 39.78 | 282.97 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్స్‌కు ముందు) | 53.20 | 20.76 | (118.21) | (73.96) | (236.07) | (69.61) |
| ప్రస్తుత కాలమునకు నికర లాభం/(నష్టం) పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్స్‌కు తరువాత) | 53.20 | 20.76 | (117.54) | (73.96) | (235.40) | 341.84 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభం/(నష్టం) పన్ను తరువాత (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్స్‌కు తరువాత) | 53.20 | 20.76 | (111.55) | (73.96) | (229.41) | 348.44 |
| ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (ప్రస్తుత కాలమునకు లాభం/(నష్టం) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)) | 53.20 | 20.76 | (111.55) | (73.96) | (229.41) | 348.44 |
| ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 349.93 | 349.93 | 349.93 | 349.93 | 349.93 | 349.93 |
| రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వులు కలపకుండా క్రితం సంవత్సరం బ్యాలెన్స్ షీటులో చూపిన విధంగా) | | | | | | |
| ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (వార్షికమైనది కాదు) | | | | | | |
| బేసిక్: (రూ.) | (1.08) | (0.42) | (2.27) | (1.51) | (4.67) | 7.10 |
| డైల్యూటెడ్: (రూ.) | (1.08) | (0.42) | (2.27) | (1.51) | (4.67) | 7.10 |

**గమనిక:** పైన తెలిపిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల సవివరమైన నమూనా యొక్క సారాంశము సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్ వద్ద దాఖలు చేయడమైనది. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా **www.bseindia.com** మరియు **www.suryavanshi.com** వద్ద కూడా లభ్యమగును.

ప్రదేశము: హైదరాబాద్
తేది: 13-11-2025

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
సూర్యవంశీ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్
సం/-
రాజేందర్ కుమార్ అగర్వాల్
DIN: 00041892
మేనేజింగ్ డైరెక్టర్ & CFO

# శేషాద్రి ఇండస్ట్రీస్ లిమిటెడ్ CIN: L17291TG2009PLC064849

నమోదిత కార్యాలయం: 6వ అంతస్తు, సూర్య టవర్స్, 105, ఎస్.పి.రోడ్, సికింద్రాబాద్-500003. ఫోన్: 91-40-27843333 వెబ్‌సైట్: www.sheshadri.in, Email: info@sheshadri.in

**30/09/2025 నాటి త్రైమాసికపు మరియు అర్ధ సంవత్సర ముగింపు కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు** రూ. లక్షలలో

| వివరములు | త్రైమాసికపు ముగింపు | | | అర్ధ సంవత్సర ముగింపు | | సం॥ర ముగింపు |
|---|---|---|---|---|---|---|
| | 30-09-2025 (ఆడిట్ కానివి) | 30-06-2025 (ఆడిట్ కానివి) | 30-09-2024 (ఆడిట్ కానివి) | 30-09-2025 (ఆడిట్ కానివి) | 30-09-2024 (ఆడిట్ కానివి) | 31-03-2025 (ఆడిట్ అయినవి) |
| ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం | 901.50 | 785.94 | 1,001.79 | 1,687.44 | 1,683.76 | 3,445.86 |
| నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు (పన్నుకు పూర్వము, మినహాయింపు మరియు /లేదా అసాధారణ ఐటమ్‌లు) | 148.35 | 97.80 | 122.74 | 246.15 | 63.81 | 355.37 |
| నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్‌ల తరువాత) | 148.61 | (127.21) | 122.74 | 21.40 | 63.81 | 835.33 |
| నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు తరువాత (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటముల తరువాత) | 148.35 | (127.21) | 122.74 | 21.14 | 63.81 | 837.21 |
| ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు లాభం/(నష్టం) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | 148.35 | (127.21) | 122.74 | 21.14 | 63.81 | 837.21 |
| ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 495.96 | 495.96 | 495.96 | 495.96 | 495.96 | 495.96 |
| రిజర్వులు (గత సంవత్సరపు బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధముగా రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి | | | | | | |
| షేర్ ప్రకారం ఆదాయం (వార్షికం కానిది) | | | | | | |
| బేసిక్ : (రూ.) | 2.99 | (2.56) | 2.47 | 0.43 | 1.29 | 16.88 |
| డైల్యూటెడ్: (రూ.) | 2.99 | (2.56) | 2.47 | 0.43 | 1.29 | 16.88 |

గమనిక: సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు ముగింపు ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూన స్టాక్ ఎక్స్ఛేంజ్ వద్ద దాఖలు చేయబడినవి. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com మరియు and www.sheshadri.in పై లభ్యమగును.

ప్రదేశము: హైదరాబాద్
తేది: 14-11-2025

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
శేషాద్రి ఇండస్ట్రీస్ లిమిటెడ్
జితేందర్ కుమార్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00041946)

# హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

## అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులు పూర్తైన తరువాత దిగువ తెలిపిన రుణగ్రహీత/లు/హామీదారు/లు లకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు నిబంధనలోని నిబంధన 8తో చదవబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూలీ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు **భౌతికముగా స్వాధీనం** చేసుకోవడమైనదని రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా, దరఖాస్తు నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | నాటికి రావలసిన బకాయి మొత్తం | భౌతికంగా స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి మౌనిక ఉప్పల, నివాసం: 16-28, ఎర్రగడ్డ కాలనీ, నాగర్‌కర్నూల్ పట్టణం & జిల్లా-తెలంగాణ-509209 ....రుణగ్రహీత, 2. శ్రీ నాగన్న ఉప్పల నివాసం: 16-28, ఎర్రగడ్డ కాలనీ, నాగర్‌కర్నూల్ పట్టణం & జిల్లా-తెలంగాణ-509209 ...సహ-రుణగ్రహీత. రుణ నెం. AP/HDB/MBNR/A000000461. | 16/11/2024, రూ. 9,86,622/- (రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై ఆరు వేల ఆరు వందల ఇరవై రెండు మాత్రమే) | 12-11-2025. రూ. 10,11,620/- | 13-11-2025 |
| | **ఆస్తి వివరణ:** నాగర్‌కర్నూల్ జిల్లా, నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ మరియు మం॥, హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద సర్వే నెంలు. 314, 315, 353/2 లలో 110 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 424 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: ముస్లిమ్ ఇల్లు, తూర్పు: వద్ల పద్మ ఇల్లు, పడమర: వెంకటయ్య ఇల్లు. | | | |
| 2 | 1. శ్రీ సంగోజి విష్ణు మూర్తి తండ్రి సంగోజి నర్సింహా చారి, నివాసం: ప్లాట్ నెం. 28, ఆర్‌టిసి కాలనీ, ఎల్‌బి నగర్, సరూర్‌నగర్, హైదరాబాద్ తెలంగాణ-500035 ....రుణగ్రహీత, 2. శ్రీమతి నాగ మణి సంగోజీ, నివాసం: ప్లాట్ నెం. 28, ఆర్‌టిసి కాలనీ, ఎల్‌బి నగర్, సరూర్‌నగర్, హైదరాబాద్ తెలంగాణ-500035 ....సహ-రుణగ్రహీత. రుణ నెం. AP/HDB/MBNR/A000000151. | 29/05/2024 & రూ. 14,35,646/- (రూపాయలు పధ్నాలుగు లక్షల ముప్పై ఐదు వేల ఆరు వందల నలభై ఆరు మాత్రమే) | 12-11-2025. రూ. 15,35,816/- | 12-11-2025 |
| | **ఆస్తి వివరణ:** ఎస్.ఆర్.ఓ. వనస్థలిపురం క్రింద, రంగారెడ్డి జిల్లా, ప్రస్తుతం అబ్దుల్లాపూర్‌మెంట్ మం॥, ఇంతకుముందు హయత్‌నగర్ రెవెన్యూ మం॥, ఇంజాపూర్ గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెంలు. 147/ఎఎ, ఇఇ మరియు 148/ఎఎ, ఇఇ లలోని ప్లాట్ నెం. 176, 177 మరియు 178 లపై నిర్మించబడిన 25 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 20.90 చ॥మీ॥ల (549 చ॥గ॥లలోనిది) భూమి అవిభాజ్యవాటాతో పాటు "శ్రీ వెంకటేశ్వర నిలయం" నందు 850 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని) మరియు 4 వీలర్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లు గల మొదటి అంతస్తులోని సగం పూర్తైన నెం. 106 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ స్థలం, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: ఖాళీ స్థలం, పడమర: 30" వెడల్పు రోడ్డు, మొత్తం ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 105, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: 6 అడుగుల కామన్ ప్యాసేజ్/ప్రవేశ ద్వారం. | | | |

ఈ ఆస్తితో వ్యవహరించరాదని ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా పైన తెలిపిన డిమాండ్ మొత్తానికి మరియు దానిమీద తదుపరి వడ్డీకి **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు/హామీదారు/లు లను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ప్రదేశం: తెలంగాణ, తేది: 15-11-2025
సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## సెయింట్ జోసెఫ్ స్కూల్లో
# సంబురంగా బాలల దినోత్సవ వేడుకలు



**కొత్తగూడెం, నవంబర్ 14 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం దన్నాద్ గ్రామపంచాయతీ లో గల సెయింట్ జోసెఫ్ పాఠశాల లలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జెరోమియస్ బ్రదర్ దయాబాన్, ఎస్.పి.ఎల్ సోహెల్ కరీం, జి.పి.ఎల్ భార్గవి అదితి విచ్చేశారు. అనంతరం ముఖ్య అతిథులు, కేజీ పిల్లల చేతుల మీదుగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. బాలల దినోత్సవ సందర్భంగా ఈ నెల 13వ తారీఖున నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెడల్స్ అందజేశారు. అనంతరం బాలల దినోత్సవం గురించి బ్రదర్ దయాబాన్ మాట్లాడారు. అంతేకాకుండా బాలల దినోత్సవం సందర్భంగా ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఓల్డ్ స్టూడెంట్స్ వారిచే బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ నారాయణ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 14 (నినాదం) :** ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో బాలలదినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిని కుమారి మాట్లాడుతూ చాచానెహ్రూకి పిల్లలంటే చాలా ఇష్టమని, ఆయన పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటామని విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ వేడుకలో భాగంగా పాఠశాల యాజమాన్యం వారు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థిని, విద్యార్థులు తమ ఆటపాటలతో అందరిని అలరించారు. ఈ వేడుకలకి ముఖ్య అతిథులుగా పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకట రమణ రెడ్డి, ఏజీఎం శివాజీ, ఆర్ అండ్ డి హెచ్ ఓ అశోక్, స్వాతి, సంగీత, జోనల్ కో ఆర్డినేటర్ దీన్ చిన్నరాజు, శైలజ, ప్రవంతి, ఏవో నవీన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమాలే ఎన్నికల్లో గెలుపు
### -పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 14 (నినాదం) :** కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాల ఫలితమే జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లో మూసీ సుందరీకరణ, ఐటీ అభివృద్ధి, మెట్రో రైలుమార్గం పనులపై ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ జూబ్లీహిల్స్ ఫలితాలు నాంది పలుకుతాయన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో వందకు పైగా సీట్లు గెలుస్తామని ధీమాను జూబ్లీహిల్స్ ఎన్నికల ద్వారా తెలిపారన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ఉప ఎన్నిక గెలుపులో తీవ్రంగా కృషి చేశారన్నారు. ఈ గెలుపు కాంగ్రెస్ పార్టీకి ప్రతి కార్యకర్తదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామన్నారు. అందుకే బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కు ప్రజలు కట్టం కట్టారన్నారు. ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అందుకే భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించారన్నారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గె ఆశయాలను సాధిస్తూ రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదన్నారు. సిట్టింగ్ సీటు కోల్పోయారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు బీఆర్ఎస్ కు గతం తప్ప భవిష్యత్తు లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ ఆలీ, ఎమ్మెల్యే భూపతిరెడ్డి తదితరులున్నారు.

# ఎస్.ఆర్.కె.టిలో బాలల దినోత్సవం




**కొత్తగూడెం, నవంబర్ 14(నినాదం) :** జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించు కొని కొత్తగూడెం పట్టణ పరిధిలోని మేదర బస్తీలో గల ఎస్.ఆర్.కె.టి పాఠశాలలో నిర్వ హించిన వేడుకలు విద్యార్థుల హర్షాతిరే కలతో అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బాలల ఫ్యాన్సీ డ్రెస్సు అలాగే నృత్య ప్రదర్శనలు ఆద్యంతం రమణీయంగా సాగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రామరాజు, హథిరామ్ మాట్లాడుతూ.. నేటి బాలలే భవిష్యత్తు భారత నిర్మాతలని, వారి సర్వతో ముఖాభివృద్ధి జాతి అభివృద్ధి అని అందుకు ఎస్.ఆర్.కె.టి పాఠశాల ఎల్లప్పుడూ తన వంతుగా కృషి చేస్తుందని అన్నారు. ప్రిన్సిపాల్ స్వర్ణ మాట్లాడుతూ.. బాలల ఔన్నత్యం కోసం శ్రమించడానికి ఎస్.ఆర్.కె.టి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని, ఆ మార్గంలోనే విద్య ప్రణాళిక రచించబడిందని అందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్ పంచి పెట్టి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సాల్మాన్, ఎస్.ఆర్.కె.టి విద్యాసంస్థల లీగల్ అడ్వైజర్ నవీన్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అంకినీడు ప్రసాదరావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో
# కాంగ్రెస్ గెలుపు ఊహించిందే



**జమ్మికుంట, నవంబర్ 14 (నినాదం)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని మేము ప్రచారం చేసిన సమయంలోనే ప్రజల నుండి విశేష స్పందన లభించిందని జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబుతో కలిసి మాకు అప్పగించిన బూత్ నెంబర్ 288 శ్రీనగర్ కాలనీలో ప్రచారం చేయడం జరిగిందని సతీష్ రెడ్డి తెలిపారు. ప్రతిపక్ష నేతలు ఎన్ని ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరు ఆపలేదని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అందిస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఇది అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగిన గెలుపు ఏకపక్షం అని ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ఆయన తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ బాబు సూచనలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ జిల్లా నాయకులు సాయినిరవి పంజాల అజయ్ అన్నం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


**VEDAVAAG SYSTEMS LIMITED**

1-89/జి/113 ఎస్ఆర్, 3వ అంతస్తు, పార్క్ వ్యూ, గఫూర్ నగర్, మాదాపూర్, హైదరాబాద్-500081. ఫోన్: 70324 95959, ఇ-మెయిల్: info@vedavaag.com

CIN: L72200TG1998PLC029240

**30.09.2025తో ముగిసిన త్రైమాసికపు మరియు అర్ధ సంవత్సరపు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల సారాంశం**

(రూ. లక్షలలో)

| వివరములు | స్వతంత్ర | | | | ఏకీకృత | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సరపు ముగింపు | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సరపు ముగింపు |
| | 30.09.2025 (ఆడిట్‌కానివి) | 30.06.2025 (ఆడిట్‌కానివి) | 30.09.2024 (ఆడిట్‌కానివి) | 31.03.2025 (ఆడిట్‌అయినవి) | 30.09.2025 (ఆడిట్‌కానివి) | 30.09.2025 (ఆడిట్‌కానివి) | 30.09.2024 (ఆడిట్‌కానివి) | 31.03.2025 (ఆడిట్‌అయినవి) |
| ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము | 1,896.93 | 2,563.75 | 1,874.59 | 7,264.38 | 2,162.23 | 3,110.91 | 2,503.79 | 10,593.04 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/నష్టం (పన్ను, మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు పూర్వము) | 162.83 | 230.15 | 253.83 | 906.22 | 178.46 | 303.93 | 366.60 | 1,134.45 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/నష్టం పన్నుకు పూర్వము (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు తరువాత) | 162.83 | 230.15 | 253.83 | 906.22 | 178.46 | 303.93 | 366.60 | 1,134.45 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/నష్టం పన్ను తరువాత, (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు తరువాత) | 110.72 | 161.21 | 191.04 | 674.76 | 121.95 | 215.49 | 273.68 | 841.32 |
| ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10/- చొప్పున) | 2,346.42 | 2,346.42 | 2,292.50 | 2,321.87 | 2,346.42 | 2,346.42 | 2,292.50 | 2,321.87 |
| ఇతర ఈక్విటీ | | | | 11,238.05 | | | | 12,509.75 |
| ఒక షేర్‌కు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/-ముఖ విలువగలది) | | | | | | | | |
| 1. బేసిక్ రూ. | 0.47 | 0.69 | 0.83 | 2.91 | 0.52 | 0.92 | 1.19 | 3.62 |
| 2. డైల్యూటెడ్ రూ. | 0.47 | 0.69 | 0.83 | 2.91 | 0.52 | 0.92 | 1.19 | 3.62 |

**గమనికలు:**
ఎ. సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల యొక్క పైన తెలిపిన వివరమైన నమూనా సారాంశం స్టాక్ ఎక్స్ఛేంజ్ వద్ద దాఖలు చేయబడినవి. ఆడిట్ కాని ఆర్థిక ఫలితములు పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.bseindia.com, www.vedavaag.com లో లభించును.
బి. కంపెనీ యొక్క పైన తెలిపిన ఆర్థిక ఫలితాలను ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి మరియు తేది: 14.11.2025న నిర్వహించిన బోర్డు డైరెక్టర్ల సమావేశములో ఆమోదించడమైనది.

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
సం/- జె మురళి కృష్ణ
డైరెక్టర్
DIN: 00016054

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14.11.2025


# భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 14(నినాదం):** రెవెన్యూ భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను హెచ్చరించారు. రెవిన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, భూ భారతి దరఖాస్తులు, పెండింగ్ సాదా బైనామా, రెవెన్యూ సదస్సు దరఖాస్తులు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. గతంలో పలు మార్లు సమావేశాలు నిర్వహించి సూచనలు చేసినప్పటికీ కొన్ని మండలాల్లో ఆశించిన పురోగతి లేదని అన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వరకు సెలవుల్లో కూడా అధికారులు పూర్తి స్థాయిలో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు. ఆన్ లైన్ లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల పరిశీలన వెంటనే ప్రారంభించాలని, డెస్క్ పరిశీలన ద్వారా అనర్హుల దరఖాస్తులను తిరస్కరించి ఆర్డీఓకు ఫార్వార్డ్ చేయాలని అన్నారు. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులకు జి.పి.ఓ., ఆర్.ఐ, సర్వేయర్ ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సాదా బైనామా దరఖాస్తులలో అమ్మకందారుల రికార్డ్ సరిగ్గా లేకపోతే తిరస్కరించాలని, ప్రభుత్వ భూములు, నాలాలు, చెరువు ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో భూముల పట్టా కోసం సాదా బైనామా దరఖాస్తులు వస్తే నేరుగా తిరస్కరించవచ్చని, వీటిని డెస్క్ పరిశీలన ద్వారా గుర్తించాలని, ఈ ప్రక్రియ ప్రతి మండలంలో ఆదివారం నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి భూ సమస్య దరఖాస్తు సంబంధించి తిరస్కరిస్తే కారణాలు స్పష్టంగా తెలియజేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. మండలాలను ఆకస్మికంగా తనిఖీ చేసే సమయంలో తిరస్కరించిన దరఖాస్తులను ర్యాండంగా చెక్ చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన సాదా బైనామా దరఖాస్తులు, అసైన్మెంట్ దరఖాస్తులు పక్కన పెట్టి మిగిలిన 16 వేల దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి మండల పరిధిలో 2 నుంచి 3 బయోమెట్రిక్ డివైజ్ లు పెట్టుకొని త్వరగా పెండింగ్ దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి చేయాలని అన్నారు. అనంతరం మండలాల వారీగా సాదా బైనామా, రెవెన్యూ సదస్సు లు దరఖాస్తుల స్క్రూటినీ సమీక్షిస్తూ పలు సూచనలు చేశారు. ఈ వీడియో సమావేశంలో కల్లూరు నుండి సబ్ కలెక్టర్ అజయ్ యాద వ్, వివిధ మండలాల నుండి తహసీల్దార్లు, కలెక్టరేట్ ఏఓ. కె. శ్రీనివాస రావు, సంబంధిత అధికా కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు



**మల్యాల ,సెప్టెంబర్ 14 (నినాదం):** హైదరాబాదు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం మల్యాల అంగడి బజారులో టపాసులు పేల్చి సీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి ,దారం ఆదిరెడ్డి ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగరపు తిరుపతి, చొప్పదండి నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి నేరెళ్ల సతీష్ రెడ్డి, ముత్యాల రామలింగా రెడ్డి ,మ్యాక లక్ష్మణ్, వీరబత్తిని ప్రసాద్, కంచర్ల లక్ష్మణ చారి, తాళ్ల హరినాథ్, బట్టు విజయ్, మహిపాల్ రావు, రామాంజనేయులు, కటకం వినయ్, కోరే రెడ్డి, వెంకటేష్, పాల్గొన్నారు.

## రూ. 65.70 లక్షలతో అభివృద్ధి పనులకు
# ఎమ్మెల్యే శంకుస్థాపన



**ఇల్లందు, నవంబర్ 13, (నినాదం):** అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం అని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 7, 15, 16, 17, 18, 22 వార్డులలో రూ. 65.70 లక్షలతో సిసిరోడ్డు, డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులలో పూర్తి నాణ్యత పాటించాలని, అధికారులు, స్థానిక ప్రజల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ప్రజల దీవెనలతో కొలువుతీరిన ప్రజాపాలన ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అమలు చేయడం జరుగుతుందన్నారు. బుగ్గవాగు సైడ్ వాల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. మున్సిపాలిటీలో మంచినీరు, డ్రైనేజీ, వీధిలైట్లు, ఇతర సమస్యలు లేకుండా చూడాలని పేర్కొన్నారు. లేక్ పార్కును మరింతగా సుందరీకరించాలన్నారు. ఇల్లందు నియోజకవర్గంతో పాటు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు తీసుకొస్తానని తెలిపారు. దేశంలోనే సన్న బియ్యం ప్రజలకు అందజేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ళలో రేషన్ కార్డులు ఇచ్చిన దాఖాలాలు లేవని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 2 ఏళ్లలో అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి సహకారంతో నియోజకవర్గంలో 4000 వేల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యదళ్లపల్లి అనసూయ, మున్సిపాలిటీ కమిషనర్ చింత శ్రీకాంత్, హరి హర క్షేత్రం చైర్మన్ గందె సదానందం, మాజీ వైస్ చైర్మన్ జానీ పాషా, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, మండల రాము, చిల్లా శ్రీనివాస్, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీమ్, నాయకులు పొద్దుటూరి నాగేశ్వరరావు, జాఫర్, బొల్లి రాజు, సుదర్శన్ కోరి, ఈసం లక్ష్మణ్, గాలిపల్లి స్వరూప, గోచికొండ శ్రీదేవి, మేకల రాజేష్, ఎస్.కె. జానీ, పెండ్యాల రాజు, పింగళి నరేష్, అంకెపాక నవీన్, గిన్నారపు రవి, కంచెర్ల శ్రీను, సుమిత్ కోరి, జీవి భద్రం, వచ్చా వెంకన్న, రాజేందర్, లింగంపల్లి శ్రీనివాస్, సతీష్ నాయుడు, బానోత్ శారద, కల్తి పద్మ, పాయం లలిత, ప్రసన్న కుమార్ యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

# రేషన్ దందా ఆగదు.. అధికారుల తీరు మారదు

**-నిర్భయంగా దుకాణాల నుండి రేషన్ బియ్యం తరలింపు.**
**-అధికారుల మౌనం పై అనేక అనుమానాలు**



**ఇల్లందు నవంబర్ 13 (నినాదం):** పట్టపగలు దుకాణాల వద్దనే దందా నిర్వహించే దళారులు, ముఠా సభ్యులు రేషన్ కొనుగోలు చేస్తున్న అధికారులు మౌనంగా చూసి చూడనట్టుగా ఉండడం వెనుక అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. నిర్భయంగా రేషన్ దుకాణాల నుంచి బియ్యం కొనుగోలు చేసుకుని వెళ్తున్న పట్టించుకోని పరిస్థితి. దుకాణాల వద్ద పంపిణీ కంటే అదనంగా మిగులు బియ్యం ఉండడం విషయాన్ని సైతం అధికారులు తనిఖీ చేయకపోవడం గమనార్హం. లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేసినట్టు రికార్డుల్లో ఉంటుంది కానీ ఆ బియ్యం దుకాణాల వద్దనే ఉండిపోతాయి. అధికారులు దీన్ని తనిఖీ చేస్తే దళారులకు డీలర్లకు మధ్య ఒప్పందం ఏ విధంగా ఉందో తేటతెల్లమవుతుంది. నేరుగా రేషన్ డీలర్లే దళారులకు బియ్యాన్ని కొనుగోలు చేసి అప్పగిస్తే కిలోకు రూపాయి నుండి రెండు కమిషన్ అప్పగిస్తున్నట్లు తెలుస్తోంది. దళారులే లబ్దిదారుల నుండి నేరుగా కొనుగోలు చేస్తే కిలో బియ్యానికి ఎనిమిది నుండి పది రూపాయలు చెల్లిస్తున్నారు. ఇక దళార్ల లో పోటీ తత్వం పెరగడంతో ఒక్కోదలారి ఒక్కో ఏరియాలో ఒక్కోరకంగా బియ్యం కొనుగోలు చేస్తుండడంతో రేషన్ బియ్యం కి డిమాండ్ సైతం పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో కిలో ?10 మరికొన్ని ప్రాంతాలు 15 రూపాయలు 12 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. ఇవన్నీ అధికారులకి తెలిసినప్పటికీ అరికట్టాల్సి అధికారులు నోరు మీద ఒప్పుకోవడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. సివిల్ సప్లై అధికారులు ఉన్నదే సివిల్ సప్లై సమస్యలను గుర్తించి రేషన్ దందాను అడ్డుకోవాల్సి ఉంటుంది కానీ వీరు కార్యాలయానికి పరిమితం కావడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటివరకు ప్రత్యక్షంగా ఒక్క రేషన్ దుకాణాన్ని కూడా తనిఖీ చేయకపోవడం వెనుక ఆధ్వర్యంలో అర్థం కాని పరిస్థితి. సాయంత్రం నాలుగు గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ పంపిణీ సమయంలో ద్విచక్ర వాహనాలను పెట్టుకొని యదేచ్ఛగా తరలిస్తున్న తనిఖీ చేయాల్సిన అధికారులు కార్యాలయాలకు పరిమితం కావడం చూస్తుంటే దళారులకు అధికారులకు మధ్య లోపాయకార ఒప్పందాలు ఏమైనా ఉండి ఉంటాయని అనుమానాలు తలెత్తుతున్నాయి.

# అభివృద్ధికి ఇచ్చిన ప్రజల తీర్పు

**-ఇది సంక్షేమాల విజయ ఘంటిక**
**-జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం**
**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాయల శాంతయ్య హర్షం**



**కొత్తగూడెం, నవంబర్14(నినాదం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అం దించిన ఘనవిజయంపై రాష్ట్ర కాం గ్రెస్ సీనియర్ నాయకుల రాయల శాంతయ్య హర్షం వ్యక్తం చేశారు. భారీ మెజారిటీలతో వచ్చిన ఈ ఫలి తాలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త దశకు నాంది పలికినట్టేనని పేర్కొ న్నారు. శాంతయ్య మాట్లాడుతూ.. "జూబ్లీ హిల్స్ ప్రజలు ఇచ్చిన ఈ స్పష్టమైన తీర్పు అభివృద్ధి, పారదర్శక పరిపాలన, ప్రజా సంక్షేమాల పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు మరోసారి విశ్వాసం ఉంచారని, నవీన్ యాదవ్ విజయం కేవలం వ్యక్తిగత విజయం కాదని, ఇది ప్రజల గెలుపు అని, ప్రజాస్వామ్య గెలుపు అని, సమాజంలోని ప్రతి వర్గం కోరుకున్న మార్పునకు ఇది తొలి అడుగు అని అన్నారు. నవీన్ యాదవ్ తో పాటు ఆయన తండ్రి కూడా ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి, వారి సమస్యల మధ్యే పని చేశారని, ఆ అంకితభావానికి, సేవా సిద్ధాంతానికి జనాలు ఇచ్చిన అపూర్వమైన ఆదరణ ఇది అన్నారు. జూబ్లీహిల్స్‌ను శక్తివంతమైన శాసనసభ నియోజకవర్గంగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక నాయకత్వంతో కలిసి మరింత వేగంగా అభివృద్ధి కార్యక్ర మాలు చేపడుతుందన్నారు. ఉప ఎన్నిక ఫలితాల నేపథ్యం లో కాంగ్రెస్ శ్రేణుల్లో పండుగ వాతావరణం నెలకొందన్నారు. రాయల శాంతయ్య ఈ సందర్భంగా విజయంలో భాగమైన ప్రతి కార్యకర్తకు అభినందనలు తెలియజేస్తూ "ఇదే ఉత్సాహంతో ప్రజల సేవలో ముందుకు సాగాలని అన్నారు.

## సాధన సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 14 (నినాదం) :** అంతర్జాతీయ బాలోత్సవాల సందర్భంగా సాధన సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నగరం లోని గ్రేసీ పాఠశాలల్లో సక్సెస్ టు జస్టిస్ ప్రాజెక్టులో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాధన సంస్థ నగర కోఆర్డినేటర్ మధుసూదన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్యారం బోర్డ్, కబడ్డీ, చెస్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మికులు లేని, బాల్యవివాహాలు లేని, బాలల అక్రమ రవాణా లేని నిజామాబాద్ జిల్లాగా రాష్ట్రంగా దేశంగా రూపుదిద్దుదామన్నారు. అనంతరం పిల్లలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సాధన సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న టీఎన్జీవో సభ్యత్వ నమోదు

**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 14 (నినాదం) :** టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులకు ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ సభ్యత్వ నమోదు అందజేశారు. శుక్రవారం టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో 2025-26 సంవత్సరానికి గాను వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులకు టీఎన్జీవో సభ్యత్వాన్ని అందజేశారు. అనంతరం సదరు శాఖ సమస్యలపై చర్చించిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా సంయుక్త కార్యదర్శి జాఫర్ హుస్సేన్, నిజామాబాద్ అర్బన్ యూనిట్ అధ్యక్షులుపాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగులు ధైర్యంగా ముందుకు సాగాలి

**- అభినవ్ హై స్కూల్ కరస్పాండెంట్ పారుపల్లి అరుణ కుమారి**
**-బాలల దినోత్సవం సందర్భంగా తలసేమియా పిల్లల కోసం రక్తదానం శిబిరం ఏర్పాటు**



**ఖమ్మం, నవంబర్14(నినాదం):** ఖమ్మం నగరం సహకార నగర్ లోని గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ పునరావాస కేంద్రం ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే సందర్భంగా తల సేమియా పిల్లలకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా వచ్చిన అభినవ్ హై స్కూల్ కస్పాండెంట్ పారుపల్లి అరుణ కుమారి ప్రారంభం చేసి రక్తదానం చేశారు. అభినవ్ హై స్కూల్ తరుపున సంస్థకు నిత్యవసర సరుకులను అందజేసారు. ఈ సందర్భంగా పారుపల్లి అరుణ కుమారి మాట్లాడుతూ మానసిక దివ్యాంగులు ఒకచోట చేర్చి విద్యను నేర్పడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. తమ యొక్క సహకారం గాయత్రి మానసిక దివ్యాంగుల సంస్థకు ఎల్లప్పుడూ ఉంటదని తెలిపారు. ఈ మానవ సమాజంలో అన్ని రకాలుగా ఆరోగ్యంగా వున్న వ్యక్తులే వైఫల్యం చెంది ఒకోసారి తమ జీవిత ప్రయాణంలో ఇబ్బంది పడతారు అని, అలాంటిది మానసిక దివ్యాంగులు మరింతగా దృఢంగా వుండి కుంగిపోకుండా మానసిక ధైర్యంగా ముందుకు సాగాలని కోరారు. మానసిక దివ్యాంగులు పట్ల సమాజం అత్యంత ప్రేమ అనురాగాలు చూపించాల్సి అవసరం వుంది అని తెలిపారు. వారి రోజూ వారీ జీవితంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు తమ పని కూడా చేసుకోలేరు అని అలాంటిది గాయత్రి మానసిక దివ్యాంగుల సంస్థలో రోజు ఉచితంగా విద్య అందించడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. అనేక మానసిక దివ్యాంగులు తమ జీవితంలో పెద్ద స్థాయికి ఎదిగారు అని, వారిని స్పూర్తిగా తీసుకుని జీవత ప్రయాణం కొనసాగించాలని కోరారు. అనంతరం జరిగిన సభలో 30 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి అభినవ్, చట్టు నందిని, లక్ష్మీనారాయణ, సైదులు, పి.మంజుల, పి వెంకటేష్ , సిహెచ్ ఉపేంద్ర, దోనవన్ నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి పోలీస్ స్టేషన్ నుంచి అంతరాష్ట్ర ఖైదీ పరార్

**కల్వకుర్తి, నవంబర్ 14 (నినాదం) :** కల్వకుర్తి పోలీస్ స్టేషన్ నుండి అంతర్రాష్ట్ర ఖైదీ పరారు కావడం జరిగిందని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాలు నంద్యాల జిల్లా, కొత్తపల్లి మండలం, వీరాపురం గ్రామానికి చెందిన తెలుగు నాగిరెడ్డి అలియాస్ మల్లెపూల నాగిరెడ్డి (33) అనే ఖైదీ పై కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో ఐదు కేసులు ఉన్నాయని వాటి విచారణ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా జైలు నుండి ఈ నెల 11న నాగిరెడ్డిని విచారణ కోసం తీసుకొచ్చామని ఎస్ఐ తెలిపారు, ఈనెల 13న గురువారం రాత్రి 10 గంటల సమయంలో బాత్రూంకు వెళ్లడంతో ముగ్గురు పోలీస్ సిబ్బంది కాపలా ఉన్నారని, బాత్రూం వెంటిలేటర్ కు అమర్చిన అద్దాలు కొంత పలిగిపోవడంతో, ఇదే అదనుగా భావించిన సదరు ఖైదీ నాగిరెడ్డి బాత్రూంలోనే ఉన్నట్లుగా పోలీసులను నమ్మిస్తూ వెంటిలేటర్ ద్వారా మెల్లిగా జారుకుని అక్కడినుండి పరారైనట్లు ఎస్ఐ తెలిపారు, కాపలా ఉన్న పోలీసులు నాగిరెడ్డి ఎం తకు బయటికి రాకపోవడంతో బాత్రూంలో చూడ గా నాగిరెడ్డి కనిపించకపోవడంతో ఒక్కసారిగా పోలీసులు షాక్ కు గురయ్యారు. ఈ విషయాన్ని వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిం దని, గాలింపు చర్యలు చేపట్టిన ఖైదీ ఆచూకీ దొరకలేదని, సీసీ కెమెరాలలో ఖైదీ నాగిరెడ్డి ఆచూకీ రికార్డు కాలేదని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి నాగిరెడ్డిని పట్టుకునేందుకు మూడు పోలీస్ బృందాలు ఏర్పాటు చేసినట్టు ఎస్సై తెలి పారు, ఖైది పై 50 కి పైగా కేసులు ఉన్నాయన్నారు.

# చిన్ని చేప పిల్లలు మాకొద్దు

**-ఎమ్మెల్యే తిరస్కరణ**
**-వెనక్కి పంపిస్తామన్న ఫిషరీస్ ఏడి**



**ఇల్లందు నవంబర్ 13 :** చిన్న సైజు చేప పిల్లలు తీసుకువచ్చి ఎవరిని బదనం చేద్దామనుకుంటున్నారు.. తీసుకొచ్చిన సమయమే సరైంది కాదు అందులో సైజు తక్కువ అంటూ చేప పిల్లలను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య ఫిష్ ఏడి ఇంతియాజ్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం చేప పిల్లలు పంపిణీ కోసం చేప పిల్లల్ని చూసి వచ్చిన ఫిషరీస్ అధికారులపై ఎమ్మెల్యే మండిపడ్డారు. మా నియోజకవర్గానికి ఈ చేప పిల్లలు పంపిణీ చేయొద్దని తిరిగి తీసుకెళ్ళి పోవాలని తేల్చి చెప్పారు. చిన్న సైజు చేప పిల్లలు పెద్ద చేప పిల్లలకి ఆహారంగా మారుతాయి అని దీని మూలాన ప్రభుత్వ లక్ష్యం నీరుకారుతోందని మండిపడ్డారు. సొసైటీలకుగాని లబ్దిదారులకు గాని ప్రభుత్వానికి గాని ఎలాంటి ఉపయోగం ఉండదని తెలిపారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే చేపు పిల్లల్ని తిరస్కరించడంతో ఫిషరీస్ ఏడి స్పందిస్తూ ఎమ్మెల్యే నిర్ణయం మేరకు పెద్ద సైజు పిల్లల్ని తీసుకొని వచ్చి సొసైటీకి అప్పగిస్తామని తెలిపారు

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# దేశానికి గేట్‌వేలా మారుతున్న ఆంధ్రప్రదేశ్

**పెట్టుబడిదారుల లక్ష్యంగా ఎదుగుతోన్న రాష్ట్రం**
**పెట్టుబడులకు అనుకూలంగా 25 పాలసీలు అమలు**
**2047లోగా నంబర్ వన్ ఎనామీ దిశగా భారత్**
**17 నెలల్లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు**
**వచ్చే పదేళ్లలో వన్ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులకు ప్లాన్**
**స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ**
**విశాఖ సిఐఐ సదస్సులో**
**సిఎం చంద్రబాబు కీలక ప్రసంగం**






**విశాఖపట్టణం, నవంబర్14(నినాదం):** దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ మారుతోందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖను సురక్షితమైన నగరంగా కేంద్రం ఇటీవల ప్రకటించింది. పెట్టుబడిదారుల లక్ష్యంగా మన రాష్ట్రం ఎదుగుతోందని అన్నారు. ఏపీలో పరిశ్రమలు, ప్రాజెక్టులు ఏర్పాటు చేసే వారికి భూమి కొరత లేదని... వారికి వేగంగా భూములు కేటాయిస్తున్నామని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పెట్టుబడులకు అనుకూలమైన 25 పాలసీలు రాష్ట్రంలో అమల్లో ఉన్నాయని వివరించారు. శుక్రవారం విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. పెట్టుబడులకు అవసరమైన సంస్కరణలు కూడా తెచ్చామని స్పష్టం చేశారు. పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహకాల కోసం ఏపీలో ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సావరిన్ గ్యారంటీని కూడా ఇస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉంది. 2047లోగా మనదేశం నంబర్ వన్ ఎనానమీ అవుతుంది. దేశంలోనే అందమైన నగరంగా విశాఖకు పేరుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు 72 దేశాల ప్రతినిధులు వచ్చారన్నారు. ప్రజలు, వనరులు, సాంకేతికతను సమర్థంగా వాడుకుంటే తిరుగులేదన్నారు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చింది. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.. గ్రీన్ఎనర్జీ వినియోగం, స్వచ్ఛాంధ్ర దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఐటీలో మనవాళ్లే ముందుంటున్నారు. ఏపీకి స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ వస్తున్నాయి. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీలో మన రాష్ట్రమే ముందుంది. ఏపీకి అనేక కంపెనీలు వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయి. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. కేవలం 17 నెలల్లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయని ఉద్ఘాటించారు. ఏపీ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కూడా దక్కుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 0.5 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు, 50 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని నొక్కిచెప్పారు. వచ్చే పదేళ్లలో వన్ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షిస్తామనే విశ్వాసం తమకుందని పేర్కొన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీని నిర్మించేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు. ఈ సదస్సు కేవలం పెట్టుబడులు, వాణిజ్య, వ్యాపారం, ఒప్పందాల కోసం మాత్రమే కాదని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్ మేథోపరమైన చర్చలు, ఆవిష్కరణల గురించి కూడా అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'దేశంలోనే సుందరమైన నగరం విశాఖపట్నం. ఈ నగరాన్ని సురక్షిత నగరంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్రమంత్రి పీయూష్ గోయల్.. డైనమిక్, సృజనాత్మకత కలిగిన నాయకుడు. దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ ఉంది. పెట్టుబడుదారుల లక్ష్యంగా ఏపీ మారుతోంది. మోదీ పాలనా సంస్కరణలను దేశ ప్రజలు నమ్మారు. మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉంది. వచ్చే ఎన్నికల్లోనూ మోదీ ప్రభుత్వమే గెలుస్తుంది. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ఉన్నారు. 2047లోగా మనదేశం నెంబర్‌వన్ ఎకానమీ అవుతుంది. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చింది. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు చేపట్టాం. గ్రీన్ ఎనర్జీ వినియోగం, స్వచ్ఛాంధ్ర దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. వనరులు సమర్థంగా వాడుకుంటే ఏపీ అభివృద్ధికి ఆకాశమే హద్దు. మరో రెండేళ్లలో డ్రోన్ ట్యాక్సీలు వస్తాయి. ఏపీ అభివృద్ధిలో పర్యాటక రంగానిది కీలకపాత్ర. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నాం. మరో మూడేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనేది మా లక్ష్యం. ఏపీకి పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు రావాలనేదే మా లక్ష్యం. 522 మంది విదేశీ ప్రతినిధులు, 72 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. 2,500 మంది పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600015.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తి/లను హెచ్‌హెచ్ఎఫ్ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి.
సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం./రుణ మొత్తం/బ్రాంచ్ | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ గురుప్రసాద్ బి జి (రుణగ్రహీత), సహ-రుణగ్రహీత: లోకమ్మ, ప్రస్తుత చిరునామా: 1-78, బోడబండ్ల గ్రా॥, చిట్, బోడబండ్ల, రూరల్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 517416. మంజూరు తేది: 04.21.2025, రుణ నెం. KA/PNY/PIDA/A000000062, మంజూరు మొత్తం: 44,50,000/-. | 05-11-2025 | 08-11-2025 బకాయి మొత్తం రూ. 45,69,321/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: BDS/ALN/SR/120/1997-98 తేది 13-03-1998న ఉన్న అధికారిక మెమోరాండం ద్వారా నివాస ప్రయోజనం కోసం సరిగ్గా మార్చబడింది, ఇది BMRDA ఆమోదించిన ప్రాజెక్ట్‌లోని రామనగర తాలూకా మరియు జిల్లాలోని బిడడి హోబ్లిలోని కెంచనకుప్పే గ్రామంలోని సర్వే నెం. 117లో మొత్తం 2,179.14 చ॥మీ॥లు (23,447.55 చ॥అ॥లు) నివాసపరంగా మార్చబడిన భూమి నుండి కర్వ్, పట్టణం మునిసిపల్ ఖాతా నెం. 1563/468/138/468, ప్లాట్ నెం. 468 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: పార్క్ మరియు పాత్‌వే, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రోడ్డు. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.
తేది: 14/11/2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి - హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# విశాఖలో అట్టహాసంగా సిఐఐ సదస్సు

**గవర్నర్, సిఎంలతో కలసి ప్రారంభించిన ఉపరాష్ట్రపతి**
**ఎపి గ్రోత్ ఇంజన్‌గా మారిందన్న పలువురు పారిశ్రామికవేత్తలు**

**విశాఖపట్టణం, నవంబర్14(నినాదం):** 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు శుక్రవారం విశాఖపట్నంలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల గ్రౌండ్స్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సును భారతదేశ ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. భాగస్వామ్య సదస్సుకు కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సదస్సులో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, సీఎస్ విజయానంద్, సీఐఐ అధ్యక్షుడు రాజీవ్ మెమానీ, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా కరణ్ అదానీ, యూసఫ్ అలీ, బాబా కల్యాణి తదితర దిగ్గజ పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు. ఈ సదస్సులో దేశ, విదేశాలకు చెందిన ప్రతినిధులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఆంధ్రప్రదేశ్ ఆధునికంగా మారుతోందని అదానీ పోర్ట్స్, సెజ్ ఎండీ కరణ్ అదానీ ఉద్ఘాటించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో కరణ్ అదానీ పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న స్టార్టప్ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని తెలిపారు. దీనికి మార్గదర్శిగా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఏపీలో డేటా సెంటర్లు, ఓడరేవులు, సిమెంట్ ఉత్పత్తి తదితర రంగాల్లో అదానీ ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోందని స్పష్టం చేశారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలను కూడా అదానీ సంస్థ కల్పించిందని నొక్కిచెప్పారు. ఏపీ వృద్ధిలో అదానీ సంస్థ కూడా భాగస్వామి అవుతోందని చెప్పుకొచ్చారు. నైపుణ్యం ఉన్న యువత, మానవ వనరులు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఏపీని మంత్రి నారా లోకేష్ తీర్చిదిద్దుతున్నారని కరణ్ అదానీ ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా ఏపీకి అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాలు వస్తున్నాయని జీఎంఆర్ సంస్థ చైర్మన్ గ్రంధి మల్లిఖార్జునరావు వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో మల్లిఖార్జునరావు పాల్గొని ప్రసంగించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ ఏరో స్పేస్ ఎకోసిస్టంను ఆంధ్రప్రదేశ్‌లో సిద్ధం చేస్తున్నామని వివరించారు. మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాలింగ్ కేంద్రం కూడా భోగాపురం ఎయిర్ పోర్టుకు వస్తోందని వెల్లడించారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలు ఏపీలో ఇప్పుడు సాకారం అవుతున్నాయని మల్లిఖార్జునరావు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ, డేటా యుగం నడుస్తోందని భారత్ ఫోర్జ్ జాయింట్ ఎండీ అమిత్ కల్యాణి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ కూడా ఈ రంగాల్లో ముందడుగు వేస్తోందని తెలిపారు. ఏపీ వృద్ధిలో భారత్ ఫోర్జ్ కూడా భాగస్వామి అవుతోందని వివరించారు. నౌకా నిర్మాణం, పర్యాటక, తదితర రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని భారత్ ఫోర్జ్ నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇప్పటికే డిఫెన్స్ ఉత్పత్తుల తయారీలో ఏపీతో కలిసి పనిచేస్తున్నామని వివరించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు నైపుణ్యాలు కల్పించే అంశంలోనూ భారత్ ఫోర్జ్ సంస్థ భాగస్వామి అయ్యిందని అమిత్ కల్యాణి పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ భారత్ ముందుకెళ్తోందని భారత్ బయోటెక్ ఎండీ, సీఐఐ ఉపాధ్యక్షురాలు సుచిత్రా కె.ఎల్లా ఉద్ఘాటించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో సుచిత్రా కె.ఎల్లా పాల్గొని ప్రసంగించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో స్వయం ప్రతిపత్తి సాధించేలా దేశం ముందడుగు వేస్తోందని తెలిపారు. భాగస్వామ్యం, ఆవిష్కరణలు, విలువ ఆధారిత ఉత్పత్తులతోనే ఆత్మనిర్భర్ భారత్ ఆవిష్కృతం అవుతోందని చెప్పుకొచ్చారు. కోవిడ్ లాంటి విపత్తు వచ్చినప్పుడు ప్రపంచానికి వాక్సిన్ అందించగలిగిన దేశంగా భారత్ అవతరించిందని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు జీనోమ్ వ్యాలీ లాంటి ఎకోసిస్టమ్‌ను తయారు చేశారని ఉద్ఘాటించారు. అదే జీనోమ్ వ్యాలీలో భారత్ బయోటెక్ కోవిడ్‌కు వ్యాక్సిన్ తయారు చేసి అందించిందని సుచిత్రా కె.ఎల్లా పేర్కొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంలో బాబు రోల్‌మోడల్

**హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటి కేంద్రంగా తీర్చిదిద్దారు**
**మోడీ నేతృత్వంలో ఆర్థికాభివృద్ధి భారత్ దూకుడు**
**విశాఖ సిఐఐ సదస్సులో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్**



**విశాఖపట్నం, నవంబర్14(నినాదం):** అభివృద్ధి, సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్ అని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారురు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారన్నారు .30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోందన్నారు. సంపద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోందని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు.. పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారన్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం చేస్తున్నాయని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామి ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయని ఉపరాష్ట్రపతి వెల్లడించారు. గవర్నెన్సు, డిజిటల్ ఇన్ ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయన్నారు. టెక్నాలజీ నాలెడ్జి డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం అంటూ ఉపరాష్ట్రపతి అందరికీ పిలుపునిచ్చారు. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందన్నారు. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుందని పేర్కొన్నారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుందని.. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది అని అన్నారు. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివృద్ధి సాధించాలనేది భారత్ నినాదమని భారత ఉపరాష్ట్రపతి స్పష్టం చేశారు.

# పెట్టుబడులకు రిలయన్స్ అంగీకారం

**డేటాసెంటర్, సోలార్ పవర్, ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు**
**చంద్రబాబు సమక్షంలో రిలయన్స్ అంగీకారం**



**విశాఖపట్టణం, నవంబర్14(నినాదం):** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ సంస్థ అంగీకారం తెలిపింది. ఎఐ డేటా సెంటర్, సోలార్ పవర్ ప్లాంట్, గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు చేస్తామని ఆ సంస్థ ప్రకటించింది. సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు(వరుస సమావేశాలు నిర్వహించారు. రిలయన్స్ ఇండస్ట్రీ సంస్థ ఈడీ ఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ సౌత్ ఇండియా మెంటార్ మాధవరావుతో సీఎం భేటీ అయ్యారు. ఏపీలో పెట్టుబడులకు సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. ఏపీపై నమ్మకం ఉంచి.. భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టిన ముఖేష్ అంబానీకి సీఎం ధన్యవాదాలు తెలిపారు. 1ఉచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ ఏర్పాటుకు కూడా రిలయన్స్ ముందుకు వచ్చింది. ప్రపంచంలో అత్యంత అధునాతనమైన ప్రాసెసర్‌లను హోస్ట్ చేసేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ గిగావాట్ స్థాయి డేటా సెంటర్‌కు అనుబంధంగా ఏపీలో పని చేసేలా ఏఐ-డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. జామ్ నగర్, ఏపీలోని రెండు ఏఐ డేటా సెంటర్లతో ఆసియాలోనే అత్యంత బలమైన ంఎ మౌలిక సదుపాయాల నెట్‌వర్క్‌లలో రిలయన్స్ డేటా సెంటర్ ఒకటిగా రూపుదిద్దుకోనుంది. ఏపీలో ఏర్పాటు చేయబోతున్న ఈ డేటా సెంటర్ కోసం సౌర విద్యుత్ ప్రాజెక్టును కూడా రిలయన్స్ ఏర్పాటు చేయనుంది. కర్నూలులో 170 ఎకరాల్లో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్‌ను ప్రపంచ స్థాయి ఆటోమేటెడ్ సౌకర్యంతో నిర్మించడానికి ఆ సంస్థ ముందుకు వచ్చింది. రిలయన్స్ పెడుతున్న ఈ భారీ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

# గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖపట్నం

**2047 స్వర్ణాంధ్ర విజన్‌తో**
**సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం**
**విజనరీ సీఎం చంద్రబాబు వల్లే ఇదంతా సాధ్యం**
**ఎపి గురించే కాకుండా దేశం గురించి**
**ఆలోచించే నేత చంద్రబాబు**
**సిఐఐ సదస్సులో కేంద్ర వాణిజ్యశాఖ**
**మంత్రి పీయూష్ గోయల్**



**విశాఖపట్టణం, నవంబర్14(నినాదం):** గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖపట్నం నిలుస్తోందని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఉద్ఘాటించారు. స్టీల్ ఉత్పత్తి, ఆక్వా రంగాల్లో ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందిందని అభివర్ణించారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో ఏపీ సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం అవుతోందని వివరించారు. 2047 నాటికి సుసంపన్నమైన దేశంగా భారత్ అవతరిస్తుందని చెప్పుకొచ్చారు. విజనరీ సీఎం చంద్రబాబు ఉన్న ఏపీలో పుట్టిన ప్రతీ బిడ్డా అదృష్టవంతుడేనని... వారి భవిష్యత్ అంతా ఉజ్వలమైనదేనని గోయల్ వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో పీయూష్ గోయల్ పాల్గొని ప్రసంగించారు. ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే కాదని.. యావత్ భారతదేశం అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ఆలోచిస్తారని ప్రశంసించారు. టెక్నాలజీ ద్వారా ఈ సుసంపన్నతను సాధిస్తామని పేర్కొన్నారు. టెక్నాలజీ డెమొక్రటైజేషన్ అనే విధానాన్ని పాటిస్తూ అందరికీ దానిని చేరువ చేస్తున్నామని వివరించారు. భారత్ తెచ్చిన డిజిటల్ పేమెంట్ విధానం ఇప్పుడు చాలా దేశాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. 30 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులతో సెమి కండక్టర్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నా మని పీయూష్ గోయల్ వెల్లడించారు. 104 శాటిలైట్లను ఒకేసారి అంతరిక్షంలోకి పంపిన దేశంగా సాంకేతికతను ప్రజలకు దగ్గర చేస్తున్నామని నొక్కిచెప్పారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా పనిచేస్తున్నామని వివరించారు. ఇంజినీరింగ్ నైపుణ్యాలు ఉన్న భారత యువత ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. వసుధైక కుటుంబం అనే భారతీయ భావనను కోవిడ్ సమయంలో 110 దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేసి నిరూపించామని ఉద్ఘాటించారు. స్వేచ్ఛా వాణిజ్యం కోసం వివిధ దేశాలతో ఒప్పందాలు చేసుకుని దానికి అనుగుణంగా వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తున్నామని పీయూష్ గోయల్ వివరించారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ దిశగా, జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికీ ఆర్థిక అభివృద్ధి దిశగా పయనిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా భిన్నమైన పరిస్థితులు ఉన్నా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెద్దఎత్తున భారత్ ఆకర్షిస్తూనే ఉందని వివరించారు.

అత్యంత పారదర్శకమైన విధానంలో వాణిజ్యం ఉండాలని తాము కోరుకుంటున్నామని పేర్కొన్నారు. సీఐఐ సదస్సులతో సరికొత్త పెట్టుబడులు, ఆలోచనలు, ఆవిష్కరణలు రావటం అభినందనీయమని అన్నారు. వాణిజ్య ప్రదర్శనలకు, ఎగ్జిబిషన్లు, సదస్సులకు వీలుగా ఢిల్లీలో భారత్ మండపం ఉన్నట్లే ఆంధ్రా మండపం నిర్మించడానికి తాము సిద్ధంగా ఉన్నామని పీయూష్ గోయల్ స్పష్టం చేశారు.

# ఏపీకి గ్రోత్ కారిడార్‌గా విశాఖపట్నం అభివృద్ధి

**అమరావతిని, విశాఖను పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబు**
**ఏపీకి వచ్చే పెట్టుబడులకు త్వరితంగా అనుమతులు**
**సీఐఐ పెట్టుబడుల సదస్సులో మంత్రి నారా లోకేష్**




**విశాఖపట్టణం, నవంబర్14(నినాదం)::** దేశానికి గ్రోత్ ఇంజన్‌గా ఏపీ, ఏపీకి గ్రోత్ కారిడార్‌గా విశాఖపట్నం తయారవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో మంత్రి నారా లోకేష్ పాల్గొని ప్రసంగించారు. అమరావతి నిర్మాణం, విశాఖ అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నారని ఉద్ఘాటించారు. ఏపీకి వచ్చే పెట్టుబడులకు అనుమతులు, భూములు కేటాయించి త్వరితగతిన ఉత్పత్తి దశకు చేరుకునేలా చేయూత ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీలో, కేంద్రంలో డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్లు ఉన్నాయని నొక్కిచెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెడితే వాటిని ప్రభుత్వ పెట్టుబడులుగా భావించి వారందరికీ అండగా నిలుస్తున్నామని మాటిచ్చారు. 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందడానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సహకరిస్తున్నారని మంత్రి నారా లోకేష్, పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వంటి విజనరీ లీడర్ల నేతృత్వంలో భారతదేశం, ఆంధ్ ప్రదేశ్ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. గత కొన్ని నెలలుగా ఏపీలో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరుగుతోందని ఉద్ఘాటించారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం అవుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏడు ఆపరేషన్ ఎయిర్ పోర్టులు ఉన్నాయని.. కొత్తగా మరో ఏడు ఎయిర్ పోర్టులు నిర్మాణం చేస్తామని వివరించారు. ఏరోస్పేస్, ఎయిర్ క్రాఫ్ట్ తయారీని కూడా ఏపీకి తీసుకువస్తామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## ఏపీలో పరిశ్రమల పండగ జరుగుతోంది

**విశాఖ సదస్సుపై మంత్రి సవిత**



**విశాఖపట్టణం, నవంబర్14 (నినాదం):** ఏపీలో పరిశ్రమల పండగ జరుగుతోందని మంత్రి సవిత వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు అంటేనే నమ్మకం, అభివృద్ధి అని ఉద్ఘాటించారు. సీఎం, మంత్రి లోకేష్ కృషి కారణంగా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. గత జగన్ ప్రభుత్వంలో వైసీపీ నేతల బెదిరింపుల కారణంగా ఎన్నో పరిశ్రమలు ఏపీని విడిచి వెళ్లిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మళ్లీ అన్ని పరిశ్రమలు వస్తున్నాయని నొక్కిచెప్పారు. రాష్ట్ర అభివృద్ధిపై వైసీపీ నేతలు విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబుపై నమ్మకతోనే పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయని వివరించారు. మరో 20 ఏళ్లు కూటమి ప్రభుత్వమే ఏపీలో అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చేది చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్, కూటమి నేతలేనని మంత్రి సవిత పేర్కొన్నారు. విదేశాల నుంచి వస్తున్న ప్రతినిధులకు రవాణాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. విశాఖపట్నం విమానాశ్రయం నుంచి సీఐఐ సమ్మిట్ వరకు జాగ్రత్తగా విదేశీ ప్రతినిధులను తీసుకువస్తున్నామని వివరించారు. సీఎం చంద్రబాబుకు ఉన్న బ్రాండ్‌కు మంత్రి నారా లోకేష్ శక్తి తోడవడంతో పెట్టుబడిదారులు ఏపీ వైపు చూస్తున్నారని ఉద్ఘాటించారు. ఏపీ అన్ని రాష్ట్రాల కంటే పెట్టుబడులకు సురక్షితమైన ప్రదేశమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## పరకామణి కేసు విచారణ జరుగుతుండగా అనూహ్య ఘటన

**టిటిడి మాజీ ఏవీఎస్వో సతీశ్ కుమార్ అనుమానాస్పద మృతి**



**తిరుమల, నవంబర్14(నినాదం):** తిరుమలలో పరకామణికి సంబంధించిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తితిదే మాజీ ఏవీఎస్వో సతీశ్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి రైల్వే ట్రాక్‌పై విగతజీవిగా పడి ఉన్నారు. పరకామణి కేసులో విదేశీ డాలర్లను దొంగతనం చేసిన రవికుమార్‌పై అప్పట్లో ఏవీఎస్వో సతీశ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు న్యాయస్థానంలో హాజరుపరచగా అప్పట్లో రాజకీయ నాయకులు, తితిదే ఉన్నతాధికారులు, పోలీసుల ఒత్తిడితో ఆ కేసును న్యాయస్థానంలో సతీశ్ కుమార్ రాజీ చేసుకున్నారు. దీనిపై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఈ కేసుపై సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ బృందం ప్రస్తుతం దర్యాప్తు చేస్తోంది. దర్యాప్తు కీలక దశకు చేరుకుంటున్న సమయంలో.. కేసు రాజీ చేసుకున్న సతీశ్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం సృష్టిస్తోంది. సతీశ్‌కుమార్ ప్రస్తుతం గుంతకల్లులో జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయన స్వస్థలం కర్నూలు జిల్లా పత్తికొండ. హుండీ సొమ్ము లెక్కింపు సమయంలో సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ చోరీ చేస్తుండగా విజిలెన్స్ విభాగంలో పనిచేస్తున్న సతీశ్ పట్టుకున్నారు. 2023 ఏప్రిల్‌లో రవిపై సతీశ్ ఫిర్యాదు చేశారు. 2023 మే 30న రవికుమార్‌పై విజిలెన్స్ అధికారులు ఛార్జ్‌షీట్ ఫైల్ చేశారు. కేసు నుంచి తప్పిస్తే తన ఆస్తులు తితిదేకి ఇస్తానని రవికుమార్ ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనతో అతడి ఆస్తులపై వైకాపా నేతలు కన్నేశారు. ఈ క్రమంలో రవికి చెందిన కొన్ని ఆస్తులు విరాళంగా తీసుకుంటున్నట్లు తితిదే బోర్డు తీర్మానించింది. 2023 సెప్టెంబర్ 9న లోక్‌అదాలత్‌లో కేసును వైకాపా నేతలు రాజీ చేయించారు. కూటమి సర్కారు వచ్చాక పరకామణి వ్యవహారం మళ్లీ వెలుగులోకి వచ్చింది. 2024 సెప్టెంబర్ నుంచి రవికుమార్ కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. మరోవైపు పరకామణి కేసును మళ్లీ విచారించాలని హైకోర్టు ఇటీవల సీఐడీని ఆదేశించింది. ఈ క్రమంలో తిరుమల శ్రీవారి పరకామణిలో దొంగతనం చేస్తుండగా రవికుమార్‌ను పట్టుకున్న సతీష్ ప్రాణాలు కోల్పోవడం కలకలం రేపుతోంది. సతీష్ మృతిపై టీడీపీ సీనియర్ నేత, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సంచలన కామెంట్స్ చేశారు. పరకామణిలో దొంగతనం జరుగుతుండగా రవికుమార్‌ను పట్టుకున్న సతీష్‌ను హత్య చేశారని ఆయన ఆరోపించారు. 'తాడిపత్రి వద్ద సతీష్ విగతజీవిగా పడి ఉన్నాడు. అత్యంత దారుణంగా సతీష్ కుమార్ హత్య గావింపపడ్డాడు. ఈ పరకామణి చోరీ అంశంలో వై.వి.సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారు. వారు చైర్మన్‌లుగా ఉన్న సమయంలో చోరీ, రాజీ జరిగింది. సుబ్బారెడ్డి హయాంలో టీటీడీలో ప్రత్యేకంగా రవికుమార్‌ను రక్షించేందుకు తీర్మానం చేశారు. ఆగష్టు 2023లో కరుణాకర్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న నెల రోజులకే సెప్టెంబరులో లోక్ అదాలత్‌లో రాజీ కుదిర్చారు. రవికుమార్, సతీష్ కుమార్‌లు ఇద్దరూ సంతకాలు చేశారు' అని పట్టాభి ఆరోపించారు.

సంపాదకీయం

## బీహార్ ఫలితాలు
# రాహుల్‌కు గట్టి గుణపాఠం!

బీహార్ ఎన్నికల ఫలితాలు మొత్తం కేవలం మోడీ, అమిత్ షాల వ్యూహంలోనే నడిచాయి. వారిద్దరే ప్రధాన ప్రచారకులుగా ముందుండి నడిపారు. నితీశ్ కుమార్‌ను ముందు నిలబెట్టి యుద్ధం చేసినా ఈ ఇద్దరే అని చెప్పడంలో సందేహం లేదు. నిజానికి బిజెపికి ఇప్పుడు మెజార్టీ వచ్చే అవకాశం ఉన్నా, నితీశ్‌ను వదులు కోరదన్న నిర్ణయంతో ముందుకు సాగిన తీరు చూస్తే..బిజెపి వ్యూహం అర్థం చేసుకోవచ్చు. అన్నింటికీ మించి ఓటర్ల జాబితాల సవరణకు కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం కూడా బిజెపికే కలిసొచ్చింది. బీహార్‌లో చొరబాటుదారులు ఓటర్లుగా మారి శాసించే స్థాయికి వచ్చారు. ఇది బెంగాల్, బీహార్‌లోనే ఎక్కువ శాతంగా ఉంది. దీనిని బిజెపి బాగా అధ్యయనం చేసింది. ఇలా దేశంలో తిష్టవేసిన చొరబాటుదారులు బీహార్‌, బెంగాల్‌లో ఉండటంతో పక్కా ప్రణాళిక రచించి సాహసోపేతంగా ఓటర్ల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. నిజానికి రాహుల్ దీనిని స్వాగతించి ఉంటే ఆయన ప్రతిష్ట పెరిగేది. కాని అలా చేయకపోవడం వల్ల ఆయన పట్ల ప్రజల్లో కూడా వ్యతిరేకత వచ్చింది. ఓట్ల తొలగింపును వ్యతిరేకిస్తూ ఓట్ చోరీ పేరుతో రాహుల్ చేసిన యాగీ అంతాఇంతా కాదు. పక్క ఇంట్లో దొంగ ఓట్లు ఉన్నాయని తెలిసినా ఏమీ చేయలేని ప్రజలు ఎన్నికల సంఘం చర్యను స్వాగతించారు. అలాగే వాటి తొలగింపును వ్యతిరేకించిన రాహుల్‌ను తిరస్కరించారు. చోరీ ఓట్ల రగడని సుప్రీంలో కేసు వేశారు. తొలగించిన వారిలో ఒకరు కూడా తమ ఓటు పోయిందని అఫిడవిట్ దాఖలు చేయలేదని సుప్రీం తెలిపింది. అలా ఓట్లు పోయినవారుంటే అఫిడవిట్ వేయాలని రాహుల్‌కు సుప్రీంకోర్టు సూచించింది..ఆ పని చేయలేకపోయారు. ఎందుకంటే తొలగించిన ఓట్లలో ఉన్నవారంతా చనిపోయినవారు, లేదా బీహార్ వదిలి వెళ్లిన వారు లేదా దొంగ ఓటర్లుగా ఉన్నవారు కావడంతో రాహుల్ ఓట్ చోరీ ప్రచారం ఫలించలేదు.

రాహుల్‌తో ఘట్‌బంధన్ పెట్టుకున్న తేజస్వీ యాదవ్ కూడా నిండా మునిగారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్‌ది ధృతరాష్ట్ర కౌగిలి. దానిలో ఎవరు కూడా ఇమడలేరు. వంశపారంపర్య పార్టీగా అనేక సార్లు అధికారం వెలగబెట్టింది. తమ పాలనలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై మాట్లాడకుండా బిజెపిని ఎండగడుతూ పోవడం కూడా కాంగ్రెస్‌ను, దాని వెంట ఉన్న పార్టీలను దెబ్బ కొట్టింది. బాగా లోతుగా విశ్లేషిస్తే..ఆపరేషన్ సిందూర్, సర్జికల్ స్ట్రయిక్స్, ఓటర్ల సవరణ వంటి కీలక అంశాలన్నింటినీ ఏదో రకంగా కాంగ్రెస్ వ్యతిరేకించడమో లేదా తిరస్కరించడమో జరిగింది. బీహార్ రెండోదశ ఎన్నికలకు ముందు ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపైనా కాంగ్రెస్ విమర్శలు చేసింది. ఇది నిఘా వైఫల్యం అని విమర్శించింది. నిజానికి అంతకుముందు భారీ ఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. దీనిని ప్రస్తావించలేకపోయారు. ఎవరు అధికారంలో ఉన్నా నిఘా అన్నది కొనసాగుతుంది. కాని ఇవేవీ తెలియకుండా బురదజల్లే రాజకీయాలను కాంగ్రెస్ ముందుకు తీసుకుని వచ్చారు. ఇదికూడా ప్రజల ఆగ్రహానికి కారణమయ్యింది. అందుకే బీహార్‌లో ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. అధికార జేడీ(యూ), బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీయే కూటమిని దించి ఈసారి ఎలాగైనా అధికారం చేపడదామని కలలు కన్న కాంగ్రెస్, ఆర్జేడీకి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారని చెప్పాలి. ఎంతగా అంటే మళ్లీ మాట్లాడకుండా కోలుకోలేని షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు బీహార్‌లో పనిచేయలేదు. బీహార్ సమగ్ర ఓటర్ల జాబితాల సవరణను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. బీహారీలు మళ్లీ ఎన్డీయేకే జై కొట్టారు. ఎన్డీఏ కూటమి అధిక్యంలో మ్యాజిక్ ఫిగర్ 122ను దాటి 191 స్థానాల్లో జోరు ప్రదర్శిస్తోంది. ఈ ఎన్నికల్లో విజయం తమదే అంటూ చెప్పుకుంటున్న ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్.. ఫలితాల్లో హాఫ్ సెంచరీని కూడా చేరుకోలేకపోవడం గమనార్హం. 2020 ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీ ఏకంగా 114 స్థానాల్లో గెలుపొందిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో తమదే గెలుపని ధీమాగా ఉన్న కాంగ్రెస్, రాహుల్ అనుసరించిన వ్యూహం వికటించింది. దేశంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ పరిస్థితి దిగజారుతోంది. ఇక నితీశ్ కుమార్ గత దశాబ్దాలుగా బీహార్ రాజకీయాల్లో తిరుగులేని నేతగా కొనసాగుతున్నారు. 2014-2015లో ఒక చిన్న మినహా గత 20 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి కుర్చీ నుంచి నితీశ్ తప్పుకోలేదు. ఎన్నికల్లో ఏ పార్టీకి ఎక్కువ స్థానాలు వచ్చినా, ఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసినా నితీశ్ మాత్రం సీఎంగానే కొనసాగుతున్నారు. అయితే ఈసారి నితీశ్ పార్టీ గెలుపు క్షేమమని చాలా మంది అంచనా వేశారు. వయస్సు అయిపోయిందన్నారు. ఈసారి కష్టం అన్నారు. అయినా నితీశ్ మాత్రం ఎవరిని ఖాతరు చేయని అంటే విజయం సాధ్యమని నమ్మకున్నారు. ఎన్నికలు ముగిసిన కొన్ని రోజులకే నితీశ్ బీహార్ రాజకీయాల్లో చాలా మార్పులు తీసుకువచ్చారు. రాజకీయాల్లో నితీశ్ కుమార్‌ది ఓ ప్రత్యేక శైలి. 1970ల చివర్లో జేపీ ఉద్యమంతో ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన నితీశ్ రాజకీయ ప్రయాణం ఎన్నో మలుపులతో సాగింది. ఈ వయస్సులోనూ ఆయన ఎవరినీ లెక్కచేయకుండా దూసుకుపోయారు. నితీశ్ నిర్ణయాలను ఎప్పుడూ కొన్ని కులాలు బలపర్చాయి. బీహార్ రాజకీయాల్లో పాత వారిని పక్కన పెట్టి కొత్త కూటముల ద్వారా అధికారం నిలబెట్టుకున్నారు. ఎప్పుడు ఏ కూటమిలో ఉండాలో, ఏ సమయంలో ఏ నిర్ణయం తీసుకోవాలో ఆయనకు బాగా తెలుసు. బీహార్ ప్రజలు నితీశ్ కుమార్‌పై ఉన్న నమ్మకాన్ని మరోమారు చాటారు. మహిళలకు సంక్షేమ పథకాలు, మద్యపాన నిషేధం వంటి నిర్ణయాలు ఆయనకు కలిసొచ్చాయి. లాలూ పాలనలోని జంగిల్ రాజ్ అనుభవాలను ప్రజలు మరిచిపోలేదు. జంగిల్ రాజ్ మళ్లీ రావద్దన్న ఆలోచనతోనే ప్రజలు ఎన్డీయేకు పట్టం కట్టారు. కాంగ్రెస్‌తో జట్టుకట్టిన తేజస్వీ వచ్చారు. కాంగ్రెస్‌తో కూడా అదే కనిపించింది. ఇప్పటికైనా కూడా బిజెపి బాగా అధ్యయనం చేసి ప్రచారం చేసింది. తగిన వ్యూహం పన్నింది. అందుకే గతం కన్నా మిన్నగా బిజెపి సీట్లను గెలుచుకోగలిగింది. తనకు తిరుగులేదని చాటింది. అన్నింటికి మించి బీజెపి దేశం కోసం పనిచేస్తుందని, కుటుంబ రాజకీయాలను ప్రోత్సహించదని రుజువు చేసుకుంది. రాహుల్ ఈ ఫలితాలతో అయినా తన వ్యూహం మారిస్తే మంచిది. ఇకపోతే వ్యూహకర్తగా పేరున్న ప్రశాంత్ కిశోర్ తానే రంగంలోకి దిగి దెబ్బ తిన్నారు. ప్రశాంత్ కిశోర్‌కు వ్యూహాలే తప్ప అమలు చేసేందుకు తగిన ముఖపరిచయం లేదు. అందుకే ఎన్నికల వ్యూహం బెడిసి కొట్టింది. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు, ముఖ్యంగా రాహుల్‌కు గుణపాఠం కావాలి.

# బీహార్ ఫలితాలతో కాంగ్రెస్ ఖేల్ ఖతం




**వరుస పరాజయాలు మూటకట్టుకున్న పార్టీ**
**బీహార్‌లో ఓట్ చోరీ పేరుతో నానాయాగీ చేసిన రాహుల్**
**ఫలితాల వెల్లడితో రాహుల్ ఎక్కడ అంటూ నెటిజన్ల ప్రశ్న**

**న్యూఢిల్లీ,నవంబర్14(నినాదం):** బీహార్ ఫలితాలు చూశాక...దేశంలో కాంగ్రెస్ పార్టీ పని కంచికే అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఇటీవలే జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం పార్టీ వరుస పరాజయాలు మూటగట్టుకున్న విషయం తెలిసిందే. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో ఘోరపరాజయం పాలైంది. ఇప్పుడు మరో రాష్ట్రం బీహార్‌లోనూ హస్తం పార్టీకి అదే పరిస్థితి ఎదురైంది. అక్కడ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు పనిచేయలేదు. భారీగా ఓట్ల చోరీ జరిగిందంటూ రాహుల్ ఆరోపిస్తూ వచ్చిన రాహుల్ బిజెపిని దోషిగా నిలబెట్టాలని చూశారు. బిజెపి దొంగోట్లతో గెలిచిందని ఆరోపించారు. నిజంగానే ఇది ఓరకంగా ఓటర్లను అవా మనించిట్లుగానే భావించాలి. ఇది కూడా బీహార్‌లో బలంగా పనిచేసిందని చెప్పుకోవచ్చు. ఇందులో భాగంగానే బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణ ఎస్‌ఐఆర్ను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధి కార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో ఆర్జేడీతో కలిసి పోటీ చేసిన కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదు. కాంగ్రెస్, ఆర్జేడీతో కూడిన ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమికి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారు. అక్కడ ఎన్డీయే కూటమి అంచనా లకు మించి దూసుకెళ్లింది. ఇప్పటికే ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 122 స్థానాలను దాటి 190 స్థానాల్లో ముందంజలో ఉంది. ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కేవలం 48 స్థానాలకే పరిమితమైంది. ఈ నేపథ్యంలో రాహుల్‌ను లక్ష్యంగా చేసుకొని నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా ట్రోలింగ్‌కు ఎక్కుపెట్టారు. 'రాహుల్ గాంధీ ఎక్కడ..?' అంటూ ప్రశ్నిస్తున్నారు. 'ఓట్ చోరీ అంటూ తిరిగిన రాహుల్.. ఇప్పుడు ఎక్కడా కనిపించట్లేదు' అంటూ కామెంట్లు పెడుతున్నారు.'రాహుల్ ఎక్కడికి వెళ్లారు.. తేజస్వీని పూర్తిగా ముంచేసి సెలవుపై వెళ్లినట్లున్నారు. బీహార్ సీఎం మళ్లీ నితీశే' అంటూ రాహుల్‌ని విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్టులు వైరల్ అవుతున్నాయి. తాజా ఫలితాల ప్రకారం బీహార్‌లో ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. అధికార జేడీ(యూ), బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమిని దించి ఈసారి ఎలాగైనా అధికారం చేపడదామని కలలు కన్న కాంగ్రెస్, ఆర్జేడీకి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు పనిచేయలేదు. బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణ ను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. బీహారీలు మళ్లీ ఎన్డీయేకే జై కొట్టారు. కూటమి అధిక్యంలో మ్యాజిక్ ఫీగర్ 122ను దాటి 191 స్థానాల్లో జోరు ప్రదర్శిస్తోంది. ఈ ఎన్నికల్లో విజయం తమదే అంటూ చెప్పుకుంటున్నప్రతిపక్ష మహాగఠ్‌బంధన్.. ఫలితాల్లో హాఫ్ సెంచరీని కూడా చేరుకోలేకపోవడం గమనార్హం. 47స్థానాల్లో మాత్రమే ముందంజలో కొనసాగుతోంది. 2020 ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీ ఏకంగా 114 స్థానాల్లో గెలుపొందిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఎన్నికల్లో అందులో సగంస్థానాలను కూడా దక్కించుకోలేక పోవడం గమనార్హం. ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమి నుంచి సీఎం అభ్యర్థిగా ఉన్న తేజస్వీ యాదవ్ కూడా తాజా ఫలితాల్లో వెనుకంజలో ఉండటం ఆ పార్టీకి గట్టి షాకే అని చెప్పాలి. ఈ ఎన్నికల్లో తేజస్వీ నేతృత్వంలోని ఆర్జేడీ 143 స్థానాల్లో పోటీ చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ 61స్థానాల్లో తనఅదృష్టాన్ని పరీక్షించుకుంది.


# బీహార్‌లో అడ్రస్ లేని ప్రశాంత్ కిశోర్

**వ్యూహకర్తకే షాకిచ్చిన సొంత రాష్ట్రం**
**ఖాతా కూడా తెరవడం కష్టమే**



**పాట్నా,నవంబర్14(నినాదం):** పీకే అంటే ప్రశాంత్ కిషోర్.. పేరు తెలియని వారు దేశంలో ఉండరేమో. ఎక్కడ ఎన్నికలు వచ్చినా పలు పార్టీలు ప్రశాంత్ కిషోర్‌తో టచ్‌లోకి వెళ్లిపోతాయి. ఎన్నో పార్టీలకు ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరించి వారి గెలుపులో కీలక పాత్ర పోషించారు ప్రశాంత్ కిషోర్. సర్వేలు, సూచనలు, తన దైన వ్యూహాలతో పలు పార్టీల విజయాల్లో కీలకంగా వ్యవహరించారు. అయితే, తాజాగా సొంతింట్లోనే ఆయన ఎన్నికల వ్యూహం పనిచేయకపోవడం గమనార్హం. ఎన్నికల వ్యూహకర్త సేవలకు స్వస్తి పలికిన ప్రశాంత్ కిశోర్ ఇటీవలే ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. జన్ సురాజ్ పార్టీ ని స్థాపించారు. తొలిసారి స్వరాష్ట్రం బీహార్ ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. మొత్తం అన్ని స్థానాల్లో తన పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపారు. అధికార, విపక్షాల కంటే ముందుగానే అభ్యర్థుల జాబితా ప్రకటించారు. వెనుకబడిన తరగతులు, ముస్లిం, షెడ్యూల్ కులాల వారికి ప్రాధాన్యం కల్పించారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం, ఎలాంటి నేర చరిత్రలేని కొత్త ముఖాలనూ పోటీలో నిలబెట్టారు. అయితే, అక్కడ ఆయన పార్టీ పెద్దగా ప్రభావం చూపలేదు సరికదా సింగిల్ డిజిట్ కూడా అనుమానంగానే ఉంది. బీహార్‌లో పీకే ఎన్నికల వ్యూహం ఫెయిల్ అయ్యింది. జన్‌సురాజ్ పార్టీ కనీసం ఖాతా కూడా తెరవకపోవడం గమనార్హం. శుక్రవారం ఉదయం ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కాగానే పోస్టల్ కౌంటింగ్‌లో రెండు స్థానాల్లో ముందంజలో ఉండగా.. ఇప్పుడు అది కూడా లేదు. ప్రస్తుతం 'జీరో' స్థానంలో జన్ సురాజ్ పార్టీ కొనసాగుతోంది. బీహార్‌లో అధికారమే లక్ష్యంగా తాము బరిలో దిగుతున్నామని ప్రచార సమయంలో పీకే ఊదరగొట్టారు. ఈఎన్నికల్లో 243 స్థానాలకుగాను 150 స్థానాలు గెలువాలన్నది తమ టాట్ అన్నారు. 150 స్థానాలకు ఒక్క స్థానం తగ్గినా తాము ఓడినట్లుగానే పరిగణిస్తామని ధీమా వ్యక్తంచేశారు. తమ పార్టీ నుంచి గొప్పగొప్ప వ్యక్తులను బరిలో దించినట్లు చెప్పారు. అయితే, చివరికి ఒక్కస్థానాన్ని కూడా కైవం చేసుకోలేదు. ఇక ఈ ఎన్నికల్లో పీకే ఎక్కడ పోటీ కూడా చేయలేదు. పార్టీ ప్రయోజనాల కోసమే తానీ నిర్ణయం తీసుకున్నట్టు పీటీఐ ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. మరోవైపు ఎగ్జిట్‌పోల్స్ కూడా జన్ సురాజ్ పార్టీ ఖాతా తెరిచే అవకాశం లేదని తేల్చిన విషయం తెలిసిందే. కాగా, మొత్తం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీకి రెండు విడతల్లో పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 6వ తేదీన తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ నిర్వహించారు.

## భారీగా పెరుగుతూ..
# స్వల్పంగా తగ్గిన బంగారం



**హైదరాబాద్,నవంబర్14(నినాదం):** దీపావళి అనంతరం బంగారం, వెండి ధరలకు రెక్కొలొచ్చాయి. వరుసగా పెరుగుతూ లక్షా 35 వేలకు చేరువైంది. ఆపై వరుసగా గోల్డ్ రేట్స్ వరసగా తగ్గాయి. ఇటీవలి రోజుల్లో హెచ్చుతగ్గులు జరుగుతున్నాయి. నిన్న భారీగా పెరిగిన పుత్తడి ధరలు.. ఈరోజు కాస్త ఊరటనిచ్చాయి. బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 1 గ్రాము బంగారం ధర రూ.80 తగ్గి.. రూ.12,785 వద్ద ట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్ల 1 గ్రాము ధర రూ.70 తగ్గి.. 11,720గా కొనసాగుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,27,850గా.. 22 క్యారెట్ల ధర రూ.1,17,200గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే 24 క్యారెట్లపై రూ.800.. 22 క్యారెట్లపై రూ.700 తగ్గింది. హైదరాబాద్ మార్కెట్‌లో స్వచ్ఛమైన 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల ధర రూ.1,27,850 వద్ద ట్రేడ్ అవుతోంది. 22 క్యారట్ల 10 గ్రాముల ధర రూ.1,17,200గా పలుకుతోంది. విశాఖ, విజయవాడలో ఇవే ధరలు కొనసాగుతున్నాయి. మరోవైపు వెండి ధరలు మాత్రం వరుసగా ఐదవ రోజు పెరిగాయి. కిలో వెండిపై నిన్న ఏకంగా 11 వేలు పెరగగా.. నేడు స్వల్పంగా రూ.100 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో ఈరోజు కిలో వెండి ధర రూ.1,73,100గా ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్, విశాఖ, విజయవాడలో రూ.1,83,000గా కొనసాగుతోంది.

## బీహార్ ఫలితాలు
# మోడీ పనితీరుకు నిదర్శనం

**కూటమి నేతల సమిష్టి విజయం సాధించాయి**
**బిజెపి మాజీ ఎంపి జివిఎల్ నరసింహారావు**



**న్యూఢిల్లీ,నవంబర్14(నినాదం):** బిహార్ ఎన్నికల ఫలితాలపై బీజేపీ మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కీలక వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో బీజేపీ, జేడీయూ కలిసి 202 స్థానాల్లో పోటీ చేసిందని వివరించారు. బిహార్ ఎన్నికల ఫలితాల్లో భారీ విజయం దక్కడం కూటమి నేతల పనితీరుకు నిదర్శ నమని ఉద్ఘాటించారు. బిహార్ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఉందని నొక్కిచెప్పారు. శుక్రవార ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనకు నిదర్శనంగా బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏకు ప్రజలు ఓటే శారని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్ కేవలం నినాదం కాదని చెప్పుకొచ్చారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. ప్రతి రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండాలనే విధంగా బిహార్ ప్రజలు ఓటేశారని చెప్పుకొచ్చారు. బిహార్ ఎన్నికలు కులాల సమీకరణ కాదని స్పష్టం చేశారు. తెలుగు రాష్టాల్లో కూడా కులాల సమీకరణ ఉందని వివరించారు.బిహార్ ఎన్నికల్లో సామాజిక సమీకరణాలు పనిచేస్తాయని, ఈ విజయం అభివృద్ధికి దక్కిన పట్టమని ఉద్ఘాటించారు. ఇది అద్భుతమైన విజయమని నొక్కిచెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సీఎం నితీష్ కుమార్ చేసిన ప్రచారం, అభివృద్ధికి ప్రజలు ఓటు వేశారని చెప్పుకొచ్చారు జీవీఎల్ నరసింహారావు. 2000 సంవత్సరంలో ఆర్జేడీకి మెజార్టీ సీట్లు వచ్చాయని గుర్తుచేశారు. ఆ ఎన్నికల్లో పురుషులు ఆర్జేడీకి అధికంగా ఓట్లు వేశారని.. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో మహిళలు బీజేపీకి అధికంగా ఓటు వేశారని తెలిపారు. మహిళా శక్తి అనేది అభివృద్ధికి, మంచి పాలనకు ఓటు వేశారని చెప్పుకొచ్చారు. ఓటు చోరీ పేరుతో రాహుల్ గాంధీ చేసిన డ్రామా ప్రజల చెవుల్లో పడలేదని విమర్శించారు. ఓట్ల చోరీని ఎవరూ పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఒక స్థానిక ఎన్నిక అని చెప్పుకొచ్చారు. అధికారంలో ఏ పార్టీ ఉంటుందో ఆ పార్టీకి పరిస్థితులు అనుకూలిస్తాయనేది ఒక ఆనవాయితీగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ గెలిచిన రాబోయే ఎన్నికల్లో ఘోర ఓటమి తప్పదని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారం దిశగా అడుగులు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బిహార్‌లో కాంగ్రెస్ కిందికి దిగజారిపోయిందని జీవీఎల్ నరసింహారావు విమర్శలు చేశారు.

# జూబ్లీ హిల్స్ ఫలితం రాష్ట్ర రాజకీయాలకు దిక్సూచి !?




జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక రాష్ట్ర రాజకీయాల్లో ఒక ముఖ్యమైన మలుపు తిరిగిన సందర్భంగా నిలిచింది. గత దశాబ్ద కాలంగా నగర ప్రాంతాల్లో తన పాదముద్రను స్పష్టంగా నిలిపిన భారాస, ఈసారి తారుమారైన కేడర్ స్థితి, నాయకత్వ మౌనం, అంతర్గత అసమ్మతి, ప్రత్యర్థి పార్టీల సమన్వితవ్యూహాలు, మైనారిటీ ఓటు సంకలనాలు, ప్రభుత్వ పథకాల అమలు విషయంలో పెరిగిన ప్రజా విశ్వాస కలయికతో ఇంత పెద్ద పరాభవాన్ని ఎదుర్కొంది. మూడు సార్లు వరుసగా ఈ నియోజకవర్గాన్ని గెలుచుకున్న మాగంటి గోపీనాథ్ మరణంతో చోటు చేసుకున్న భావోద్వేగ తరంగం ఎన్నికకు ప్రత్యేక పునర్భూమికగా మారింది. ఆయన తల్లి బహిరంగంగా చేసిన వ్యాఖ్యలుపార్టీ నాయకత్వం తన కుమారుడిని నిర్లక్ష్యం చేసిందనే ఆరోపణలు, గతంలో ఎం ఐ ఎం తో చెట్టాపట్టాలు వేసుకుని తిరిగాడని వచ్చిన విమర్శలు, ఆ పార్టీ ఆధిపత్యం ఉన్న బస్తీల్లో భారాస కేడర్ పటిష్టతకు ఆయన చేసిన ప్రయాసల పట్ల పార్టీ చూపిన నిర్లక్ష్యంస్థానిక కేడర్‌లో గంభీరమైన చీలికను కల్పించాయి. ఈ వ్యాఖ్యలు ప్రచారంలో ప్రత్యర్థుల ఆయుధాలుగా మారాయి. ఇంతకాలం తమకు ఓటు వేస్తున్న వర్గంలో కూడా సందిగ్ధతను రేకెత్తించాయి.

ఉప ఎన్నికలో ఏకదృష్టంగా ఫలితాలు కనిపించాయి: కాంగ్రెస్ 98,988 ఓట్లు (50.83 %), భారాస 74,259 ఓట్లు (38.13 %), బి జె పి 17,061 ఓట్లు (8.76 %) అనే ఫలితాలు నమోదు అయ్యాయి. ఓటు హాజరు సుమారు 48.49%గా నమోదయి ఉంది.

భారాసకు ఈ ఉపఎన్నికలో ఏర్పడిన అతిపెద్ద లోపం కేసీఆర్ సంపూర్ణ మౌనం. పార్టీ స్థాపకుడు ప్రచారానికి దూరంగా ఉండటం కేడర్‌లో ఉత్సాహాన్ని బలహీన పరిచింది. హరీష్ రావు కుటుంబ దుఃఖ కారణంగా కీలక సమయాల్లో రాలేక పోవడం, ఇతర అగ్రనేతలు చురుగ్గా వ్యవహరించక పోవడం పరిస్థితిని మరింత క్లిష్టం చేసింది. నిధుల వినియోగం, అభివృద్ధి పథకాల అమలులో జాప్యం, మున్సిపల్ సేవల పట్ల అసంతృప్తిఇవన్నీ కలసి ప్రజల్లో "భారాస ఇక పాత ఉత్సాహంతో లేదనే" భావనను పెంచాయి. అంతేకాదు పలువురు ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ వైపు చేరిపోవడం, కొందరు నేతలపై ఉన్న విచారణలు, క్రమశిక్షణా లోపాలుఇవన్నీ ఓటర్లకు పార్టీ స్థిరత్వంపై తీవ్రమైన సందేహాన్ని కలిగించాయి. ఈ సంక్షోభంలో పార్టీ అభ్యర్థి కేడర్‌కు కావాల్సిన దిశానిర్దేశం, ఓటర్లకు కావాల్సిన నమ్మకం అందించలేక పోయారు. దీనికి విరుద్ధంగా కాంగ్రెస్ ఈ ఉపఎన్ని కను ప్రతిష్టాత్మకంగా స్వీకరించింది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కేంద్ర నాయకత్వం వరకు ప్రచారంలో నేరుగా పాల్గొనడం, ఎం ఐ ఎం పూర్తి మద్దతుతో మైనారిటీ ఓట్లు ఒకే దిశగా సమీకరించడం కాంగ్రెస్ విజయానికి కీలకమైన బలంగా మారింది. స్థానికంగా ప్రభావం కలిగిన నాయకుడికి టికెట్ ఇవ్వడం, అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా ముస్లింల ఓటింగ్ మూడ్‌ను కచ్చితంగా ఆకర్షించడం, ఇంటింటా ప్రచారం, డిజిటల్ ప్రచారం, బూత్ మైక్రో మేనేజ్‌మెంట్అన్నీ కలిపి ఓటర్లలో కాంగ్రెస్ పట్ల ఒక కొత్త విశ్వాసాన్ని నెలకొల్పాయి. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిత పథకాలురైతు రుణాల మాఫీ, మహిళలకు ఆర్థిక సహాయం, వైద్యరంగ సేవల మెరుగుదల, విద్యుత్ పరిస్థితుల పునరుద్ధరణ, పాఠశాలల శ్రేయస్సుకు చేపట్టిన పథకాలు ఈ ఎన్నికలో ఎక్కువ ప్రాధాన్యం పొందాయి. నగర ప్రాంతాల్లో సేవల మెరుగుదల, రోడ్ల పునరుద్ధరణ, డ్రైనేజ్ అభివృద్ధి వంటి అంశాల్లో ప్రభుత్వం చేపట్టిన చర్యలు కూడా మధ్యం వర్గ ఓటర్లను కాంగ్రెస్ వైపుకు మళ్లించాయి. ఈ ఉపఎన్నికలో ప్రభుత్వంపై ఏర్పడిన ఓటర్ల విశ్వాసం నేరుగా కాంగ్రెస్ ఓట్లలో ప్రతిబింబించింది.

భారతీయ జనతా పార్టీ మాత్రం ఈ ఉపఎన్నికలో అంచనాలకు తగిన విధంగా ప్రాభవం చూపలేక పోయింది. నగరంలో బలమైన ఓటు బ్యాంక్ ఉన్నప్పటికీ, సరైన అభ్యర్థి ఎంపిక, ప్రచార దిశ, స్థానిక సమస్యలపై స్పష్టమైన ప్రత్యామ్నాయ దృక్కోణం లేకపోవడం కారణంగా బి జె పి ఓట్లు స్థిరంగా పెరగలేదు. కేడర్ చైతన్యం ఉన్నప్పటికీ, ఓట్లను మార్పుకు దోహదం చేసేవిధంగా బలమైన రాజకీయ తరంగం సృష్టించలేక పోయింది. ఈ విధంగా ఓటర్ల దృక్కోణంలో ప్రభుత్వ పథకాల అమలే ప్రధాన నిర్ణాయక అంశంగా మారింది. ఎందుకంటే నగర ఓటరు వాగ్దానాల కన్నా సేవల నాణ్యతను, నేతృత్వ సంకల్పాన్ని, పరిపాలనా క్రమశిక్షణను ప్రాధాన్యంగా చూస్తాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో కొన్ని అమలైన తీరు, అభివృద్ధి పనులకు తీసుకున్న వేగవంతమైన చర్యలు ఓటర్లలో "కాంగ్రెస్ పాలనలో మార్పు కనిపిస్తోంది" అనే భావనను పెంచాయి. ఇక భారాస పాలన చివరి దశలో కనిపించిన అచేతనత, మౌలిక సమస్యల పట్ల నిర్లక్ష్యం, నాయకత్వ అస్పష్టత ఓటరులను దూరం చేసింది. ఈ ఎన్నిక ఫలితాలు సంఖ్యల్లో కూడా ఇదే సందేశాన్ని అందిస్తున్నాయికాంగ్రెస్ దాదాపు 51 శాతం ఓట్లు సాధించగా, భారాస 38 శాతం వద్ద నిలిచింది. బిజెపి9శాతం దాటలేక పోయింది. 48శాతం మాత్రమే నమోదైన తక్కువ పోలింగ్‌లో మైనారిటీ ఓట్లు, కాంగ్రెస్ లక్ష్య బద్ధమైన బూత్ మేనేజ్‌మెంట్ నిర్ణయాత్మక ఆధిక్యాన్ని ఇచ్చాయి. తక్కువ పోలింగ్ సాధారణంగా కేడర్ బలమైన పార్టీకి ప్రయోజనం చేకూర్చాలిబీ కాని భారాస కేడర్ నిరుత్సాహంతో ఉండటంతో ఆ ప్రయోజనం పూర్తిగా కాంగ్రెస్‌కు మళ్లి పోయింది.

ఈ ఉపఎన్నిక మూడు ముఖ్యమైన సంకేతాలను ఇస్తుందిఒకటి, నాయకత్వంలో స్పష్టత, ప్రచారంలో చురుకుదనం, కేడర్‌తో అనుసంధానం లేకుండా నగర నియోజక. వర్గాల్లో విజయం సాధ్యం కాదు. రెండోది, మైనారిటీ సమీకరణ నగర రాజకీయాల్లో గణనీయ ప్రభావం చూపిస్తుంది. మూడోది, ప్రజల జీవన ప్రమాణాలను నేరుగా తాకే ప్రభుత్వ పథకాల అమలు ఓటు తీరు నిర్ణయిస్తుంది. జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక ఫలితాలు హైదరాబాద్ నగర రాజకీయాలకు రాబోయే సమీకరణాల్లో కీలక దారిచూపుగా నిలవనున్నాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**

# మహాత్ముని హత్య సంఘటన పూర్వాపరాలు

నాథూరామ్ గాడ్సే వర్ధంతి సందర్భంగా...



నాథూరామ్ గాడ్సే (మే 19, 1910 – నవంబరు 15, 1949) గాంధీని హత్య చేసిన వారిలో ప్రధాన పాత్రధారుడు. గాంధీని హత్య చేసిన వ్యక్తిగా గాడ్సే ప్రపంచ వ్యాప్తంగా చిర పరిచితుడు. ఆయన మహా రాష్ట్రలోని పూనే జిల్లా బారామతి పట్టణంలో జన్మించాడు. ఆయన తల్లి పేరు లక్ష్మి, తండ్రి పేరు వినాయక్ వామన్ రావు గాడ్సే. మొదట్లో గాంధీని అభిమానించేవాడు. తరువాత గాంధేయవాదం నుండి విడిపోయి ఆర్.ఎస్.ఎస్.లో చేరాడు. 1948లో పూనా నుండి ప్రచురించ బడిన హిందు మహాసభ వారి హిందూ రాష్ట్ర అనే వారపత్రికకు సంపాద కుడుగా పనిచేసాడు.గాడ్సే గాంధీని హతమార్చడం వెనక భారత్ – పాకిస్తాన్ విభజన ప్రధానాంశ నేపథ్యం ఉంది. సంబంధిత పూర్వా పరాలను చూస్తే...

స్వాతంత్ర్యానంతరం గాంధీ ప్రయత్నాలు హిందూ – ముస్లిం విద్వేషాలను నివారించడానికి పరిమిత మయ్యాయి. ముస్లిం నాయకుడైన మహమ్మద్ ఆలీ జిన్నాను ప్రధాన మంత్రిగా చేసైనా దేశ విభజనను ఆపాలని గాంధీ భావించారు. ఇది హిందూ – ముస్లింల మధ్య మరింత చిచ్చు రాజేసింది. నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్ లు గాంధీ విధానాన్ని వ్యతిరేకించారు. విభజన జరిగితేనే అల్లర్లు సమసి పోతాయని వారు భావించారు. దేశ విభజనో..అంతర్గత యుద్ధమో తేల్చుకోండని జిన్నా పిలుపు నివ్వడం గాంధీని ఇరకాటంలో పడేసింది. దేశ విభజన ప్రతిపాదన, దానికి వ్యతిరేకంగా చెలరేగిన అల్లర్లు, అవి దారితీసిన ఉద్రిక్తతలు, మత ఘర్షణల ఫలితంగా అనూహ్యమైన రీతిలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. నాటి పాలక వ్యవస్థ పరిస్థితిని అదుపు చేయలేని అసహాయ స్థితిలో పడింది. మొత్తం పోలీసు బలగాలు దేశ పశ్చిమ ప్రాంతానికి పంప బడ్డాయి. తూర్పు ప్రాంతంలో కల్లోలాలను అదుపు చేసే భారం గాంధీ పై పడింది. దేశ విభజనతో ముఖ్యంగా పంజాబు, బెంగాలు లలో పెద్దఎత్తున సంభవించిన వలసల వల్ల మత కలహాలు, మారణ కాండలు ప్రజ్వరి ల్లాయి. 1947లో కాశ్మీరు విషయమై భారత్ – పాకిస్తాన్ యుద్ధం తరువాత ఇంటా, బయటా పరిస్థితి మరింత క్షీణించింది. ముస్లిము లందరినీ పాకిస్తాను పంపాలనీ, కలసి బ్రతకడం అసాధ్యమనీ వాదనలు నాయకుల స్థాయి లోనే వినిపించ సాగాయి. ఈ పరిస్థితి గాంధీకి మింగుడు పడని అంశంగా మారింది. దీనికి తోడు విభజన ఒప్పందం ప్రకారము పాకిస్తానుకు ఇవ్వవలసిని 55 కోట్లు రూపాయలను ఇవ్వడానికి భారత ప్రభుత్వం నిరాకరిం చింది. ఆ డబ్బు భారతదేశంపై పాకిస్తా న్ యుద్ధం చేస్తే యుద్ధా నికి ఉపయోగ పడుతుందనీ సర్దార్ పటేల్ వంటి నాయకుల అభిప్రాయం. కాని అలా కాకుం టే పాకిస్తాన్ మరింత ఆందోళన చెందుతుందనీ, దేశాల మధ్య విరోధాలు ప్రబలి మత విద్వేషాలు సరిహద్దులు దాటుతాయనీ, అంతర్యుద్ధానికి దారితీస్తుందనీ గాంధీజీ అభిప్రాయం.జనవరి 12, 1948 రోజు సాయంత్రం తన రోజువారీ ప్రార్థన సమావేశంలో, మరుసటి రోజు ఉదయం నుండి ఆమరణ ఉపవాసం కూర్చుంటానని గాంధీ ప్రకటించారు.1948 జనవరి 13న మధ్యాహ్నం సుమారు 12 గంటలకు గాంధీజీ రెండు డిమాండ్లతో నిరాహార దీక్షలో కూర్చున్నారు. మొదటి డిమాండ్ పాకిస్తాన్‌కు భారత్ విభజన ఒప్పందంకు సంబంధిం చిన మిగిలిన రూ.55 కోట్లు ఇవ్వాలి. రెండోది దిల్లీలో ముస్లిం లపై జరుగుతున్న దాడులు ఆగాలి. దీనికి ముందు గాంధీ తన రోజువారీ పనులను పూర్తి చేశారు. నెహ్రూ, పటేల్, ఆజాద్‌లతో ఆయన సుదీర్ఘ చర్చలు జరిపారు.

అలా ఆయన ఢిల్లీలో తన జీవితం లో చివరి ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు. ఎవరెంతగా ప్రాధేయపడినా ఆయన తన దీక్ష మానలేదు. చివరకు భారత ప్రభుత్వం దిగివచ్చి పాకిస్తానుకు 55 కోట్ల డబ్బు ఇవ్వడానికి అంగీకరిం చింది. 1948 జనవరి 18న ఒక శాంతి కమిటీ ఏర్పాటైంది. ముస్లింలు దిల్లీలోని తమ ఇళ్లలోకి వెళ్లవచ్చని, హిందు వులు, సిక్కుల ఆక్రమణ నుంచి మసీదులను విడిపిస్తామని, అక్రమ కబ్జాల నుంచి ముస్లింల ప్రాంతాలను విడిపిస్తామని, ఇళ్ల నుంచి భయపడి వెళ్లిపోయిన ముస్లింలు తిరిగి రావడానికి హిందువుల నుంచి ఎలాంటి అభ్యంతరం ఉండదని ఆ కమిటీ మహాత్మా గాంధీకి హామీ ఇచ్చింది. హిందూ, ముస్లిమ్, సిక్కు వర్గాల నాయకులు సఖ్యంగా ఉండటానికి కట్టుబడి ఉన్నామని ఆయనవద్ద ప్రమాణం కూడా చేశారు. జనవరి 18న మధ్యాహ్నం 12.45కు మౌలానా ఆజాద్ ఇచ్చిన నారింజ రసం తాగిన మహాత్మా గాంధీ తన నిరాహార దీక్షను విరమించారు. కాని ఈ వ్యవహారంలో గాంధీ పట్ల మతోన్మాదుల ద్వేషం బలపడింది. మత ప్రాతిపదికన పాకిస్తాన్ ప్రత్యేక దేశం ఏర్పాటుకు గాంధీ వ్యతిరేకిస్తు న్నారని ముస్లింలు భావించగా, ముస్లింల వేధింపులపై ప్రతీకారం తీర్చుకు నేందుకు గాంధీ తమకు అడ్డుపడు తున్నాడని హిందు తీవ్రవాదులు భావిం చారు. ఈ నేపథ్యంలో గాంధీ హత్యకు దారితీసింది హిందు– ముస్లింల మధ్య నెలకొన్న కలహాలే అనే వాదన బలంగా ఉంది.

ఈ క్రమంలోనే నాథూరామ్ గాడ్సే పథకం ప్రకారం 1948 సంవత్సరం జనవరి 30వ తేదీ నాడు బిర్లా మందిర్ ప్రార్థన మందిరం మైదానం లో హత్య చేయడం జరిగిందని స్పష్ట మయింది. నాథూరాం గాడ్సే నారాయణ్ ఆప్టే, గోపాల్ గాడ్సే మరి కొందరు సహాయంతో గాంధీని హత్య చేశాడు. హత్య చేసిన తరువాత పారిపోకుండా ఘటనా స్థలంలోనే పోలీసులకు లొంగి పోయాడు. గాడ్సేని హర్యానాలోని అంబాలా జైలులో 1949 నవంబరు 15న ఉరి తీశారు.

"గాంధీ సమ్మతితో కాంగ్రెస్ లోని అగ్రనేతలు అంతా కలిసి దేశాన్ని చీలికలు – పేలికలుగా మార్చారని, దేశ విభజనకు సమ్మతి తెలిపి పెద్ద కుమారుడు వంటి గాంధీ భారత దేశానికి ద్రోహం చేయడం ద్వారా ఆయన తన ధర్మాన్ని నెరవేర్చడం లో ఘోరంగా విఫలం అయ్యాడని, అన్ని అంశాలు పరిగణన లోకి తీసుకున్న తర్వాతనే నేను తుది నిర్ణయానికి వచ్చానని, అందుకే తానే గాంధీని కాల్చి చంపానని"... గాడ్సే కోర్టులో వివరించాడు. స్వతంత్ర భారత దేశంలో ఉరితీయ బడిన మొదటి వ్యక్తిగా గాంధీని చంపిన నాధురాం వినాయక్ గాడ్సే చరిత్రలో నిలిచి పోయాడు.

**– రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# బిర్సా ముండా: 'ఉల్గులాన్' స్ఫూర్తి – ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక


బిర్సా ముండా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో తరగని ప్రకాశవంతమైన నక్షత్రం. కేవలం 25 సంవత్సరాల స్వల్ప జీవితకాలంలోనే బ్రిటీష్ వలస పాలనకు, దోపిడీకి గురిచేసే భూస్వామ్య వ్యవస్థకు, మిషనరీల జోక్యానికి వ్యతిరేకంగా ఛోటా నాగ్‌పూర్ ప్రాంతపు ఆదివాసీ సమాజాన్ని ఏకతాటిపై నడిపించిన 'ఉల్గులాన్' అంటే మహా తిరుగుబాటుకు నాయకత్వం వహించారు. ఈ ప్రాంత ప్రజలు ఆయన్ని 'బిర్సా భగవాన్' లేదా 'ధర్తీ ఆబా' గా ఆరాధించడం, గౌరవించడం, ఆయన నాయకత్వంలోని ఆధ్యాత్మికత, సామాజిక సంస్కరణల లోతైన ప్రభావాన్ని సమకాలీనంగానే నిరూపించింది.

**బాల్యం, విద్య, తిరుగుబాటు బీజాలు:**

బిర్సా ముండా 1875 నవంబర్ 15న ఉలిహతులో ఒక పేద ముండా కుటుంబంలో జన్మించారు. బాల్యం తీవ్రమైన ఆర్థిక కష్టాలతో కూడుకున్నది.దాంతో చిన్నప్పుడే మేకలను కాస్తూ, కూలీగా పనిచేయాల్సి వచ్చింది. ఇది ఆయనకు తన ప్రజల దయనీయ పరిస్థితిని, పేదరికాన్ని దగ్గరగా చూసే, లోతుగా అర్థం చేసుకునే అవకాశం కల్పించింది. క్రిస్టియన్ మిషనరీ పాఠశాలల్లో విద్యను అభ్యసించిన సమయంలో క్రిస్టియన్ మత బోధనలను, బ్రిటిష్ సంస్కృతిని, పరిపాలనా విధానాలను క్షుణ్ణంగా అర్థం చేసుకున్నారు. అదే సమయంలో మత మార్పిడుల పేరుతో మిషనరీలు గిరిజన సాంప్రదాయాలను, సంస్కృతిని అగౌరవపరచడాన్ని గమనించారు. ఈ అనుభవం వలస పాలనపై, సాంస్కృతిక జోక్యంపై ఒక స్పష్టమైన వ్యతిరేకతకు దారితీసింది. అంతేకాకుండా, అంతకుముందు జరిగిన 'సర్దార్‌ల ఉద్యమం వంటి చారిత్రక తిరుగుబాట్ల చరిత్ర, పోరాట స్ఫూర్తిఆయనపై బలమైన ప్రభావాన్ని చూపింది, అది ఆయన పోరాటానికి పునాదిగా నిలిచింది.

**'బిర్సాయిత్' – ఆధ్యాత్మిక పునరుజ్జీవం:**

20 సంవత్సరాల వయస్సు వచ్చేసరికి బిర్సా ఒక నాయకుడిగా రూపుదిద్దుకున్నారు. కేవలం రాజకీయ తిరుగుబాటునే కాక, అంతర్గత సామాజిక సంస్కరణను కూడా లక్ష్యంగా చేసుకున్నారు. 'బిర్సాయిత్' అనే కొత్త విశ్వాసాన్ని స్థాపించారు. ఈ సంస్కరణోద్యమం గిరిజన సమాజాన్ని బలహీనపరిచే మూఢనమ్మకాలు,మద్యపానం, జంతుబలులు వంటి దురాచారాలను ఖండించింది. 'బిర్సాయిత్' ఏకేశ్వరోపాసన, పరిశుభ్రత, దైవారాధన, ప్రకృతితో సామరస్యంగా జీవించడం వంటి అంశాలను బోధించింది. బిర్సా ముండాను అక్కడ ప్రజలు 'బిర్సా భగవాన్'గా ప్రజలు పూజించారు. ఆ సమయంలో, వలస పాలకుల ఆధునిక శక్తిని ఎదుర్కోవడానికి ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని, అజేయ భావనను నింపడానికి ఈ ఆధ్యాత్మిక



చైతన్యం ఒక శక్తివంతమైన సాధనంగా పనిచేసింది. ఈ ఆధ్యాత్మిక పునరుజ్జీవం కారణంగా, ముండాలతో పాటు ఒరాన్‌లు, ఖారియాలు వంటి అనేక ఇతర గిరిజన తెగలు ఆయన నాయకత్వాన్నిగుర్తించి అంగీకరించి, ఉల్గులాన్ కోసం ఏకమయ్యారు. ఈ సంఘటిత శక్తియే బ్రిటీష్ పాలనపై తీవ్రమైన ప్రభావం చూపింది.

**ఉల్గులాన్ – పోరాట కేంద్రం:**

బిర్సా ముండా తిరుగుబాటుకు ప్రధాన కారణం బ్రిటీష్ వారు ప్రవేశపెట్టిన భూమి విధానాలు. వలసవాదులు 'ఖుంట్‌కట్టీ' అంటే ముండా తెగ సామూహిక భూ యాజమాన్య వ్యవస్థ హక్కులను రద్దుచేసి, అడవి భూములను బయటి వ్యక్తులు, జమీందారులు, వడ్డీ వ్యాపారులుకు అప్పగించారు. ఈ విధానం ముండా తెగ ప్రజలను వారి స్వంత భూమిలో 'బెగార్' అంటే బానిసత్వం లాంటి బలవంతపు పనిచేయమని ఒత్తిడి చేసింది. దీనికి అడవి ఉత్పత్తులపై ఆంక్షలు, అధిక పన్నులు కూడా తోడయ్యాయి.బిర్సాతన ప్రజల "నీరు, అడవి, భూమి" హక్కుల కోసం పోరాడారు. 1899లో ప్రారంభమైన తిరుగుబాటు, దట్టమైన అడవి ప్రాంతాలలో వేగంగా వ్యాపిం చింది.వేలాది మంది గిరిజనులు సాంప్రదాయ ఆయుధాలైన విల్లంబులు, గొడ్డళ్లు తో బ్రిటీష్ సైన్యాన్ని, వారి స్థానిక సహకారులను ధైర్యంగా ఎదుర్కొన్నారు. డుంబరీ కొండ వద్ద జరిగిన చివరి ఘర్షణ, గిరిజన ప్రతిఘటన పరాకాష్టను సూచిస్తుంది, ఇక్కడ అనేక మంది తిరుగుబాటుదారులు ప్రాణాలు కోల్పోయారు.

**బిర్సా మరణం – చట్టపరమైన వారసత్వం:**

బిర్సా ముండా పోరాటం బ్రిటీష్ వారికి పెద్ద సవాలుగా మారింది. ఎట్టకేలకు 1900 ఫిబ్రవరి3న,బిర్సాను దట్టమైన అడవుల్లో అరెస్టు చేసి రాంచీ జైలుకు తరలించారు. విచారణ జరుగుతుండగానేఅదే సంవత్సరం జూన్ 9న ఆయన కేవలం 25 ఏళ్ల వయసులో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించారు. ఆయన మరణంపై నేటికీ పలు అనుమానాలు, వివాదాలు ఉన్నాయి. బిర్సా మరణించినప్పటికీ, ఆయన త్యాగంవృథా కాలేదు. ఉల్గులాన్ బ్రిటీష ప్రభుత్వాన్ని కదిలించింది, ఈ ప్రాంతంలో కొనసాగుతున్న అశాంతిని గుర్తించేలా చేసింది.ఫలితంగా, ప్రభుత్వం1908లో చారిత్రక ఛోటానాగ్‌పూర్ కౌలుచట్టంను తీసుకు రావడానికి దారితీసింది.ఈచట్టం గిరిజన భూములను గిరిజనేతరులకు బదిలీ చేయడాన్ని నిషేధించింది.ఆదివాసీల భూహక్కులను పరిరక్షించడంలో ఒకచారిత్రక మైలురాయిగా నిలిచింది.

**ఆధునిక భారతదేశంలో బిర్సా ముండా వారసత్వం**

బిర్సా ముండా కేవలం చరిత్ర పుస్తకాలకు పరిమితం కాలేదు. ఆయన నిరంతరం సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం, సాంస్కృతిక అస్తిత్వం కోసం జరిగే పోరాటాలకు నిత్య స్ఫూర్తి. ఆయన భారతదేశపు అత్యున్నత గిరిజన నాయకులలో ఒకరుగా, వలసవాదంపై తిరుగుబాటుకు, అడవి, భూమిపై గిరిజనుల హక్కుల కోసం చేసిన పోరాటానికి ప్రతీకగా నిలిచారు. ?బిర్సా ముండా జీవితం వలసవాద దోపిడీకి వ్యతిరేకంగా పోరాడటమే కాక, సాంస్కృతిక అస్తిత్వాన్ని, ప్రకృతితో సహజీవనాన్ని పునరుద్ధరించాలని ఆకాంక్షించిన ఒక గొప్ప నాయకుడి కథ. ఆయన చూపిన దారి, సమాజంలోని అణగారిన వర్గాలకు న్యాయం జరిగే వరకు నిరంతర స్ఫూర్తిని అందిస్తూనే ఉంటుంది.



**జనక మోహన రావు**
**దుంగ**
**8247045230**

## కాంగ్రెస్ ప్రజాపాలనకు ప్రజల తీర్పు.. జూబ్లీహిల్స్ గెలుపు

ఉపఎన్నికల ప్రక్రియ మొదలైన నాటి నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటూ, అభివృద్ధి సమీక్షలు చేస్తూనే, మరోవైపు కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను పోరుకు సమాయత్తపరిచి, నవీన్ యాదవ్ గెలుపుకు బాటలు వేశారని బండి సుధాకర్ గౌడ్ పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ. అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా దూసుకెళుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల మద్దతు నేడు జూబ్లీహిల్స్ లో వెల్లడైందన్నారు. గత పదేళ్లలో జూబ్లీహిల్స్ ప్రజలకు ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదనీ, అందుకే ఆ పార్టీ నాయకులకు ప్రజలు తాజా తీర్పుతో కర్రుకాల్చి వాతపెట్టారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రెండు ఉప ఎన్నికలు కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో వచ్చాయని, ఈ రెండింటిలోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంలో రేవంత్ రెడ్డి వ్యూహాలు ఫలించాయని బండి సుధాకర్ గౌడ్ అన్నారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పీసీసీ కార్యవర్గం అంతటినీ సమన్వయపరిచి, విజయం సాధించడంలో సీఎం రేవంత్ రెడ్డి సఫలీకృతులయ్యారన్నారు. రాష్ట్రంలో ఇకపై ఏ ఎన్నిక జరిగినా కాంగ్రెస్ పార్టీదే విజయమని బండి సుధాకర్ గౌడ్ పునరుద్ఘాటించారు.

## మిర్యాలగూడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు



దాడుల సమయంలో రికార్డులు, దస్తావేజులు స్వాధీన పరుచుకున్నామన్నారు. తనిఖీల సమయంలో కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ తో పాటు ఆరుగురు సిబ్బంది ఉన్నారని వీరితో పాటు ఆరుగురు డాక్యుమెంట్ రైటర్లు మరో ఆరుగురు వారి అసిస్టెంట్లు ఉన్నారని చెప్పారు. కార్యాలయంలో ఓ మహిళ అనధికారికంగా విధులు నిర్వహిస్తుందని ఆమెకు ప్రతిరోజు రూ.500 చొప్పున అనధికారికంగా చెల్లిస్తున్నట్లు విచారణలో తేలినట్లు తెలిపారు. కార్యాలయంలో అనధికారికంగా ఉన్న, ఆధారాలు లేని 63,160 నగదును సీజ్ చేశామని తెలిపారు. రిజిస్ట్రేషన్ అయిన 19 దస్తావేజులు క్లయింట్ కు ఇవ్వకపోవడంతో కార్యాలయంలోనే ఉన్నాయన్నారు. కార్యాలయంలో నాలుగు సీసీ కెమెరాలు ఉంటే కేవలం ఒకటే సీసీ కెమెరా పనిచేస్తుందని, మిగిలిన మూడు సీసీ కెమెరాలు కావాలని ఉద్దేశపూర్వకంగానే డిస్కనెక్ట్ చేశారన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోదాలు చేపట్టామని, నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ సిఐలు వెంకటరావు, కిషన్ అధికారులు పాల్గొన్నారు.



## మేడారం జాతకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**హనుమకొండ, నినాదం:**

తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిచెందిన మేడారం జాతరకు భక్తులందరూ సమ్మక్క`సారలమ్మ దేవతలను దర్శించుకుని మొక్కులను సమర్పించుకునేందుకు ఆర్టీసీ వరంగల్ రీజియన్ నుంచి స్పెషల్ బస్సులను నడిపిస్తున్నట్లు రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ మేడారం జాతర సందర్భంగా వరంగల్ రీజియన్ భక్తుల సౌకర్యార్థం హనుమకొండ నుంచి మేడారంకు ప్రత్యేక బస్సులు ఈనెల 16ఆదివారం నుంచి నడపడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి భక్తుల రద్దీకనుగుణంగా మేడారంకు బస్సులు నడపబడుతుందని, మేడారం ప్రత్యేక బస్సుల ఆపరేషన్ నిర్వహణకు హనుమకొండ బస్టేషన్‌లో ఆర్టీసీ అధికారులు 24 గంటలు ప్రయాణికుల సేవలకు అందుబాటులో ఉంటారని, అన్ని ఎక్స్?ప్రెస్, పల్లెవెలుగు బస్సులలో మహిళలకు, ఆడపిల్లలకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందన్నారు. ఉచిత ప్రయాణానికి అనుమతించబడుతుందని కావున మేడారం జాతరకు వెళ్లే భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని సురక్షితంగా వారి మొక్కలను తీర్చుకోగలరని కోరారు.

## 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని పలు అంశాల మీద చర్చించారు. సమీక్షలో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహించుకుంటున్నాం. డిసెంబర్ 8న ప్రజా ప్రభుత్వ రెండో వార్షికోత్సవం వైభవంగా నిర్వహించాలి. డిసెంబర్ 9 2047 పాలసీ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకోబోతున్నాం. తెలంగాణ భవిష్యత్ కు రోడ్ మ్యాప్ రూపొందించుకోబోతున్నాం. పాలసీ ఆధారంగానే భవిష్యత్ నిర్ణయాలను తీసుకునేందుకు వీలుంటుంది. పాలసీ డాక్యుమెంట్‌తో పెట్టుబడిదారులకు ఒక స్పష్టత వస్తుంది. శాఖల వారీగా పాలసీలకు సంబంధించి సమ్మిట్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ నెలాఖరులోగా శాఖల వారీగా పాలసీ డాక్యుమెంట్ సిద్ధం చేయాలి. ఈ గ్లోబల్ సమ్మిట్ కు వివిధ దేశాల ప్రతినిధులను ఆహ్వానించండి. వివిధ దేశాల ప్రతినిధులు వస్తున్న నేపథ్యంలో సెక్యూరిటీ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జయభేరి

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ గోపినాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో చివరకు అధికార కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కంటోన్మెంట్ మాదిరిగానే జూబ్లీహిల్స్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. ఈ గెలుపు రేవంత్‌రెడ్డి సర్కార్‌కు, కాంగ్రెస్ శ్రేణులకు ఎంతో ఉత్సాహానిచ్చింది. నవీన్ యాదవ్ విజయాన్ని ఈసీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. భారత రాష్ట్ర సమితి, భాజపా అభ్యర్థులకు 2023 ఎన్నికల కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది.వ్యూహాత్మకంగా వ్యవహరించిన సీఎం రేవంత్ కాంగ్రెస్ విజయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. మైనార్టీల్లో మరింత పట్టుకోసం పోలింగ్‌కు కొద్దిరోజుల ముందే అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టారు. డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించి సమన్వయం చేశారు. క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి శ్రేణుల్లో జోష్ నింపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేలా సీఎం చర్యలు చేపట్టారు. ఇకపోతే నవీన్ యాదవ్ 2009లో యూసుఫ్‌గూడ డివిజన్ ఎంఐఎం పార్టీ నుంచి కార్పొరేటర్‌గా నిలిచి తెదేపా అభ్యర్థి మురళీగౌడ్ చేతిలో ఓటమిపాలయ్యారు. 2014లో ఎంఐఎం తరఫున జూబ్లీహిల్స్ నియోజకవర్గం పోటీ చేసి 41,656 ఓట్లు(25.19శాతం ) సాధించి రెండో స్థానంలో నిలిచారు. 2015లో ఎంఐఎం అభ్యర్థిగా రహ్మత్‌నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్ పోటీచేసి ఓడిపోయారు. 2018లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 18,817 ఓట్లు సాధించారు. 2023 నవంబరు 15న అప్పటి పీసీసీ అధ్యక్షుడైన రేవంత్‌రెడ్డి సమక్షంలో నవీన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

### ఫలించిన సీఎం రేవంత్ వ్యూహం

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహం ఫలించింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు దిశగా వేసిన ప్రణాళికలు ఫలించాయి. అయితే ఈ ఎన్నికలకు సంబంధించి చివరి వారం వరకు కాంగ్రెస్ నేతల్లో నమ్మకం కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో రంగంలోకి దిగిన ముఖ్యమంత్రి రేవంత్ చివరి వరకు సూచనలు చేస్తూ ఏం చేయాలో దిశానిర్దేశం చేయడంతో పాటు.. స్వయంగా ప్రచారం చేయడం హస్తం నేతల్లో జోష్‌ను నింపింది. పోల్ మేనేజ్‌మెంట్‌పై బూత్ ఏజెంట్లకు, బూత్ ఇంచార్జీలకు సీఎం సందేశం ఇచ్చారు. అధికారం చేపట్టిన తరవాత సిఎం రేవంత్‌కు ఇది రెండో విజయమని చెప్పాలి. తొలుత కంటోన్మెంట్ దక్కించుకున్న కాంగ్రెస్ ఇప్పుడు జూబ్లీహిల్స్ కైవసం చేసుకుంది. దీంతో జంటనగరాల్లో కాంగ్రెస్ ఖాతాలో రెండు సీట్లు పడ్డాయి. ప్రధానంగా మంత్రులు, ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించి పోల్‌మేనేజ్‌మెంట్‌లో టాప్ లేపారు. మొత్తానికి తనపై ఇన్ని రోజులుగా వస్తున్న విమర్శలకు రేవంత్ గెలుపుతో సమాధానం చెప్పారు. జూబ్లీహిల్స్ గెలుపుతో ముఖ్యమంత్రి మరింత సమర్థ నేతగా నిలవనున్నారు. ఇకపై సీఎం రేవంత్ గేరు మార్చి స్పీడ్ పెంచనున్నారు. మరోవైపు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో మొదట పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కనపబరచగా.. ఆ తరువాత ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మెజార్టీతో దూసుకెళ్లారు. రౌండ్ రౌండ్‌కు కాంగ్రెస్ లీడ్ పెరుగుతూ వస్తోంది. మొదటి రౌండ్` 47, రొండవ రౌండ్‌లో 2995, మూడవ రౌండ్‌లో 2843, నాల్గవ రౌండ్‌లో 3547 ఓట్లు ఇలా ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యంలో ఉన్నారు. చివరకు ఏడో రౌండ్ ముగిసిన తర్వాత 19 వేలకు ఓట్లకు పైగా స్పష్టమైన ఆధిక్యంతో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంది.ఇక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు దాదాపు ఖాయమవడంతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. టపాసులు పేలుస్తూ, డ్యాన్స్ చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. జూబ్లీహిల్స్ క్లబ్ నుంచి ఉప ఎన్నికల ఫలితాలను మంత్రులు పొన్నం ప్రభాకర్,వివేక్ వెంకట్ స్వామి, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు,కార్పొరేషన్ చైర్మన్‌లు, ఇతర ముఖ్య నేతలు సమీక్షించారు. ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ వస్తుండడంతో మంత్రులు , ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేసారు. అయితే.. ఈ ఎన్నికకు సంబంధించి మంత్రులకు పలు డివిజన్ బాధ్యతలను సిఎం రేవంత్ అప్పగించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రహమత్ నగర్‌లో పూర్తి మెజార్టీ తెచ్చిపెట్టారు. రహమత్ నగర్ లో పొంగులేటి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకుని గ్రౌండ్ ఖాళీ చేశారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరిలకు వెంగల్‌రావు నగగర్ బాధ్యతలు అప్పగించారు. ఇందులోనూ కాంగ్రెస్‌కి అత్యధిక ఓట్లు సాధించాయి. కమ్మ సామాజిక వర్గం ఏకతాటి మీదకు తేవడంలో తుమ్మల కీలక పాత్ర పోషించారు. షేక్‌పేటలో మంత్రులు కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామి అంతంత పెర్ఫార్మెన్స్ చూపించారు. మంత్రి దామోదర రాజనర్సింహ ఎర్రగడ్డలో మెజార్టీ చూపారు.యూసఫ్‌గూడలో మంత్రి ఉత్తమ్‌కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ లీడ్ చేశారు. ఎర్రగడ్డలో



మైనార్టీల మత పెద్దలతో మీటింగులు.. అపార్ట్ మెంట్ వాసుల మీటింగులు కొనసాగాయి.

# ఈ విజయంతో మా బాధ్యత మరింత పెరిగింది



**హైదరాబాద్,నవంబర్14(నినాదం):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి వెల్లడిరచారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించి.. అభినందనలు తెలిపారు. ఎన్ని ఓటములు వచ్చినా .. కాంగ్రెస్ పార్టీ ప్రజల మధ్య మనుగడ సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే ప్రజాసమస్యలు పరిష్కరించడం, ప్రతిపక్షంలో ఉంటే ప్రజల సమస్యలపై పోరాడడం కాంగ్రెస్ విధానమని అన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత హైదరాబాద్ ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకం పెరుగుతోందని అన్నారు. అందుకు జూబ్లీహిల్స్‌లో విజయం నిదర్శనమని, విజయం అందించిన ప్రజలకు ఈ సందర్భంగా సీఎం ధన్యవాదాలు తెలిపారు. నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు సరైన ఫలితాలు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39శాతం ఓట్లు వచ్చాయి. 6 నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాకు ఓట్లశాతం 42కు పెరిగింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు 51శాతం ఓట్లను ప్రజలు ఇచ్చారు. సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారు. గెలుపోటములకు కాంగ్రెస్ పొంగిపోదు, కుంగిపోదు. ప్రజల తరఫున నిలబడటం, పోరాడటమే కాంగ్రెస్ కర్తవ్యం అని అన్నారు. రాష్ట్ర ఆదాయంలో 65శాతం వరకు హైదరాబాద్ నుంచే వస్తోంది. నగరానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా మరింత అభివృద్ధి చేస్తాం. హైదరాబాద్‌ను సమస్యల రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కేంద్రం నుంచి నిధులు రాకుండా కిషన్‌రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారు. మెట్రో, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు అనుమతులను అడ్డుకుంటున్నారని మరోమారు ఆరోపించారు. కిషన్‌రెడ్డి ఎంపీ నియోజకవర్గంలోనే భాజపాకు బాగా ఓట్లు తగ్గాయి. భాజపా ఓట్లు 65వేల నుంచి 17 వేలకు ఎందుకు తగ్గాయో కిషన్‌రెడ్డి ఆలోచించాలి. ఆయన వ్యవహార శైలిని ప్రజలు గమనించారు. భూ కంపానికి ముందు వచ్చే ప్రకంపనగా జూబ్లీహిల్స్ ఫలితాన్ని చూడాలన్నారు. తీరు మారకుంటే భూకంపం వంటి ఫలితాలు భాజపాకి వస్తాయని హెచ్చరించారు. రాజకీయాలు మాని.. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చే బాధ్యత కేంద్రమంత్రులు, భాజపా ఎంపీలపై ఉంది. అసూయ తగ్గించుకోవాలని ప్రతిపక్ష నేతకు సూచిస్తున్నా. అధికారం పోయినా.. కేటీఆర్‌లో అహంకారం, అసూయ పోలేదు. పదవులు ఎవరికీ శాశ్వతం కావు. కేటీఆర్ తన అహంకారాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. మనం ఇంకా చాలా ఏళ్లు రాజకీయాలు చేయాల్సి ఉంది. ఫేక్ న్యూస్ రాయించి.. ఫేక్ సర్వేలు చేయించుకొని భ్రమలో బతకొద్దని కెటిఆర్‌కు సూచించారు. భారత రాష్ట్ర సమితి ఓడిపోతుంది.. భాజపాకు డిపాజిట్ రాదని ముందే చెప్పానని ఫలితం అలాగే వచ్చిందన్నారు. అయితే కొందరు మీడియా వారు అత్యుత్సాహంతో బిఆర్ఎస్ గెలవబోతోందని ప్రచారం చేశారని, అది వారి విజ్ఞతకే వదిలివేస్తున్నానని అన్నారు. జూబ్లీహిల్స్‌లో మాకు మద్దతు ఇచ్చిన ఎంఐఎంకు ధన్యవాదాలని, అసదుద్దీన్ ఒవైసీ బ్రదర్స్‌కు కాంగ్రెస్ కార్యకర్తల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.. ఆయా రాష్ట్రాల పరిస్థితులను బట్టి పొత్తులు, మద్దతు ఉంటుంది. బిహార్ ఫలితాలను ఇంకా నేను సమీక్షించలేదని, దానిపై తరవాత స్పందిస్తానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఈనెల 17న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. కేసీఆర్ ప్రస్తుతం క్రియాశీల రాజకీయాల్లో లేరు, ఆయన ఆరోగ్యం కూడా అంతగా సహకరించడం లేదు. కేసీఆర్ గురించి ఇప్పుడు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలిస్తుంది.. మార్పు చేసి చూపిస్తాం అని సీఎం రేవంత్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో పోలైన ఓట్లలో దాదాపు 51 శాతం కాంగ్రెస్‌కి, 38 శాతం ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు, 8 శాతం బీజేపీకి వచ్చాయన్నారు. దీని ద్వారా గత రెండేళ్ల తమ పాలనను ప్రజలు పరిశీలిస్తున్నట్లు స్పష్టమైందన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలుపుతో తమ బాధ్యత పెంచిందన్నారు. ప్రజల మన పనితీరును గమనించి తీర్పు ఇచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో అనేక సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. అయితే తమపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎవరి పాత్ర వారు పోషిద్దామని ప్రతిపక్షాలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. హైడ్రా, ఈగల్ వంటివి ప్రజల కోసం తీసుకు వచ్చామన్నారు. కానీ వాటిపైనే ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఈ విష ప్రచారం ఆపాలంటూ బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి బీఆర్ఎస్ అడ్డు తగులుతోందన్నారు. జూబ్లీహిల్స్‌లో తమ గెలుపు రెండేళ్ల పాలనకు ప్రతిఫలమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇప్పటికైనా అర్థం చేసుకుని సహకరించాలంటూ బీఆర్ఎస్, బీజేపీలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఎవరి పాత్ర ఏంటో, ఎవరి బాధ్యత ఏమిటో ప్రజలు స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అనుచిత భాషతో అబద్ధాలను బీఆర్ఎస్ ప్రచారం చేసిందని తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌లను నియంత్రించడానికి ఈగల్ ఫోర్స్ తీసుకు వచ్చామని వివరించారు. కబ్జాలను అడ్డుకోవడానికి హైడ్రా తీసుకువచ్చామన్నారు. అయితే నగరాభివృద్ధికి బీఆర్ఎస్ సహకరించకపోగా అడ్డుపడుతోందన్నారు. తాము ఎన్నికలప్పుడే రాజకీయ విమర్శలు చేస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సచివాలయానికి రండిరటూ ఆహ్వానించారు. కేంద్రంలో పెండిరగ్ ఉన్న రాష్ట్ర అంశాలపై చర్చిద్దామంటూ కిషన్ రెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్రంలో పెండిరగ్‌లో ఉన్న ప్రాజెక్ట్ వివరాలపై ఉన్నతాధికారులతో సమీక్షించి.. నివేదిక సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు సీఎం రేవంత్ ఈ సందర్భంగా ఆదేశించారు. మీడియా సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులకు గట్టి హెచ్చరిక

**డిల్లీ బాంబర్ ఉమర్ ఇల్లు పేల్చివేత**

**శ్రీనగర్, నినాదం:**

దిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడుకు కారణమైన ముష్కరుడు డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని భద్రతా బలగాలు పేల్చివేశాయి. దేశద్రోహానికి పాల్పడ్డ ఈ దుండగుడి ఇంటిని పేల్చేయడం ద్వారా గట్టి సమాధానం ఇవ్వాలని, గట్టి సందేశం ఇవ్వాలని నిర్ణయించారు. ఢల్లీ పేలుడు ఘటన దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎర్రకోట వద్ద పేలుడు చోటుచేసుకున్న కారును నడిపిన ప్రధాన నిందితుడు డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని భద్రతా దళాలు పేల్చివేశాయి. జమ్మూకశ్మీర్ పుల్వామాలోని అతడి ఇంటి వద్ద గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ కూల్చివేత పక్రియను చేపట్టినట్లు అధికారిక వర్గాలు వెల్లడిరచాయి. దిల్లీ పేలుడుపై కొనసాగుతోన్న దర్యాప్తులో భాగంగా ఉమర్ ఇంటిని ధ్వంసం చేసినట్లు తెలిపాయి. సోమవారం ఎర్రకోట వద్ద జరిగిన పేలుడులో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. హ్యుందాయ్ ఐ20 కారు కారణంగానే ఈ పేలుడు జరిగిందని అధికారులు గుర్తించారు. పలు సీసీటీవీ దృశ్యాల ఆధారంగా దీన్ని డాక్టర్ ఉమర్ నబీ నడిపినట్లు కనుగొన్నారు. కారులో దొరికిన ఆనవాళ్లను అతడి కుటుంబసభ్యుల డీఎన్ఏతో పరీక్షించగా.. కారు నడిపింది ఉమరే అని తేల్చారు. ఈ పేలుడులో అతడు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు నిర్ధరించారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను అధికారులు ఛేదిస్తున్న క్రమంలో ఈ పేలుడు ఘటన చోటుచేసుకుంది. నిందితుడు ఉమర్‌కు ఈ మాడ్యూల్‌తో సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఉగ్ర నెట్‌వర్క్ వెనుక ఎవరున్నారనే దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## నియోజకవర్గం ప్రజల వెన్నంటే ఉంటా

**విజయం అందించిన ప్రజలకు నవీన్ కృతజ్ఞతలు**

హైదరాబాద్, నినాదం: నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల నమ్మకాన్ని వమ్ము చేయనని జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నవీన్ యాదవ్ శుక్రవారం యూసుఫ్‌గూడలో విలేకర్లతో మాట్లాడుతూ.. అధిక బడ్జెట్ తీసుకువచ్చి.. జూబ్లీహిల్స్‌ను మరింత అభివృద్ధి చేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. భారీ మెజార్టీతో తనను జూబ్లీహిల్స్ ప్రజలు గెలిపించారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలుపించినందుకు ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనం చేస్తున్నట్లు చెప్పారు. ఎంతో కష్టపడి జూబ్లీహిల్స్ కార్యకర్తలు తనను గెలిపించుకున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తన ఎజెండా అని పేర్కొన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ పార్టీ గెలిచిన సమయంలో కక్ష పూరిత రాజకీయాలు చేశారని గుర్తు చేశారు. కానీ తాను అలాంటి రాజకీయాలు చెయ్యనన్నారు. అందరితో కలుపుకొని వెళ్లి.. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. మన ప్రాంత సమస్యలు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. తనను, తన కుటుంబం వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తూ ఓట్లు అడిగారని.. అందుకు జూబ్లీహిల్స్ ప్రజలు గట్టిగా సమాధానం ఇచ్చారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై బీఆర్ఎస్ చేసిన ఆరోపణలను ఈ సందర్భంగా ఆయన ఖండిరచారు. రిగ్గింగ్, దౌర్జన్యం అనేవి తప్పుడు మాటలని నవీన్ యాదవ్ వ్యాఖ్యానించారు. మరోవైపు.. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంపై బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత మండిపడ్డారు.

## నేడు బీహార్..రేపు బెంగాల్

తెలంగాణలో హిందూ సమాజం ఒక్కటి కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఇక తెలంగాణ లో బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష నేత ఎవరు అంటూ సందేహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రధాన ప్రతిపక్ష నేత ఎలా అవుతారంటూ కేసీఆర్‌ను పరోక్షంగా విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ రాకపోయినా వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఖచ్చితంగా గెలుస్తుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. ఎన్డీయేకు బిహార్ ప్రజలు పట్టం కట్టారని టీ బీజేపీ చీఫ్ రామచందర్ రావు తెలిపారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానానికి మాత్రమే పరిమితం అయ్యిందని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎంఐఎం మద్దతుతోనే కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అప్రమత్తం కావాలని సూచించారు. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిందన్నారు. హుజూరాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని గుర్తు చేశారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి బీజేపీ రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజావంచన పాలనపై పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల ఓట్లు చోరీ చేస్తుందని మండిపడ్డారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలంటూ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ఆయన హితవు పలికారు.

## స్పీకర్ సమక్షంలో ఎమ్మెల్యేల విచారణ

మరో ఇద్దరు ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, డాక్టర్ సంజయ్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం విచారించనున్నారు. తెల్లం వెంకట్రావుకు పిటిషనర్‌గా ఎమ్మెల్యే కేపీ వివేక్ ఉన్నారు. అలాగే ఎమ్మెల్యే సంజయ్‌కి పిటిషనర్‌గా ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఉన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలను పిటిషనర్ తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామిన్ చేయనున్నారు. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ శుక్రవారం అంటే.. నవంబర్ 14వ తేదీన ప్రారంభమైంది. ఇది రేపు సైతం కొనసాగుతుంది. ఈ విచారణ స్పీకర్ సమక్షంలో జరుగుతోంది. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిపై జగదీష్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై కల్వకుంట్ల సంజయ్ అనర్హత పిటిషన్లు దాఖలు చేసిన విషయం విదితమే. గతంలో పిటిషనర్లుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తయిన అనంతరం ఈ విచారణ వాయిదా పడిరది. వాస్తవానికి నవంబర్ 12, 13 తేదీల్లో ప్రతివాదులుగా ఉన్న పోచారం, అరికెపూడిని పిటిషనర్ల తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేయాల్సి ఉంది. కానీ స్పీకర్ ముందుగా నిర్ణయించిన కార్యక్రమాల కారణంగా ఈ విచారణ వాయిదా పడిరది. దీంతో తిరిగి నవంబర్ 14,15 తేదీల్లో విచారణ చేపట్టాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఆవరణలో సందర్శకులు, మీడియాపై ఆంక్షలు విధించారు. ఇక ఇద్దరు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై దాఖలైన అనర్హత పిటిషన్లకు సంబంధించిన ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

# కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



కాప్రా, నవంబర్14 (నినాదం) : కాప్రా మండల కార్యాలయంలో కాప్రా మండలానికి చెందిన 95 మందికి కల్యాణ లక్ష్మి మరియు షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా జరగాలి అని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయల పాటు తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ విజయంపై సంబురాలు



వికారాబాద్, నవంబర్ 14(నినాదం ): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించడంతో శుక్రవారం జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. టపాసులు కాల్చి, మిఠాయి పంచుకున్నారు. కేరింతలు కొడుతూ విజయోత్సవాన్ని ఆస్వాదించారు. ఇది ముమ్మాటికి ప్రజపాలన విజయమేమని ఇక స్థానిక ఎన్నికలే తరువాయని కాంగ్రెస్ పార్టీ విజయకేతనం తథ్యమని అన్నారు. ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్ పార్టీదేనని చెప్పారు.

# పర్మన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం పంపిణి



చేవెళ్ల నవంబర్ 14 (నినాదం): బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని చేవెళ్ల మండల పరిధి రామన్నగూడ గ్రామ నివాసి పరమన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దోళ్ల దయాకర్ ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్అందజేశారు.అనంతరం స్కూల్ పెయింటింగ్ కోరకు, పెద్దోళ్ళ గోపాల్ 11,000 లు, పెద్దోళ్ళ సుదర్శన్ 11000 లు, పెద్దోళ్ళ ప్రభాకర్ 10000 లు, మంగళ యాదగిరి స్వామి 10000 ల రూపాయలను స్కూల్ అభివృద్ధి కోసం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగళ యాదగిరి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, గ్రామ ఉపసర్పంచ్ సుదర్శన్, కనకమామిడి తిరుపతిరెడ్డి గురుస్వామి,సుబుద్ధి గురు స్వామి,గాంధీ గురు స్వామి, సురేందర్ రెడ్డి కృష్ణ మహేందర్ రెడ్డి స్వాములు,దామోదర్ శ్రీకాంత్ శ్రీశైలం, పెద్దోళ్ల మల్లయ్య బంటు యాదగిరి, పెద్దల్ల గోపాల్ గ్రామ పెద్దలు గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యువతి అదృశ్యం



మహేశ్వరం, నవంబర్ 14 (నినాదం) ఫ యువతి అదృశ్య మైన సంఘటన పహడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ లక్ష్మయ్య తెలి పిన వివరాల ప్రకారం.. జార?ండ్ రాష్ట్రానికి చెందిన బీర్బల్ కుటుంబం ఉపాధి నిమిత్తం రెండేళ్ల క్రితం జలపల్లి శ్రీరాం కాలనీకి వలస వచ్చింది. అతని కుమార్తె ఖుషి కుమారీ(21), స్థానికంగా ఓ కంపెనీలో పని చేస్తుండేది. యథాప్రకారం.. ఈ నెల 12న విధులకు వెళ్లిన ఆమె.. తిరిగి ఇంటికి రాలేదు. యువతి కోసం వెతికినా ఆచూకీ లభించలేదు. రితీష్ అనే యువకుడిపై అనుమానం వ్యక్తం చేస్తూ.. యువతి తల్లి ఉషాదేవి బుధవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. వివరాలు తెలిసిన వారు ఠాణా లేదా... 87126 62367 నంబరు సమాచారం ఇవ్వాలని కోరారు.

# అనంతగిరి గిరి ప్రదక్షిణ



వికారాబాద్, నవంబర్ 14(నినాదం): విశ్వ మానవ కళ్యాణం కోసం శ్రీశ్రీ బాల మార్తాండ మహారాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం అనంతగిరి గిరి ప్రదక్షణ ప్రారంభమైయింది. అధ్యాత్మిక వాదులు, భక్తులు గిరి ప్రదక్షణ లో పాల్గొని భక్తిని చాటుకున్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. అనంతరం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ మంజుల రమేష్, మాజీ కౌన్సిలర్ శ్రీదేవి సదానంద్ రెడ్డి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోరాహిస్తున్న ఆన్ లైన్ సేవలు.. నిలిచిపోతున్న రిజిస్ట్రేషన్లు



వికారాబాద్, నవంబర్ 14(నినాదం): జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం తహసీల్దార్ కార్యాలయంలో గత కొన్ని రోజులుగా ఆన్ లైన్ సేవలు మోరాహిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనారిటీ జిల్లా నాయకుడు అయూబ్ అన్సారీ శుక్రవారం తెలిపారు. సూదుర ప్రాంతాలనుండి రిజిస్ట్రేషన్ల కోసం ప్రజలు కార్యాలయానికి వస్తారని ఆయన అన్నారు. శాంకేతిక లోపంతో రిజిస్ట్రేషన్ కాక వెనుదిరుగాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పంధించి ఇలాంటి సమస్య రాకుండా చూడాలని కోరారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, నవంబర్ 14 (నినాదం) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి శాలువాతో సత్కారించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల్లో ఆధ్యాత్మిక, ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేస్తాం

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, నవంబర్ 14 (నినాదం) : దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల లబ్ధిదారులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాద పూర్వకంగా కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమదాయాలలోని ఖాళీ స్థలాలలో మసీదు నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడంతోపాటు వీధి దీపాల ఏర్పాటు, స్మశాన వాటికకు స్థలం కేటాయింపు వంటి సౌకర్యాలను కల్పించాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు ఆధ్యాత్మిక, ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇప్పటికే మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఆర్టీసీ బస్సు ఏర్పాటుతోపాటు అనేక సదుపాయాలను కల్పించామని, రానున్న రోజుల్లో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు క్రిష్ణ, ధారా మహేష్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వాసులు గోపి, దుర్గేష్, స్వర్ణ, రాజు, కృష్ణ, అబ్దుల్ హఫీజ్, అబ్దుల్ ఖాదర్, మహమ్మద్ జిలాని, షేక్ అక్రమ్, షేక్ పెరోజ్, మహమ్మద్ సలాం తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుతో సంబరాలు



అల్వాల్, నవంబర్ 14 (నినాదం) : జూబ్లీహిల్స్ జరిగిన ఉప ఎన్నిక లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలిచినందుకు అల్వాల్ లో కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. బాణాసంచాకాల్చి మిఠాయిలు పంచుకున్నారు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభిపోయిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోట లక్ష్మీకాంత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సురేందర్ రెడ్డి, రాజసింహారెడ్డి, భాస్కర్, ఉదయ్, కిరణ్, నల్ల బలవంత రెడ్డి, నాగేశ్వరరావు, కృష్ణ గౌడ్, శ్యాంసుందర్, సర్వేశ్ యాదవ్,సాయికుమార్, దేవేందర్, సాయిరాం గౌడ్, మహిళా నాయకురాలు వీనస్ మేరీ, బబీత, గాయత్రీ, శశికళ, నిర్మల, పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# నాగారంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

**జూబ్లీహిల్స్ ఎలక్షన్స్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో ఘన విజయం**



కీసర, నవంబర్ 14, (నినాదం) : కీసర మండలం, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో ఘన విజయం సాధించడంతో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నాగారం మున్సిపల్ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాగారం మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# జవహర్‌లాల్ నెహ్రూవిగ్రహానికి నివాళులర్పించిన కార్పొరేటర్



కాప్రా, నవంబర్ 14 (నినాదం) : మల్లాపూర్ డివిజన్‌లో జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ సందర్భంగా నెహ్రూ సేవలు భారత్ అభివృద్ధికి చేసిన కృషిని స్మరించుకున్నారు. దేశ నిర్మాణంలో నెహ్రూ ప్రవేశపెట్టిన ఆధునిక ఆలోచనలు మరియు విద్య పై ఆయన చూపిన దృష్టి భవిష్యత్ తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజిరెడ్డి, కప్పెర సాయి, అంజయ్య, సీతారాం రెడ్డి, నాగిళ్ల బాల్ రెడ్డి పాల్గొన్నారు.

# టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు, సాంప్రదాయ దుస్తులతో పోటీలు**

**చిన్నారులను అభినందించిన ఎమ్మెల్యే లక్ష్మణ్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, నవంబర్ 14 (నినాదం) : భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 136వ పుట్టినరోజు ను పురస్కరించుకొని టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో" "బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెహ్రూకు ఎంతో ఇష్టమైన చిన్నారులతో నిర్వహించిన సాంప్రదాయ దుస్తులతో పోటీలు, సాంస్కృతిక నృత్యాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. నేటి నుండి మూడు రోజులపాటు నవంబర్ 14 నుండి 16వ తేదీ వరకు క్రీడా పోటీలు నిర్వహించుటకు ఏర్పాటు చేశారు. బాలల దినోత్సవ కార్యక్రమానికి ఎంఎల్ఆర్ఐటీ చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పాఠశాల చిన్నారులు ప్రదర్శించిన సాంప్రదాయ దుస్తులతో నిర్వహించిన పోటీలు, నృత్యాలను తిలకించి చిన్నారులను అభినందిస్తూ ఆనందించారు. అనంతరం మర్రి లక్ష్మణ్ రెడ్డి చేతుల మీదుగా "బాల్ త్రో క్రీడను బాల్ విసరగా టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి కూడా బంతిని వేసి క్రీడల పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ బిపిఎస్ ఒలంపియాడ్ చింతల్, బిపిఎస్ ప్లే స్కూల్ సూరారం, టివిఆర్ హైస్కూల్ చింతల్, టివిఆర్ గీతాంజలి చింతల్ పద్మారావు నగర్, బిపిఎస్ రంగారెడ్డి నగర్,సత్యవాణి విద్యా నికేతన్ ఎస్ ఆర్ నాయక్ నగర్, టివిఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ మొత్తం 7 పాఠశాలలు క్రీడా పోటీల్లో పాల్గొని పోటీ పడనున్నట్లు పివిఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణారెడ్డి తెలిపారు. ఈ క్రీడా పోటీలలో త్రో బాల్ ,రన్నింగ్ రేస్ ,రిలేరన్ ,చెస్ , చైనీస్ చేక్కర్, క్రికెట్ , కోనపన్ డౌన్ , బాల్ డ్రాయింగ్ విత్ హూప్, వక్తృత్వం , వ్యాసరచన, చిత్రలేఖనం ,వంటి ఆటలను నిర్వహించనున్నారు. అనంతరం టి వి ఆర్ విద్యాసంస్థల చైర్మన్ కరస్పాండెంట్ అరుణకుమారి అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి, డైరెక్టర్ లక్ష్మీ పూర్ణిమలు చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# చందాపూర్‌లో ఘనంగ బాలల దినోత్సవం



సిద్దిపేట (దుబ్బాక)నినాదం : తొగుటమండలంలోని చందాపూర్ గ్రామంలో సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రాథమికోన్నత పాఠశాల చందాపూర్ లో ప్రధానోపాధ్యాయులు సిద్దేశ్వర్ నాన్న జగదీశ్వర్ చేతుల మీదుగా పాఠశాల లో చదువుతున్న ప్రి ప్రైమరీ, ఒకటి, రెండవ తరగతి విద్యార్థులకు స్పోర్ట్స్, యూనిఫార్మ్స్, స్కూల్ బ్యాగులు హ్యాండ్ రైటింగ్ నోట్ బుక్స్, పాఠశాలకు ఒక 43 ఇంచెస్ స్మార్ట్ టీవీ ని వితరణ నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి నర్సయ్య,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు నహిమ కౌసర్ మేడం, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రమ్య మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ రాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం రాంబాబు, నగేష్, రాజలింగం, అరుణ శ్రీ, గంగా తదితరులు పాల్గొన్నారు.

# సమతుల ఆహారాన్ని తీసుకోండి.. ఆరోగ్యంగా జీవించండి

**తీపి పదార్థాలు తగ్గించండి ఆరోగ్యంగా జీవించండి**

**ఆర్కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో స్కూల్ లెర్నింగ్ మిషన్ కార్యక్రమం**




జవహర్ నగర్, నవంబర్ 14 (నినాదం): సమతుల ఆహారాన్ని తీసుకోండి ఆరోగ్యంగా జీవించండి అని తీపి పదార్థాలు తగ్గించి జీవనశైలి వ్యాధులను నివారించాలని తద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని సృష్టించాలని కోరుతూ ఆర్కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అవేర్నెస్ ప్రోగ్రాం ని నిర్వహించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆర్కిడ్స్ స్కూల్ సౌజన్యంతో మహంకాళి అమ్మ వారి కమాన్ నుండి బాలాజీ నగర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్కూల్ విద్యార్థులచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చక్కర వినియోగం తగ్గించుకొని జీవనశైలి వ్యాధులు రాకుండా చూసుకోవాలని ఆహారంలో మితస్థాయిలోనే చెక్కర ఉపయోగించాలని అతిఅనర్థ హేతువని నేటి ప్రపంచంలో చాలామంది పిల్లలు చిన్న వయసులోనే మధుమేహం, గుండె జబ్బులు, బీపీ తదితర వ్యాధులకు ల లోను అవుతున్నారని, ఊబకాయం అధిక రక్తపోటు గుండె సంబంధిత వ్యాధులు ఒకప్పుడు తక్కువ కనిపించేవని కానీ నేడు ఈ వ్యాధులు విపరీతంగా ప్రభలుతున్నాయన్నారు, వీటి నివారణకు ఆహారపు అలవాట్లను జీవనశైలిని వ్యాయామాన్ని తమ దినచర్యలో భాగంగా చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులతో నమూనా చార్టులు, స్కిట్లు ,వీడియోలు, తదితర కార్యక్రమాలను ప్రదర్శన రూపంలో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో స్కూలు విద్యార్థులేకాక వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాండూర్ డీఎస్పీగా నర్సింగ్ యాదయ్య




వికారాబాద్, నవంబర్ 14(నినాదం): తాండూర్ డి ఎస్పీగా శుక్రవారం నర్సింగ్ యాదయ్య భాద్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సిబ్బంది సహకారంతో పని చేయనున్నట్లు తెలి పారు. శాంతి భద్రతలు కాపాడే యంత్నంలో ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# అల్వాల్‌లో కార్పొరేటర్ పాదయాత్ర



అల్వాల్, నవంబర్ 14 (నినాదం) : అల్వాల్ డివిజన్లోని వెంకట్రావుపేట. పలు కాలనీలలో కార్పొరేటర్ పాద యాత్ర నిర్వహించారు. అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వెంకట్రావు పేటలో గల్లి గల్లి తిరుగు తూ వారి అడిగి సమస్యలను తెలుసు కున్నారు. కాలనీవాసులు అంతర్గత రోడ్లు బాగు లేక చాలా ఇబ్బంది పడు తున్నామని కార్పొరేటర్ కు కాలనీవాసులు విన్నవించుకున్నారు. సమస్య పరిష్కరించేందుకు అధికా రులకు ఆదేశించారు. కాలనీలో నీటి గుంతలు తీసి పోర్చకపోవడంతో నీటి గుంతల వల్లప్రమాదాలకు గురి అవుతున్నారని కాలనీవాసులు కార్పొరేటర్ తో విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు వరుణ్ దేవ్ ,శేఖర్, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, టిఆర్ఎస్ నాయకులు ప్రేమ్ కుమార్, జార్జ్ ,సాజిద్, కాలనీవాసులు పాల్గొన్నారు

# ముంబై 65 నేషనల్ హైవే పనులు స్పీడ్ అప్ చేయాలి

**ఎమ్మెల్సీ అంజిరెడ్డి**

**సర్వీస్ రోడ్డు మధ్యలో హై టెన్షన్ స్తంభాలు, అక్రమ నిర్మాణాలను తొలగించండి**

**ఎమ్మెల్సీ డాక్టర్ చిన్న మైల్ అంజిరెడ్డి**



పటాన్ చెరు. నవంబర్. 14(నినాదం) : ముంబై నేషనల్ హైవే 65 రోడ్డు పనుల్ని త్వరగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు. ఇవాళ సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం లోని ఆయన స్వగృహంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ, ట్రాఫిక్, ట్రాన్స్కో, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, టీజీఐఐసీ, టీజీఎస్పీడీసీఎల్ , తదితర విభాగాల అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.. అనంతరం అధికారులతో కలిసి రోడ్డు పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ మేరకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. హైవేకు రెండు వైపులా సర్వీస్ రోడ్డు మార్కింగ్ ఏరియాలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను తొలగించాలన్నారు. పనుల్లో స్పీడ్ అప్ పెం చాలన్నారు. అవసరమైన చోట్ల ఫ్లైఓవర్ అండర్ పాస్, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలన్నారు. హెచ్ఎండిఏ విభాగాల అధికారులు సర్వీస్ రోడ్డు పనులు జరగక ముందే వాటర్ వర్క్స్ పూర్తి చేయాలన్నారు.

**రోడ్డు మధ్యలో హై టెన్షన్ ఫోల్స్ వేస్తారా.**

నేషనల్ హైవే రోడ్డు పక్కన నిర్మించే సర్వీస్ రోడ్లలో అధికారులు కొత్తగా హై టెన్షన్ స్తంభాలను ఏర్పడు చేయడం పై ఎమ్మెల్సీ అసహనం వ్యక్తం చేశారు. అధికారులు సర్వీస్ రోడ్డు మధ్యలో కొత్తగా హై టెన్షన్ స్తంభాలు ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. వెంటనే సర్వీస్ రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన హై టెన్షన్ స్తంభాలను తొలగించాలని అధికారులకు సూచించారు. అంతేకాకుండా సర్వీస్ రోడ్డు మార్కింగ్ లోపల ఉన్న హోర్డింగ్స్, అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన చోట మరిన్ని ఫుట్ ఓవర్ బ్రిడ్జి , అండర్ పాస్ నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి సంజయ్‌ను కలిసిన అర్బన్ బ్యాంక్ పాలకవర్గం

**-రాజకీయాలకు అతీతంగా బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు**



**కరీంనగర్, నవంబర్ 14(నినాదం):** కరీంనగర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ పాలక మండలి ఎన్నికల్లో కర్ర రాజశేఖర్ ప్యానెల్ ఘన విజయానికి దోహదం చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను...బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ పాలకమండలి సభ్యులతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశలోనూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అందించిన మార్గదర్శకత, సహకారం తమ విజయానికి బలమైన ఆధారమైందని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. నా రాజకీయ జీవితం అర్బన్ బ్యాంకు డైరెక్టర్ గా మొదలైందని గుర్తుచేశారు. బ్యాంక్ అభివృద్ధికి సహకరిస్తా మన్నారు. నూతనంగా ఎన్నికైన అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ పాలకవర్గ సభ్యులను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు పాలకవర్గం మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కూడ సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# జూబ్లీ హిల్స్ గెలుపుపై నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

**రాబోయే అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే రిజల్ట్ ఉంటుందన్న సుడా చైర్మన్**

**టపాసులు కాల్చి, స్వీట్లు పంచి కార్యకర్తలతో కలిసి డ్యాన్స్ చేసిన సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, నవంబర్ 14(నినాదం):** జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిచినందుకు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద సంబరాలు జరిపారు. సంబరాలలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బ్యాండు కొట్టి, టపాసులు కాల్చి, స్వీట్లు పంచి కార్యకర్తలు నాయకులతో కలిసి డ్యాన్స్ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి జూబ్లీ హిల్స్ ప్రజలు పట్టం కట్టారని రాబోయే రోజుల్లో నగరపాలికలతో పాటు అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే రిజల్టు ఉంటుందని అన్నారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగిస్తోందని కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్ కుమార్, ముఖ్యనాయకుల ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి జూబ్లీ హిల్స్ లో పని చేసిన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సంబరాలలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బ్యాండ్ వాయిస్తూ నినాదాలు చేస్తూ ఉత్సాహంతో డ్యాన్స్ చేస్తూ సంబరాలు జరిపారు.

# 2కె రన్ విజయవంతం

**ఐఎంఏ ఆధ్వర్యంలో జమ్మికుంటలో నిర్వహణ**

**జెండా ఊపి ప్రారంభించిన సీనియర్ వైద్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య**

**భారీగా తరలివచ్చిన యువకులు డాక్టర్లు**




**జమ్మికుంట నవంబర్ 14 (నినాదం):** జమ్మికుంట పట్టణంలో ఐఎంఏ ఆధ్వర్యంలో వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా శుక్రవారం 2కే రన్ నిర్వహించారు. ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య జండా ఊపి ప్రారంభించారు. మోత్కులగూడెం చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా మీదుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఐఎంఏ మాజీ అధ్యక్షుడు అంకం సుధాకర్ మాట్లాడుతూ, ఆహార నియంత్రణతోనే షుగర్ వ్యాధి నియంత్రించవచ్చునని, దానితోపాటు వ్యాయామం క్రమం తప్పకుండా చేయడం ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చునని తెలిపారు. అనంతరం ప్రస్తుత ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ, షుగర్ వ్యాధి వచ్చినవారు ఆహార నియంత్రణతో పాటు వ్యాయామం చేస్తూ షుగర్ ను కంట్రోల్ లో ఉంచుకోవాలని, అలాగే భవిష్యత్తులో ఈ వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే డాక్టర్ల సూచన మేరకు ఆహారాన్ని తీసుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రపంచంలోనే అత్యధిక షుగర్ వ్యాధిగ్రస్తులు ఇండియాలోనే ఎక్కువగా ఉన్నారని ఆయన తెలిపారు. మహిళా డాక్టర్లు మాట్లాడుతూ..సాధ్యమైనంతవరకు మధుమేహం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని , దాని ద్వారా శరీరంలో ఇతర భాగాలపై దుష్ప్రభావం చూపుతాయని చెప్పారు .ముఖ్యంగా మహిళలు షుగర్ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వీలైనంత వరకు వ్యాయామం చేస్తూ.. నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. డిగ్రీ కాలేజీ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన ఉచిత మధుమేహ శిబిరాన్ని ఐఎంఏ డాక్టర్లు ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు వందమందికి మధుమేహ పరీక్షలు చేసి వారికి మందులు పంపిణీ చేసినట్లు ఐఎంఏ హుజురాబాద్ జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షుడు డాక్టర్ కనవేన తిరుపతి తెలిపారు.

**పాటించవలసిన ఆహార నియమాలు**

చక్కెర, స్వీట్లు, సాఫ్ట్ డ్రింక్స్ తగ్గించాలని, ఎక్కువగా కూరగాయలు, ఆకుకూరలు, సంపూర్ణధాన్యాలు తీసుకోవాలని డాక్టర్ తిరుపతి తెలిపారు. తక్కువగా అయినా కానీ తరచుగా తినడం మంచిదని, రాత్రి భోజనం తేలికగా చేయాలని వెల్లడించారు. నిద్ర సరిపడా (6-8 గంటలు) పడుకోవాలని, రెగ్యులర్ హెల్త్ చెకప్ చేయించుకోవాలని వెల్లడించారు. సీనియర్ డాక్టర్లు డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ ముక్కా రాము, ఓల్లాల శ్రీనివాస్ డాక్టర్ ఎం సుధాకర్ రావు డాక్టర్ ముక్క శరత్ కుమార్ డాక్టర్ కిషోర్ కామిశెట్టి పాల్గొన్నారు.

# దళారులు గద్దెల మీద... రైతులు రోడ్లమీద..!

**కూరగాయల మార్కెట్ సరి చేయండి..! కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతిపత్రం**





**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 14 నినాదం:** లక్షలు వెచ్చించి రైతు బజార్ కడితే.. దళారులు గద్దెల మీద కూర్చుంటున్నారు.. రైతులు రోడ్లమీద అమ్ముకుంటు న్నారు. మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారని మాజీ కౌన్సిలర్ అనుమండ్ల జయ శ్రీ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని రైతు బజార్ సమస్యలపై జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా జయ శ్రీ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో రైతు మార్కెట్ గా పిలవబడే రైతు బజారును ఏర్పాటు చేశారు. . కాని, అది కొన్ని రోజులకే శాపంగా మారిన పరిస్థితి. ఎందుకంటే, ఎంతో ఉత్సాహంగా ఏర్పాటు చేసిన మార్కెట్ ను మున్సిపాలిటీ పూర్తి స్థాయి వినియోగంలోకి తెచ్చే విధంగా ఏర్పాట్లు చేయక పోవడంతో కేవలం హోల్ సెల్ అమ్మకందార్లు లోపల కూర్చోవడం మిగిలిన రైతులు, మారుబేరం చేసుకునే అమ్ముకునే రైతులకు సరిఅయిన స్థలం చూపించక పోవడంతో వీళ్ళందరు రోడ్డుకు ఇరు వైపుల రైతు బజారు నుండి "రామా థియేటర్"చౌరస్తా వరకు. ఇంకా ప్రక్కన రైతుబజారు నుండి స్టేడియం ముందు గల రోడ్డుకు ఇరు వైపుల కూర్చోని అమ్మకాలు చేయడం వల్ల ఒక టూవీలర్ పోలేని పరిస్థితి. అక్కడ ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నా యన్నారు. రైతు బజార్ చుట్టు పక్కల చాల హాస్పిటల్స్ ఉన్నాయి. అక్కడికి "అంబులెన్స్ కాని కారు" కాని పోలేని పరిస్థితి. ఒక సందర్భంలో అత్యవసర (ఏమర్జెన్సీ) పేషంట్ ను తరలిచే సందర్భంలో వాహనం ముందుకు వెళ్ళలేని పరిస్థితులలో పేషెంట్ అంబులెన్స్ లోనే చని పోయిన పరిస్థితి మున్సిపాలిటీ వారు లక్షలు వెచ్చించి "ఫిష్" మార్కెట్, "మటన్" మార్కెట్లను నిర్మించారు. కాని, వాటి వినియోగంలో తేవడంలో ఫెయిల్ అయ్యారు. అక్కడ ,బండ్ల పార్కింగ్ స్థలంగా మారి లక్షల ధనం వృదా అయ్యింది .ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మార్కెట్ ను పూర్తి స్థాయి వినియోగంలోకి తీసుకు వచ్చి రోడ్లపైన కూరగాయలు, చేపలు, మటన్ మార్కెట్లు ఉండకుండా రోడ్ల మీద కూర్చోకుండ చూడగలరని అక్కడ చుట్టూ ఉన్న ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మంత్రి పొన్నం క్యాంప్ కార్యాలయం వద్ద సంబరాలు

**-మిఠాయిలు పంచి నృత్యాలు చేసిన నాయకులు డిసిసి కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**



**కరీంనగర్, నవంబర్ 14 (నినాదం):** జూబ్లీహిల్స్ బై పోల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నేడు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు మిన్నంటినాయి. హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి, జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసం వద్ద డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. సందర్భంగా పద్మకర్ రెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తి పట్ల జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు స్పందించి రెండున్నరలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ పక్షాన బరిలో నిలిచిన నవీన్ యాదవ్ 25 వేల భారీ మెజారిటీతో గెలిపించి, బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు సరైన గుణపాఠం చెప్పారని, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజల తీర్పుతో రాష్ట్రంలో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, ఈ తీర్పును రాష్ట్ర ప్రజలు తమ తీర్పుగా భావిస్తున్నారని, ఈ గెలుపు వెనుక అభ్యర్థి ఎంపిక ప్రక్రియ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సారధ్యంలో మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఆయా ప్రాంతాలకు బాధ్యులుగా నియమింపబడిన వారు కార్యకర్తల కృషి ఉందని, ఇదే స్ఫూర్తితో రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థానాల్లో విజయ బావుటా ఎగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, యూత్ కాంగ్రెస్ అబ్దుల్ రెహమాన్, షేరణ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ మిలీనియం స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**-ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు**

**జమ్మికుంట, నవంబర్ 14 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం ప్లే స్కూల్లో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ కలిసి కేక్ కట్



చేస్తూ వేడుకలను ప్రారంభించారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పిల్లలు మన దేశ భవిష్యత్ నిర్ణయించే విధంగా మంచి విద్యతో పాటు మంచి విలువలు నేర్పడం విద్యా సంస్థల బాధ్యత అని ఆ దిశగా న్యూ మిలీనియం ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ప్రతి సంవత్సరం నవంబర్ 14 న చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది అన్నారు . పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు రేపటి భావిభారత పౌరులుగా ఎదిగి సమాజ నిర్దేశకులు గా తయారు కావాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వరుణ్ రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .

## పారమిత పాఠశాలలో ఆర్ట్ ఎగ్జిబిషన్



**కరీంనగర్, నవంబర్ 14(నినాదం):** స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవం పురస్కరించుకుని ఆర్ట్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా ఇనుగంటి ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పారమిత హెరిటేజ్ పాఠశాలలో 6 నుండి 10 వ తరగతి వరకు చదువు తున్న విద్యార్థులచే, ఉపాధ్యాయులచే చిత్రించబడిన దాదాపు 700 కి పైగా కళాకృతులను ప్రదర్శిస్తున్నారు. ఈ కళాకృతులలో ముఖ్యంగా మహిళా సాధికారత, ప్రకృతి,పర్యావరణం వివిధ అం శాలపై వేసిన పెన్సిల్ స్కెచ్ లు, పెయింటింగులు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. అలాగే విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమ తులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డా ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ, మాటలతో వ్యక్త పరచలేని భావాలను ఆర్ట్ ద్వారా మాత్రమే కళాత్మకంగా వ్యక్త పరచగలమన్నారు.

# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు



**కరీంనగర్, నవంబర్ 14 (నినాదం):** శుక్రవారం రోజున వెల్లడించిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం లో ప్రజలందరికీ సంక్షేమ కార్యక్ర మాలు అమలు చేయడం జరుగు తుందని, పలు రంగాలలో అభివృద్ధి సాధించడం చాలా గొప్ప విషయ మని ప్రధానంగా అన్ని వర్గాల ప్రజ లకు న్యాయం కలుగుతుందని తెలిపారు. ప్రతిసాత్మకంగా నిర్వహించిన టువంటి జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గొప్ప నిదర్శన మని, వారి చేస్తున్న కృషికి ప్రతీక అని తెలియజేశారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తూ, కార్యకర్తల్లో భరోసా కల్పిస్తూ అన్ని రంగాలలో ఘనవిజయం వైపు ప్రజా ప్రభుత్వం పయనిస్తున్నదని హర్షం వ్యక్తం చేస్తూ భారీ మెజారిటీతో గెలుపొందిన నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ, సమిష్టి కృషితో ఈ విజయం సాధించడం జరిగినదని అభిప్రాయపడ్డారు. ఈ విజయం రానున్న రోజుల్లో నిర్వహించేటువంటి స్థానిక సంస్థల ఎన్ని కల్లో సైతం విజయం సాధించడానికి ఊపునిస్తుందని హర్షం వ్యక్తం చేశా రు స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం ఇదే విజయం పరంపరను కొనసాగిస్తామని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చేయూతనిస్తుందని చెప్పారు. ఈ చారిత్రాత్మక గెలుపుకు సహకరించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రివర్గ సభ్యులకు, శాసన సభ్యులకు, శాసనమండల సభ్యులకు, పలు కార్పొరేషన్ల చైర్మన్లకు, ప్రధానంగా కార్యకర్తలు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు. సంబ రాలలో భాగంగా డప్పు చప్పులతో టపాసులు పేల్చి ప్రజలకు స్వీట్లను పంచారు. ఈ కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు కీం ఫహాద్, గుర్రం వాసు గౌడ్, తాళ్లపల్లి శ్రీకాంత్, అజీమ్, మాడుగుల ప్రవీణ్, అఖిలేష్ గౌడ్, రాహుల్ గౌడ్, ఆశిష్ గౌడ్, అనిల్, మాజీ ఏఐసీసీ మెంబర్ ఆనంద్ యాదవ్, జాతీయ బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సిరిశెట్టి రాజేష్ గౌడ్, పిడిఎస్యు రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎర్రోళ్ల మల్లేశం, కాంగ్రె స్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఏ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరం




**కరీంనగర్, నవంబర్ 14(నినాదం):** కరీంనగర్ పట్టణంలోని కళాభారతి లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ డయాబెటిక్ రోజు సందర్భంగా, ఉచిత అవగాహన సదస్సు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, ఐఎంఏ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు ఐఎంఏ కి అభినందనలు తెలియజేస్తూ ఈ శిబిరం లో నగరాన్ని శుభ్రపరచడమే కాకుండా మీ యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకునే బాధ్యత మీపై ఉందని ప్రతి ఒక్కరూ ఈ యొక్క శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు అదేవిధంగా ఐఎంఏ ప్రెసిడెంట్ ఆకుల శైలజ మాట్లాడుతూ, రోజు,రోజుకి షుగర్ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారు దానికి తగ్గ నివారణ చర్యలు చేపట్టాలనే, ఉద్దేశంతో శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా బండారు రాజ్ కుమార్ వివిధ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ ఎన్నికల్లో బిజెపి గెలుపు

**-టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసిన బిజెపి నేతలు**



**జమ్మికుంట, నవంబర్ 14 (నినాదం):** బీహార్ ఎన్నికలలో బిజెపి కూటమి విజయ దుంబిక మోగించిన సందర్భంగా ఇల్లందకుంట మండలం గరుడ చౌరస్తా లో బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి, స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికలు ఈరోజు ఎన్నికల ఫలితాలు వేలువడడం జరిగింది ఈ ఎన్నికలలో 243 స్థానాలకు గాను నరేంద్ర మోడీ నాయకత్వం లో కూటమి 206 స్థానాలను బీహార్ ప్రజలు నరేంద్ర మోడీ గారికి గిఫ్ట్ ఇవ్వడం జరిగింది, ఇలాగే రాబోయే రోజుల్లో తెలంగాణా లో జరిగే స్థానిక ఎన్నికల్లో కూడా బీజేపీ ప్రజలు పట్టం కడతారని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబెర్ గుత్తికొండ రాంబాబు, ప్రభాకర్ జీ, బొమ్మాడి శ్రీధర్ రెడ్డి,మట్ట పవన్ రెడ్డి, మురహరి గోపాల్,జోడు సంపత్, గురుకుంట్ల సంజీవ్, వడ్లకొండ జలపతి, శ్రీరాముల రమేష్,ఇంగ్లే రమేష్, చదువు సాయిరెడ్డి, గుర్రాల సధాకర్ రెడ్డి,సప్పి పోచమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ భూముల.. పలహారం..!

**-అడ్డగోలు కబ్జాలు... అధికారం కట్టడి..!**

**-కల్పిటి అధికారుల కల్పవృక్షం జగిత్యాల**




**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 14 నినాదం :** అవినీతి అంటే మీకు ఇష్టమా..! ప్రభుత్వ ఉద్యోగం గ్రీనింకు పెన్ హోదా ఉందా..? రెవెన్యూ ఇరిగేషన్ మున్సిపల్ విభాగాల్లో కీలక పోస్టులో ఉన్నా రా..? రికార్డులు తారుమారు చేసే నైపు ణ్యం ఉంటే రెండు చేతుల సంపాదిం చుకోవాలని ఉందా..? అయితే మీరు జగిత్యాల పోస్టింగ్ ప్రయత్నం చేసుకోం డి..! ఎన్నేళ్లున్న ఇక్కడ మీకు బదిలీ మాటే ఉండదు. ప్రజా ప్రతినిధులను సంతృప్తి పరుస్తే చాలు. ఇక్కడే రిటైర్ అయిపో వచ్చు. భయపడకండి.. కలెక్టర్ల అధికారాలు కట్టడి చేయబడ్డాయి. ఎమ్మెల్యేను కాదని. కల్పిట్ అధికారులకు మెమో కూడ ఇవ్వలేనంత కట్టడి..! జిల్లా మంత్రి తో పాటు ఇతర ఎమ్మెల్యేలు ఎవరు మి మ్మల్ని పట్టించుకోరు.! ఇక ఆర్టికల్ 19 సీమ దసరా చిన్నోడు అంటూ భజన చేస్తుంది . ఎందుకంటే జిల్లా జగిత్యా ల నియోజకవర్గం లో ఉంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే కు క్యాబినెట్ లో మంచి పట్టుందట ఎంతటి అక్రమ మైన.. కోట్ల విలువ చేసే కబ్జాలైన సక్ర మేనని ముఖ్యమంత్రి కి కూడ సర్ది చెప్పగల సమర్థులట.. మీరు దోచుకోండి నేను చూసుకుంటా అనే ధైర్యవంతులట. ఆయనకు కాంట్రాక్ట్ పనులు.. కమీషన్లు తప్ప ఇంకో దాంట్లో వేలు పెట్టరట.. ఔట్సోర్సింగ్ ఉద్యోగి కూడ ఎమ్మెల్యే కనుసనల్లోనే పని చేయాలనేది ప్రత్యేక నిబంధన. ఆయన బంధు, బాడుగ , భజన వర్గం కల్పిట్ అధికారులతో కలిసి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను ఎట్లా కాజేస్తున్నారో మచ్చుకు కొన్ని చూద్దాం..!

## జూబ్లిహిల్స్ గెలుపు కాంగ్రెస్ అభివృద్ధికి మలుపు : ప్రణవ్

**జూబ్లిహిల్స్ లో కాంగ్రెస్ బంపర్ "వి"క్టరీ**

**ఉప ఎన్నిక గెలుపు ద్వారా కాంగ్రెస్ లో నయా జోష్**



**జమ్మికుంట నవంబర్ 14 (నినాదం):** జూబ్లిహిల్ ఎన్నికల్లో గెలవడం ద్వారా అభివృద్ధి విషయంలో కాంగ్రెస్(మాపై) మరింత బాధ్యత పెరిగిందని,రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల వైఫల్యాలను ఎండగడుతూ,రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించామని,ఇలాంటి తీర్పు ద్వారా అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్తామని అన్నారు. ఉప ఎన్నికల్లో రామగుండం శాసన సభ్యుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రణవ్ సోమాజిగూడ 288 బూత్ లో మంచి మెజారిటీ సాధించారు,ఈ సందర్భంగా అక్కడి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న పార్టీగా జూబ్లిహిల్స్ ఎన్నికల్లో ఒక బీసీ వర్గానికి చెందిన నవీన్ యాదవ్ ను నిలబెట్టడం ద్వారా బీసీలపై నిజమైన కమిట్మెంట్ కాంగ్రెస్ పార్టీకి ఉందని మరోసారి రుజువైందని అన్నారు. నూతనంగా ఎమ్మెల్యే గా ఎన్నికైన నవీన్ కుమార్ యాదవ్ కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ,హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో బాణాసంచా కాలుస్తూ,మిఠాయిలు తినిపించుకున్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారాలతో,సెంటిమెంట్ తో ఎన్ని రాజకీయాలు చేసినా జూబ్లిహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని అన్నారు. ఇదే జోష్ లో రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా అన్ని స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**వెల్గటూర్, నవంబర్ 14 (నినాదం న్యూస్):** మండలంలోని పలు గ్రామాల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం పాటుపడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,పేదల కోసం నిరంతరం అహర్నిశలు కష్ట పడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని,రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, అధికారులు,కాంగ్రెస్ నాయకులు, కార్యక ర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయిలోనే నైపుణ్యాలు పెంపొందించుకోవాలి




**వెల్గటూర్, నవంబర్ 14(నినాదం న్యూస్):** దేశ మొట్టమొదటి ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని పలు పాఠశాలల్లో మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవం ప్రాథమిక పాఠశాల పాశిగామాలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ పిల్లలు అత్యంత సంతోషం, కేరింతలతో పాఠశాల వాతావరణం సందడిగా మారింది. విద్యార్థులు వారి యొక్క అనుభవాలను తెలియజేస్తూ రోజువారి ఉపాధ్యాయుల యొక్క సేవలను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పరీక్షలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సిల్వర్,గోల్డ్ మెడల్స్ ను పాఠ శాల ప్రధానోపాధ్యాయులు అందజేసారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, అంకిత భావం కలిగిన ఉపాధ్యాయుల వల్ల విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, భవిష్యత్తు తరాల కు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే వారదులుగా నిలుస్తారన్నారు. అనంతరం విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు మహేష్,విద్యార్థుల తల్లి దండ్రులు అనూష, మమత, దివ్య, సౌమ్య, లాస్య, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేతల సంబరాలు




**జమ్మికుంట నవంబర్ 14 (నినాదం):** బీహార్ రాష్ట్రంలో వెలువడిన ఎన్నికల ఫలితాలలో బిజెపి కూటమి 243 సీట్లకు దాదాపు 206 సీట్లలో గెలుపు దగ్గరగా ఉందని హర్షిస్తూ జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి, స్వీట్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా కొలకాని రాజు నాయకులు మాట్లాడుతూ బీహార్ రాష్ట్ర ప్రజలను మరియు దేశ ప్రజలను రాహుల్ గాంధీ దొంగ ఓట్లు అంటూ తప్పుడు ఆరోపణలతో ప్రచారం నిర్వహించారు, కానీ బీహార్ ప్రజలు రాహుల్ గాంధీ ని అదే ఓటు తో తిరస్కరించడం చెంప పెట్టు అని ఎద్దేవా చేశారు, ఇప్పటికైనా ప్రధాన ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ప్రజా తీర్పును, ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని హితవు పలికారు, ప్రజా సంక్షేమం కోసం దేశ భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మోడీ పాలన సాగిస్తున్నారని కొనియాడారు.

## బాలల భరోసాపై అవగాహన



**మహాదేవపూర్, నవంబర్ 14(నినాదం):** జిల్లాలో బాలలకు భద్రత కల్పించడమే భరోసా సెంటర్ లక్ష్యంమని భరోసా సెంటర్ సహాయకులు ఎం రమ్య తులసి, ఎస్ సుజాత లు అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలలకు అందించే భరోసా సెంటర్ సేవలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రకాల హింసలకు, వేధింపులకు గురైనప్పుడు భరోసా సేవల కోసం భయపడకుండా భరోసా సెంటర్ కు లేదా 100కు సమాచారం అందించాలని తెలిపారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. సోషల్ మీడియా, మొబైల్ ఫోన్ దుష్ప్రభావాలు విద్యార్థులపై పడుతున్నాయని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల్లో విద్య మానసిక ఆరోగ్యం పై వివరిస్తూ విద్య అనేది భవిష్యత్తును తీర్చిదిద్దుతుందని అన్నారు. ఈ సందర్భంగా టి సేఫ్ యాప్, భరోసా సెంటర్ సేవలపై గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో బాలల దినోత్సవం



**నల్లబెల్లి, నవంబర్ 14:(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారుల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా పాఠశాల వేదికపై విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

**విభిన్న పోటీలతో సందడి**

వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్, క్రీడల వంటి అనేక పోటీలు నిర్వహించగా, విద్యార్థుల్లో పోటీ స్ఫూర్తి ఉట్టిపడింది. వ్యాసరచన విభాగంలో నమృత ప్రథమ బహుమతి, మహేశ్వరి ద్వితీయ బహుమతి గెలుచుకొని మెరిశారు. విజేతలను పాఠశాల సిబ్బంది అభినందించారు.

**ఉపాధ్యాయుల సందేశం**

బాలలదినోత్సవం సందర్భంగా బాలల హక్కులు, విద్య ప్రాధాన్యత, అభ్యాసం-ఆచరణ కలయికపై ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచనలు అందించారు. ప్రతి విద్యార్థి తనలో ఉన్న ప్రతిభను గుర్తించి, భవిష్యత్‌లో మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. బుచ్చన్న, సంతోష్ కుమార్, శ్రీధర్ బాబు హాము, శంకరయ్య, అన్నా దేవి, జ్యోతి, వసీం సుల్తానా పాల్గొన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ విజేతలకు బహుమతులు అందజేశారు.

# మధుమేహ 'దృష్టి'ని సద్వినియోగం చేసుకోవాలి

### డయాబెటిస్ రోగులెవరూ
### రెటినోపతి స్క్రీనింగ్ మిస్ కావొద్దు
### కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి





**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 14 (నినాదం) :** జిల్లాలో డయాబెటిస్ రోగులందరూ 'దృష్టి' రెటినోపతి స్క్రీనింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. జిల్లాలో కలెక్టర్ ప్రత్యేక చొరవతో మధుమేహ వ్యాధిగ్రస్తులకు 'దృష్టి' కార్యక్రమం పేరుతో వంద రోజులపాటు నిర్వహించనున్నారు. శుక్రవారం ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా వనపర్తి పట్టణంలోని గాంధీనగర్ ఆసుపత్రిలో దృష్టి రెటినోపతి స్క్రీనింగ్ శిబిరాన్ని కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధికమంది ప్రస్తుతం డయాబెటిస్ బారిన బాధపడుతున్నారని అన్నారు. డయాబెటిస్ వచ్చిన వారిలో కంటిచూపు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని, ఆ సమస్యలను జటిలం కాకుండా రెటినోపతి స్క్రీనింగ్ ద్వారా నిర్ధారణ చేసుకొని చికిత్స పొందవచ్చని తెలిపారు. ఇప్పుడు జిల్లాలోని మధుమేహంతో బాధపడుతున్న వారందరికీ ఉచితంగా రెటినోపతి స్క్రీనింగ్ చేసేందుకు శ్రీకారం చుట్టామని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అన్ని పీహెచ్సి ల పరిధిలో స్క్రీనింగ్ చేయడం జరుగుతుందని, మధుమేహ వ్యాధిగ్రస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెటినోపతి స్క్రీనింగ్ కోసం ప్రత్యేకంగా పరికరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, కంటి వైద్య నిపుణులు శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ స్క్రీనింగ్ చేసి చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఈ స్క్రీనింగ్ చేయించుకోవాలంటే కనీసం మూడు నుంచి నాలుగు వేలు వసూలు చేయడం జరుగుతుందని, ఇప్పుడు ప్రభుత్వం ప్రజల కోసం ఉచితంగా ఈ అవకాశాన్ని అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా అక్కడికి స్క్రీనింగ్ కోసం శిబిరానికి వచ్చిన మధుమేహ యాదిగ్రస్తులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఒక డయాబెటిస్ పేషెంట్ కు రెటినోపతి స్క్రీనింగ్ చేయడాన్ని పరిశీలించి రిపోర్టు వచ్చిన అనంతరం అతనికి రిపోర్టును అందజేసి వివరాలను తెలిపారు.

**ఉచిత వైద్య శిబిరానికి హాజరైన కలెక్టర్**

వనపర్తి పట్టణాన్ని అత్యంత సుందరంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులది కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ అన్నారు. కార్మికులందరూ తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా పురపాలక కార్యాలయ సమావేశ మందిరంలో సాయి రత్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. మున్సిపాలిటీ కార్మికులందరూ తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని, మధుమేహం బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఇప్పటికే మధుమేహం వ్యాధి బారిన ఎవరైనా పడి ఉంటే జిల్లాలో రెటినోపతి స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఆ శిబిరానికి వెళ్లి స్క్రీనింగ్ చేయించుకుని కంటి సమస్యలు లేకుండా కాపాడుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ యాదయ్య మాట్లాడుతూ మధుమేహ దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్మికుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రపంచంలోనే అత్యధికంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు కలిగిన దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉందని, ఈ వ్యాధి చాప కింద నీరు ల విస్తరిస్తుందని, మధుమేహం బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, డిఎంహెచ్ఓ సాయినాథ్ రెడ్డి, కంటి వైద్య నిపుణులు శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి నెహ్రూ చేసిన సేవలు మరువలేనివి





### కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 14 (నినాదం):** భారత స్వాతంత్ర్య సమరయోధులు, దేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొనియాడారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల సమీపంలో ఉన్న బాలసదనంలో భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జిల్లా మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ నెహ్రూ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడే ఉన్న చిన్నారులతో కేకు కట్ చేయించి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెహ్రూ కు చిన్నారులు అంటే అమితమైన ప్రేమ ఉండేదని గుర్తు చేశారు. బాలసదనంలో ఉండే విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను, చిన్నారులను వారు కోరినట్లుగా హైదరాబాద్ పర్యటనకు తీసుకువెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ బాలల దినోత్సవం సందర్భంగా బాలసదనంలోని చిన్నారులకు, విద్యార్థులకు కలెక్టర్ స్వెటర్లు పంపిణీ చేశారు. అదేవిధంగా వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. క్విజ్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి ప్రత్యేక ప్రశంసలు తెలిపారు. బాలసదనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సహకరించిన జిల్లా కలెక్టర్ కు సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, బాలల సంరక్షణ కమిటీ సభ్యులు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, బాలసదనము సూపరింటెండెంట్ ప్రసన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ పునరావృతం కాకూడదు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 14 (నినాదం):** నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల ర్యాగింగ్ వ్యతిరేక జిల్లా స్థాయి కమిటీ శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన సమావేశమై ఇటీవల ప్రభుత్వ వైద్య కళాశాలలో సంభవించిన ర్యాగింగ్ సంఘటనలపై చర్చించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సమావేశంలో నిర్ణయించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ జె.సత్యనారాయణ, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి, ప్రభుత్వ వైద్య కళాశాల అదనపు ప్రిన్సిపల్ ఆర్ రాధాకృష్ణ, సామాజిక కార్యకర్త సురేస్ గుప్తా, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటింటెంట్ అరుణకుమారి, విద్యార్థి సంఘాల ప్రతినిధులు,హాజరయ్యారు.

# చదువే ధ్యేయంగా ముందుకు సాగాలి





### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 14( నినాదం):** చదువే ధ్యేయంగాబాలికలు ధైర్యంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. శుక్రవారం శుక్రవారం ఆమె నల్లగొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలని స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితేనే బలమైన భవిష్యత్తు నిర్మించుకోవచ్చని, చిన్న వయసులోనే క్రమశిక్షణ, సమయపాలన అలవర్చుకోవాలన్నారు. రోజుకు నిర్దిష్ట సమయం చదువుకు కేటాయించాలని,సోషల్ మీడియా మొబైల్ ఫోన్ ఇన్‌స్టాగ్రామ్ ల వినియోగాన్ని పరిమితం చేయాలని, పుస్తక పఠనం ద్వారా నైపుణ్యాభివృద్ధి ఉన్నత లక్ష్యాలు నిర్ణయించి వాటిని సాధించే దిశగా ప్రతిరోజు కృషి చేయాలన్నారు. ఆడపిల్లలు మగ పిల్లల కంటే తక్కువ కాదని, భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంగా ఉండాలని అన్నారు. చదువుకుంటే డాక్టర్లు, కలెక్టర్లుగా, తయారు కావచ్చని, మనసులో ఏది బలంగా అనుకుంటే ఆ విధంగా తయారవ్వవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వై అశోక్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి ,కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి. సి డబ్ల్యుసి చైర్మన్ చింత కృష్ణ ,చైల్డ్ వెల్ఫేర్ సంస్థ నాగ సేన రెడ్డి ,డి సి పి ఓ గణేష్,సరిత, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హరహరపుత్ర అయ్యప్ప సన్నిధిలో నిత్య అన్నదానం

### 39వ రోజు 310 మంది అయ్యప్ప మాలదారులు భిక్ష స్వీకరణ



**కోదాడ/అనంతగిరి(నినాదం):** తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 39వ రోజు మంగళవారం 310 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. దాతలుగా నారపరాజు రామారావు జ్ఞాపకార్థం వారి కూతురు, అల్లుడూ యూఎస్ఏ వాస్తవ్యులు కొండపల్లి శ్రీవాత్సవ్ - లక్ష్మీ దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామి, పి. వీరయ్య, పి.వెంకటేశ్వర్లు ,కొండపల్లి కిషన్ రావు, కొమెర వెంకన్న, గాదం శ్రీను,పాలూరి లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

### అనంతగిరి మండల ఎంపీడీవో హరిసింగ్ నాయక్



**కోదాడ/అనంతగిరి(నినాదం):** అనంతగిరి పరిధిలోని లక్కవరం ప్రాథమిక పాఠశాల శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను శుక్రవారం ఎంపీడీవో హరిసింగ్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలోని పలు రికార్డును పరిశీలించి, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. ప్రతీరోజు మెనూ ప్రకారం భోజనం ఉండాలని, పిల్లలకు రుచికరమైన ఆకుకూరలు, కూరగాయలు చేయాలన్నారు. వంటపాత్రలు శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు ఉన్నారు.

### జూబ్లీహిల్స్ విజయంపై..

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**కోదాడ/అనంతగిరి(నినాదం):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఘన విజయం సాధించిన సందర్భంగా, అనంతగిరి మండలం పాలవరం గ్రామంలో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మట్టపల్లి రామకోటయ్య ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రోడ్డుపైకి తరలివచ్చి బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకోటయ్య మాట్లాడుతూ జూబ్లీహిల్స్ గెలుపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని బలాన్నిచ్చిందని, ప్రజలు కాంగ్రెస్ నాయకత్వంపై ఉంచిన విశ్వాసానికి ఈ విజయం నిదర్శనమని అన్నారు. ఈ విజయం భవిష్యత్తులో జరగబోయే అన్ని ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు మట్టపల్లి నరేష్,మట్టపల్లి విక్రమ్,మట్టపల్లి అంజయ్య,గుడిమెట్ల అంజయ్య,గుడిమెట్ల శ్రీను,కొండ నరేష్,మట్టపల్లి శ్రీను,తుట్టంగి వెంకన్న,మహిళలు పాల్గొన్నారు.

## నేడు వయోవృద్ధుల నడక

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 14 (నినాదం):** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వారోత్సవాలను పురస్కరించుకొని నవంబర్ 15న నడక (వాకథాన్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. వయోవృద్ధుల హక్కులపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు శనివారం ఉదయం 7.30 గంటలకు వనపర్తి పట్టణంలోని స్థానిక బాలుర జూనియర్ కళాశాల మైదానం నుండి పాలిటెక్నిక్ కళాశాల వరకు నడక నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అధికారులు, వయో వృద్ధులు పాల్గొనే ఈ కార్యక్రమానంలో వయో వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

# ఘనంగా బాలల దినోత్సవం

### విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**మహాదేవపూర్,నవంబర్ 14,(నినాదం):** జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మహాదేవపూర్ మండలంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర బాలికల, బొమ్మాపూర్ ఉన్నత పాఠశాలలతో పాటుఆయా పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవం ఏర్పాటు చేసారు. పిల్లలే ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించివిద్యార్థులకు పాఠాలు బోధించారు.జిల్లా మండల విద్యాధికారిగా పిల్లలే భాధ్యతలు నిర్వహించి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతిభ చూపిన విజేతలకు బహుమతి అందించి స్వీట్లు పంపిణీ చేసారు.ఇటివల పాఠశాల నుండి బదిలీ పై వెళ్లిన ఫర్జానా కౌసర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరితా, మధు, సుధారాణి, సరిత దేవి, ఓలి పాషా, రజిత, లీలారాణి, ప్రసూనా, సమ్మయ్య, వీరేశం,పూర్ణిమ,దీపిక, సహీదాబేగం,అజమత్ పాషా, ఆంజనేయులు, బొమ్మాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు దారం రాజబాబు, దేవేంద్ర, ఇందిర, సారంగపని, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడను అభివృద్ధి చేసి చూపుతా..

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ నవంబర్ 14 (నినాదం)::** గత ప్రభుత్వంలో అభివృద్ధి కాగితాలకే పరిమితమయిందని, సంవత్సరంలో అభివృద్ధి అంటే ఏంటో మేము చేసి చూపిస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని పలు వార్డులలో 70 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పదేళ్లపాటు పదవులు ఏలిన నాయకులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాన్ని అస్తవ్యస్తంగా చేపట్టారని, కాగితాల్లో మాత్రం అభివృద్ధిని ఆకాశానికి చూపించారని ఆరోపించారు. గతంలో జరిగిన తప్పులను గుర్తించి సరి చేసేందుకు తమకు రెండేళ్లు పట్టిందన్నారు. ఎట్టకేలకు ముఖ్యమంత్రిని ఒప్పించి మిర్యాలగూడకు నిధులు శాంక్షన్ చేయించామన్నారు. సంవత్సర కాలంలో అభివృద్ధి పనులన్నీ పూర్తి చేసి మిర్యాలగూడకు నూతన శోభను తీసుకువస్తామని తెలిపారు. అన్ని వార్డులలో డ్రైనేజీలు, సిసి రోడ్లు, స్మశాన వాటికల నిర్మాణాలు పూర్తిస్థాయిలో చేపడతామన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బండి యాదగిరిరెడ్డి, ఎల్. రవినాయక్, చల్లా వెంకన్న నాగమ్మ, మునిసిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వెంకన్నలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవాలు



**మిర్యాలగూడ నవంబర్14(నినాదం):** జూబ్లీహిల్స్ బై ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించినందుకు శుక్రవారంపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా చిరుమర్రి కృష్ణయ్య పొదిల్ల శ్రీనివాస్ ముదిరెడ్డి నర్సిరెడ్డి పాల్గొని రాజీవ్ భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి రాజీవ్ రాజీవ్ గాంధీ చౌరస్తాలో వానసంచాలు కాల్చి విజయోత్సవ వేడుకలు జరపడం జరిగినది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరినై కాబట్టే ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించినారని తెలియజేసినారు. గత ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఉచిత బస్సు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు రేషన్ కార్డులు సన్న బియ్యం ఇందిర ఇందిరమ్మ ఇండ్లు, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం కానించి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్నలను పొందుతుందని దీని ఫలితంగానే ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులని అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్ కూడా దక్కమని తెలియజేసినారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల లో భాగంగా ఈరోజు జరిగినటువంటి ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారు 25 వేల భారీ మెజార్టీ తో గెలుపొందిన సందర్భంగా మిర్యాలగూడ పట్టణ రాజీవ్ గాంధీ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో గెలుపు సంబరాలు నిర్వహించడం జరిగింది అదేవిధంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు నాగు నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బసవయ్య గౌడ్ ,సలీం ఆరిఫ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజార్, బెజ్జం సాయి, ఉబ్బ పెల్లి కాశయ్య రమేష్ నాయక్ బూడిద సైదులు సిద్దు నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ కౌన్సిలర్లు, వార్డ్ ఇన్చార్జులు, యూత్ కాంగ్రెస్ నాయకులు , మహిళా నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### మంథని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్




**మంథని టౌన్ నవంబర్ 14 (నినాదం):** విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మంథని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి నల్లాల వెంకట సచిన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంథని మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంథని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ న్యాయపరమైన జ్ఞానాన్ని అందించాలని ఉద్దేశంతో బాలల యొక్క హక్కులు, బాధ్యతల గురించి, సామాజిక సమస్యల గురించి ఆయన వివరించారు. పోక్సో చట్టం గురించి, ముఖ్యంగా చదువు యొక్క ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను గురించి విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. చదువుకుంటే ప్రపంచాన్ని మార్చగలదని, చదువు అనే ఆయుధంతోనే మనం ఉన్నతమైన స్థానానికి ఎదిగగలమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెవిఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షుడు రగోత్తం రెడ్డి, లోక్ అదాలత్ సభ్యుడు స్వామి, ఏజీపీ అంజనేయులు,, న్యాయవాదులు శశిభూషణ్ కాచే, సదన్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూదాని సుమలత, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## మధుమేహ నిర్ధారణ శిబిరం



**నాగర్ కర్నూల్ ప్రతినిధి నవంబర్ 14 (నినాదం):** ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత మధుమేహ నిర్ధారణ శిబిరాన్ని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని పి డి జి లయన్స్ రాధాకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ..నేటి సమాజంలో ఆహార ఉత్పత్తులు మందిరిచు కలుషితం అవడంతో ప్రజలు అనారోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీనివలన ఉబకాయం మధుమేహం బిపి థైరాయిడ్ మొదలగు అనారోగ్య ల బారిన పడుతున్నారని మధుమేహం రక్తపోటు ను పరీక్షించుకోవాలని సూచించారు రోజు యోగ వ్యాయామాలు వాకింగ్ చేయడం వలన దీర్ఘకాలిక వ్యాధుల నుండి కొంత ఉపశమనం పొందే అవకాశం ఉందన్నారు ఈ శిబిరానికి వాకింగ్ వండర్స్ నిర్వాహకులు వారి సహాయ సహకారాలు అందించి విజయవంతం అయ్యేందుకు కృషి చేశారని అన్నారు.నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి లయన్స్ సురేష్, కుమార్, వెంకటరాజా ప్రేమ్, కుమార్ రెడ్డి రాజయ్య పాల్గొన్నారు.

# బాలసదనంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**-పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి**





**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 14. (నినాదం):** నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ లోని బాల సదనంలో బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముందుగా ఉన్నతాధికారులు చిన్నారులతో ముఖాముఖి మాట్లాడుతూ, వారి అభిరుచులు, చదువు, అవసరాలు తెలుసుకున్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత నిర్మల్ బాల సదనమే పిల్లలకు ప్రత్యేకంగా ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు అందించిన సంస్థగా నిలిచిందని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఈ కార్డులతో పిల్లలు పూర్తిగా ఉచిత వైద్య సేవలను పొందగలరని చెప్పారు. అలాగే ప్రభుత్వం జారీ చేసే ఇతర గుర్తింపు పత్రాలను కూడా ప్రత్యేకంగా పిల్లల కోసం సిద్ధం చేసినట్లు వివరించారు. ఇటీవల విద్యార్థులను హైదరాబాద్ సాలార్జంగ్ మ్యూజియంకు విజ్ఞానిక యాత్రగా తీసుకెళ్లిన విషయాన్ని గుర్తుచేసిన కలెక్టర్, పిల్లలంతా ప్రతిరోజూ పాఠశాలకు వెళుతూ చక్కగా చదువుకోవాలని సూచించారు. చిన్నారులకు అన్ని వేళలా అండగా ఉంటామని, ప్రతిరోజూ ఆటలు ఆడి శరీరకంగా చురుకుగా ఉండాలని సూచించారు. బాల సదనం సిబ్బంది పిల్లలను తమ సొంత బిడ్డల్లా చూడాలని, చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలని ఆదేశించారు.

**పిల్లలు చదువుతోపాటు ఆటలు కూడా ఆడాలి**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి**

పిల్లలు క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్లి చదువుతోపాటు ప్రతిరోజు ఆటల్లో పాల్గొనాలని ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి సూచించారు. చిన్నారులతో మాట్లాడిన ఆమె, వారి ఇష్టాలు తెలుసుకుని, బాలల దినోత్సవం ప్రాధాన్యాన్ని వివరించారు. పిల్లలు నిరాశ చెందకుండా, అధికారులు ఎల్లప్పుడూ వారి కోసం ఉంటారని ప్రోత్సహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, పిల్లలకు బట్టలు, దుప్పట్లు, ఫలాలు కలెక్టర్, జిల్లా జడ్జి, అదనపు కలెక్టర్లు అందజేశారు. అలాగే బాల సదనం లోని డార్మెటరీ, వంటగది, ఇతర పరిసరాలను పరిశీలించిన ఉన్నతాధికారులు, పిల్లలకు ప్రతిరోజూ మంచి, పోషకాహార కలిగిన భోజనం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఎల్ఎస్ఏ సెక్రెటరి రాధిక, డీఈవో భోజన్న, ఎంపీడీవో గజానన్, ఐసిడిఎస్ అధికారి మురళి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ గెలుపు కాంగ్రెస్ అభివృద్ధికి మలుపు

**-మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్**

**-గర్రెపల్లిలో విజయోత్సవ సంబరాలు**



**సుల్తానాబాద్, నవంబర్ 14(నినాదం):** జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవడం తో మరింత బాధ్యత పెరిగిందని గర్రెపల్లి మాజీ సర్పంచ్, మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని మరోసారి రుజువైందని అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి లో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాల్లో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఘన విజయం సాధించిన సందర్భంగా గర్రెపల్లి ప్రధాన కూడలి వద్ద బాణసంచ కాలుస్తూ మిఠాయిలు తినిపించుకున్నారు. 25 వేల మెజారిటీతో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పడాల మాట్లాడుతూ, రెండేళ్లలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ మరింత ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సత్యనారాయణ రావు, రమేష్ , సింగిల్ విండో వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకన్న పటేల్, సింగిల్ విండో మాజీ చైర్మన్ కళ్లేపల్లి జానీ, చక్రధర్,తోపాటు కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత




**సుల్తానాబాద్, నవంబర్ 14 (నినాదం):** సుల్తానాబాద్ మండలం దుబ్బపల్లి గ్రామ శివారు లోని మైనారిటీ గురుకుల పాఠశాల కరీంనగర్ బాలురు 3లో ఇంటర్ చదువుతున్న నదీమోద్దీన్ అనే అబ్బాయి ప్రమాదవశత్తు లారీ డీకొని మరణించిన నేపథ్యంలో శుక్రవారం అతడి కుటుంబానికి కరీంనగర్ బాయ్స్-3 కళాశాల తరుపున ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్ తెలిపారు. వీరికి కరీంనగర్ బాయ్స్- 3తో పాటు కరీంనగర్ బాయ్స్- 1, కరీంనగర్ బాయ్స్ - 2, కరీంనగర్ గర్ల్స్ -2 , సిరిసిల్ల గర్ల్స్ కళాశాలలోని ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయులు కలిసి 150000 (ఒక లక్ష యాభై వేలు) రూపాయలను సమీకరించి బాయ్స్-3 ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్, బాయ్స్- 1 ప్రిన్సిపాల్ మహేష్ , బాయ్స్ -2 ప్రిన్సిపాల్ సురేష్, విజిలెన్స్ అధికారులు అక్రమ్ పాషా, ఇంతియాజ్ ఖాన్ కలిసి నదీ మోద్దీన్ చెల్లెలికి అందచేశారు. తమ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కళాశాలల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందానికి నదీమోద్దీన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నాబహుసాటే అడుగుజాడల్లో నడుచుకోవాలి

**విగ్రహఆవిష్కరణలో ఎమ్మెల్యే రామరావ్ పటేల్**



**నిర్మల్ ప్రతినిధి, (భైంసా) నవంబర్ 14. (నినాదం):** సాహిత్య సామ్రాట్ అన్నబహు సాటే బోధనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సూచించారు. శుక్రవారం బైంసాలో అన్నా బాహు సాటే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సాటే బోధనలు పేద బడుగు బలహీన వర్గాల వారికి ఎంతో న్యాయం చేశాయన్నారు. మహనీయుల మార్గదర్శకానుసారంగా నడుచుకుంటే సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు చదువుతోనే అన్ని రంగాల్లో ముందు ఉండగలుగుతారని, చదువుకు ప్రాముఖ్యత ను ఇచ్చి పిల్లలు భవిష్యత్తులో మంచి స్థాయిలో స్థిరపడేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విగ్రహ కమిటీ వారికి ఎన్ని కష్టాలు ఎదురైనా అనుకున్న లక్ష్యాన్ని సాధించి, విగ్రహాన్ని ఏర్పాటు చేయడం శుభ పరిణామమని, ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. అన్నా బాహు సాటేకు భారతరత్న ఇచ్చేలా తన వంతుగా మద్దతు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతించి శాలువ తో సత్కరించారు. పాదయాత్రగా ఎమ్మెల్యే తో పాటు నాయకులు కమిటీ సభ్యులు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్ , అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని నివాళులు అర్పించారు.

### మండల సమీక్షలో

## కలెక్టర్‌తో పాల్గొన్న మంత్రి




**ధర్మారం నవంబర్ 13 (నినాదం):** మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో ఈరోజు ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మండల సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. వివిధ శాఖల పనుల పురోగతిపై అధికారులతో కలిసి ఇద్దరూ సమీక్ష నిర్వహించారు ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు, వివిధ పథకాలపై సమీక్ష లు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి లక్ష్మణ్ కుమార్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు అలాగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగించడంతో పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు అలాగే చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోకు పాలాభిషేకం మంత్రి లక్ష్మన్ కుమార్ నిర్వహించారు అనంతరం నంది మేడారంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ప్రజా పాలన నచ్చడంతో జూపిలి హిల్సో నవీన్ యాదవ్ కు పట్టణ కట్టబెట్టారని ఇది టిఆర్ఎస్ పార్టీ కి మింగుడు పడటం లేదని అన్నారు ఎన్నికలలో ఆరు గ్యారెంటీలను ఇచ్చిన వాగ్దానాల మేరకు నాలుగు గ్యారెంటీలు అమలు చేశామని మిగతా రెండు కూడా త్వరలో అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు బొల్లి స్వామి, దేవిజనార్ధన్, కాడే సూర్యనారాయణ, పత్తిపాక నర్సింగాపూర్ మాజీ ఎంపిటిసి బద్దం అజయ్ పాల్ రెడ్డి, కొత్త నరసింహులు యూత్ కాంగ్రెస్ నాయకుడు తిరుపతి, గంధం మహిపాల్, వివిధ గ్రామాల వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత



**సుల్తానాబాద్, నవంబర్ 14 (నినాదం):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం వాకర్ అసోసియేషన్ సలహాదారు పెంచాల కిషన్ రావు తనకు తెలిసిన మిత్రుల ద్వారా ఒక నిరుపేద యువతి పెళ్లి కొరకు ఇబ్బందులు పడుతున్నదని తెలుసు కొని తన సొంత ఖర్చులతో దాదాపు 35 వేల రూపాయల విలువగల పుస్తె మట్టెలు చేపించి శుక్ర వారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లికి చెందిన పెళ్లి కుమారుడు స్వామికి అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ నడవండి నడిపించండి మానవసేవయే మాధవసేవ ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ముందుకు వెళ్తూ కరీం నగర్ జిల్లాలో ఆరోగ్యమైన సమాజ నిర్మాణం కొరకు కష్టంలో ఉన్న వారికి తమ వంతుగా కొంత సహాయం చేస్తూ ముందుకెళ్తున్న సందర్భంలో వారిని ఆదర్శంగా తీసుకొని కష్టకాలంలో ఉన్న నిరు పేద యువతికి పుస్తె మట్టెలు ఇవ్వాలని అనుకొని వాకర్స్ ఇంటర్నేషనల్ 304 డిస్టిక్ గవర్నర్ అన్న మనేని సుధాకర్ రావు డిస్టిక్ గవర్నర్ ఎలెక్ట్ గుడిపాటి రమణారెడ్డి డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ గొట్టుముక్కల రవీందర్ డిస్టిక్ చీఫ్ కోఆర్డినేటర్ బుర్ర జగదీశ్వర్ గౌడ్ డిస్టిక్ వాకర్ ఇంటర్నేషనల్ లీగల్ అడ్వైజర్ రఘునందన్ రాజ్ మాస్టర్ అథ్లెటిక్స్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి నీలం లక్ష్మణ్ సమక్షంలో అందివ్వడం జరిగింది. ఇంత మంచి కార్యక్రమానికి దాతృత్వ హృదయంతో పుస్తె మట్టలు అందించిన వాకర్ ఇంటర్నేషనల్ జోనల్ చైర్మన్ శ్రీ పెంచాల కిషన్ రావు ని వాకర్ ఇంటర్నేషనల్ గవర్నర్ బృందం అభినందించారు.

## సైబర్ క్రైమ్ నిందితుల అరెస్ట్

**కాగజ్ నగర్ నినాదం నవంబర్ 14:** ఆన్లైన్ సైబర్ క్రైమ్ మోసాల పట్ల ప్రజల జాగ్రత్త వహించాలని కొమురం భీం జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు కాగజ్ నగర్ చెందిన గద్దల కిరణ్ గుజరాత్ కు చెందిన సైబర్ క్రైమ్ నేరగాళ్లకు బారిన పడటం జరిగింది అనంతరం కాగజ్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎఫైర్ నమోదు చేసి కాగజ్ నగర్ టౌన్ ఎస్ఐ ప్రశాంత్ తో పోలీస్ ప్రత్యేక బృందం తో పాటు గుజరాత్ రాష్ట్రానికి పంపడం జరిగింది అక్కడ జరిగిన దర్యాప్తులో ముగురు నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగింద కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సైబర్ క్రైమ్ కేసు కు సంబంధించిన ముగ్గురు నిందితులను పట్టుకున్నట్లు కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన ప్రెస్ మీట్ నందు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. మొదటి నిందితుడు1 కడవల భవేశ్ సీదా భాయ్2 రాథోడ్ రాహుల్ హాజ 3 సాహు ప్రదీప్ ప్రదీప్‌ను విచారించగా, అభిషేక్ సోలంకి సూచన మేరకు అకౌంట్లు తెప్పించి, వాటి ద్వారా జరిగే ట్రాన్సాక్షన్లపై కమిషన్ పొందుతున్నట్లు ఒప్పుకున్నాడు.భవేశ్ రాహుల్‌ను ఈ విధంగా ప్రేరేపించి అకౌంట్లు తెరపించాడని తెలిపాడు. గత కొంతకాలంగా ఈ వ్యవహారాన్ని కొనసాగిస్తూ ఉన్నట్లు వెల్లడించాడు. ముగ్గురు నిందితుల నేర ఒప్పుదల అనంతరం సైబర్ నేరంలో ఉపయోగించిన బ్యాంక్ అకౌంట్లు, లావాదేవీల వివరాలు సేకరించి, కేసుకు సంబంధించిన దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకం

**-సేంద్రియ ఎరువులనే వాడాలి**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**సుల్తానాబాద్, నవంబర్ 14 (నినాదం):** రైతులు పంటల మార్పిడి పై శ్రద్ధ చూపాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ సింగిల్ విండో ఆధ్వర్యంలో శనివారం సహకార వారోత్సవాలను పురస్కరించుకొని సహకార జెండాను ఎమ్మెల్యే ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ, తరచూ వడ్ల సాగు వల్ల రసాయనిక ఎరువుల వాడకం పెరిగి భూసారం దెబ్బతింటున్నదని చెప్పారు. పంటల మార్పిడి వల్ల భూములు సౌడు భూములు గా మారే అవకాశం లేదని చెప్పారు. ఇందులో భాగంగా ఆయిల్ ఫామ్ వేసుకుంటే మూడు సంవత్సరాల శ్రమ అనంతరం సుదీర్ఘ కాలం రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, విపరీతమైన లాభాలు వస్తాయని చెప్పారు. ఫామ్ ఆయిల్ ను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోకుండా మన దేశం లోనే ఉత్పత్తి అయ్యేవిధంగా రైతులు ముందుకు రావాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల నుండి కూడా ఆయిల్ ఫామ్ పంట తట్టుకుంటుందని చెప్పారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి నానో యూరియా, నానో డీఏపీ వాడాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సీఈవో సంతోష్ తో పాటు వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### ఐపీఎస్ పాఠశాలలో

## బాలల దినోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్,నవంబర్ 14 (నినాదం):** సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు సాంస్కృతిక, కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు పాటలు, నృత్యాలు,నాటికలు, క్విజ్,డ్రాయింగ్ పోటీలు వంటి విభిన్న కార్యక్రమాల్లో ఉత్సాహం గా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణ ఆనందోత్సాహాలతో మార్మోగింది. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఆటపాటలతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, “పిల్లలు దేశ భవిష్యత్తు. వారిలోని ప్రతిభను వెలికితీయడం, సృజనాత్మకతను పెంపొందించడం మన అందరి బాధ్యత” అని అన్నారు. ఈ కార్యక్రమం ముగింపులో విజేతలకు బహుమతులు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు



**సుల్తానాబాద్, నవంబర్ 14 (నినాదం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతో సుల్తానాబాద్ మండల కేంద్రం లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు అంబరాన్నంటాయి. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాణాసంచాకాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఈ గెలుపుతో ప్రజాస్వామ్యం గెలిచిందన్నారు. జూబ్లీహిల్స్ ఓటర్లు బీఆర్ఎస్ సరైన బుద్ధి చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ప్రకాశరావు, పీఏసీఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ శ్రేణులు దామోదర్ రావు,చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, గాజుల రాజమల్లు, పడాల అజయ్ గౌడ్, జానీ,పన్నాల రాములు, ముత్యాల రవీందర్, అమీర్ శెట్టి తిరుపతి, రాజ లింగు, తొర్రి కొండ ప్రభాకర్ తోపాటు కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకతీయ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు

**ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక,ఆట పాటలు**



**మంథని టౌన్ నవంబర్ 14 (నినాదం):** భారత తొలి ప్రధాని దివంగత జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం మంథని పట్టణంలోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా స్వయంపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ పాఠ్యాంశాలను బోధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల పట్ల నెహ్రూ చూపించిన ప్రేమ ఆప్యాయతల కారణంగానే చాచా నెహ్రూ అని పిలుస్తారని బాలలు భావి భారతావని స్వప్నాలని నేటి బాలలే రేపటి పౌరులని సమాజం లోని చెడుకు పిల్లలు దూరంగా ఉండాలని అందుకు తల్లిదండ్రుల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని ఆయన అన్నారు. నేటి సమాజంలో విద్యార్థులను చెడు మార్గం వైపు ఉసిగొలుపుతున్న మొబైల్ ఫోన్స్ కు దూరంగా విద్యార్థులు ఉండాలని ఆయన తెలిపారు. అనంతరం ఉత్తమ విద్యా బోధన చేసిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు బహుకరణ చేశారు. అలాగే మంథని కి చెందిన నిఖిల్ డిజిటల్ మార్కెటింగ్ రంగంలో ఆయన చేస్తున్న కృషికి గాను పాఠశాల యాజమాన్యం అభినందించి మెమొంటోను బహుకరించారు. బాలల దినోత్సవ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక ఆటపాటలు పలువురిని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి రెడ్డి, పావని రెడ్డి, ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీహార్ ఓటర్లు చారిత్రకమైన తీర్పునిచ్చారు




**సుల్తానాబాద్, నవంబర్ 14 (నినాదం):** బీహార్ ఓటర్లు చరిత్ర తిరగ రాశారని పెద్దపల్లి బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించిన బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచాలు కాల్చి స్వీట్లు పంపిణీ పంపించేశారు.ఈకార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్,మిట్టపల్లి ప్రవీణ్, ఎల్లేంకి రాజన్న, లంక శంకర్,ఇగోలాపు శ్రీనివాస్, కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్,వడ్లకొండ మహేష్, ఐలవేనా తిరుపతి,చిట్టావేనా సదయ్య, ఎర్రం సంతోష్, గజాభీమాకర్ పవన్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి,సతీష్ బుర్ర, మల్కా భాగ్యలక్ష్మి, ఆకుల శ్రీనివాస్, దాసరి వెనకటేష్, సాయి, శాలిగంటి కొము రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే



ఇల్లందు, నవంబర్ 13, నినాదం : ఆరుకాలం కష్టంచి పంట పండించిన రైతులు రాజుగా చేయడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. గురువారం మండల పరిధిలోని కొమ రారం గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రైతుల పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడం జరిగిం దన్నారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వం రైతులకు మేలు చేసే విధంగా మద్దతు ధరను నిర్ణయించిందని తెలిపారు మొక్కజొన్న క్వింటాకు రూ 2400 చెల్లిస్తుందని దీని రైతులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, రాష్ట్రస్థాయి అధికారుల సహకారంతో రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ఇల్లందు మండలంలో రెండవ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతో షకరమన్నారు. ఈ ప్రాంతంలో రైతుల పంటలకు నిరంతరం నీరు అందే అవకాశం లేనందున, వర్షా లు, బోర్ల ద్వారానే పంటలను పండించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈసారి అధిక వర్షాల వల్ల కొంత ఇబ్బంది కలిగిన పంటను సైతం కొంత రేటు తగ్గించైనా సరే కొనుగోలు చేయడం జరుగుతుం దని తెలిపారు. దళారుల వద్ద పంటలను అమ్మి రైతులు ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. రైతుల పంటలకు పెట్టుబడి పెట్టిన వ్యాపారస్తులకు పంటను అమ్మిన తర్వాత అయినా, లేనియెడల ప్రభుత్వం నిర్ణయించిన ధరకు వారికే విక్రయించాలని కోరారు. వ్యాపారస్తులకు సక్రమంగా డబ్బులను చెల్లిస్తేనే మరల రైతులకు వారు పెట్టుబడి పెడతారన్నారు. రైతులను ఎవరైనా ఇబ్బందులకు గురి చేసి తక్కువ ధరకు పంటను కొనుగోలు చేయాలని చూస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పిఏసిఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పోలేపల్లి నాగేశ్వరరావు, పిఏసిఎస్ డైరెక్టర్ కిన్నెర నర్సయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్లు రమేష్, వసంతరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి సతీష్, ఇల్లందు పిఏసీఎస్ సీఈఓ హీరాలాల్, మాజీ వైస్ యంపిపి మండల రాము, ఎస్ఐలు నాగుల్ మీరా, సమ్మిరెడ్డి, నాయకులు ముక్తి కృష్ణ, బండి ఆనంద్, రైతులు, పిఏసీఎస్ సిబ్బంది, వ్యాపారులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో రైతులకు లాభాల పంట

**మంత్రి తుమ్మల**
**జనవరి 2026లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ట్రయల్ రన్**
**కొణిజెర్ల మండలం అంజనాపురంలోని గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులను పరిశీలించిన మంత్రి**



ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 14 (నినాదం) : ఆయిల్ పామ్ సాగు రైతులకు అత్యంత లాభదా యకమైన పంట అని మంత్రి తుమ్మల నాగేశ్వ రావు తెలిపారు. శుక్రవారం ఆయన కొణిజెర్ల మండలం అంజనాపురం లో ఏర్పాటుచేస్తున్న గోద్రెజ్ ఆయి ల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 6 మండ లాలు, కొత్తగూడెం జిల్లాలో 4 మండలాల్లో విస్తృ తంగా ఆయిల్ పామ్ సాగు జరుగుతున్న నేప థ్యంలో ఈ ప్రాం తంలో గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ స్థాపన జరుగుతోందని తెలిపారు. ఏ పరిస్థితుల్లోనూ జనవరి 2026లో ట్రయల్ రన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని కంపెనీ అధికా రులను ఆదేశించా రు. పనులు వేగవంతం చేసేం దుకు నిర్మాణాన్ని రెండు షిఫ్టుల్లో పూర్తి చేయాలని సూచించారు.ఫ్యాక్టరీ స్థాపనతో ప్రత్యక్షంగా 200 పరోక్షం గా 700 మందికి ఉపాధి లభించ నుందని మంత్రి తెలిపారు.అదనం గా గోద్రెజ్ కంపెనీ రిఫైనింగ్ ఫ్యాక్టరీ ను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి గోద్రెజ్ కంపెనీతో సీడ్ గార్డెనింగ్ కోసం కుదుర్చుకున్న ఎంఓయూ ప్రకారం అవస రమైన భూమి కేటాయింపు త్వరలో పూర్త వుతుందని మంత్రి తెలిపారు. దేశం మొత్తం వినియోగించే పామా యిల్‌లో 97 శాతం వరకు దిగుమ తులపైనే ఆధారపడుతున్న తరు ణంలో రైతులు ఎటువంటి సంకో చం లేకుండా ఆయిల్ పామ్ సాగు ను ప్రారంభించాలని పిలుపుని చ్చారు. కేంద్ర ప్రభుత్వంలోని ప్రస్తుతం అమల్లో ఉన్న దిగుమతి విధానాలు రైతుల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయనిపంటకు కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర (ఎంఎస్పి) ప్రకటించాల్సిన అవస రం ఉందని అన్నారు.రాబోయే మూడు సంవత్స రాల్లో దేశంలోనే అత్యధికంగా ఆయిల్ పామ్ పంట తెలంగాణలో సాగు అవుతుందని మంత్రి తెలిపారు. సిద్ధిపేటలో 125 టన్నుల సామర్థ్యం గల ఫ్యాక్టరీ ఇప్పటికే వినియోగంలో ఉందని పెద్ద పల్లి, వనపర్తి, సత్తుపల్లి ప్రాంతా ల్లో నిర్మాణంలో ఉన్న ఫ్యాక్టరీలు 2026 జనవరి – జూన్ మధ్యలో ప్రారంభం కానున్నాయని చెప్పారు. వచ్చే ఏడాది లోనే దాదాపు 7 కొత్త ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు రాష్ట్రంలో ప్రారంభం అవుతాయని వెల్లడిం చారు. ప్రస్తుతం రాష్ట్రంలో 14 ప్రైవేట్, 7 ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీలు పనిచేస్తున్నాయని తెలిపారు. తెలంగా ణలో ప్రస్తుతం 2 లక్షల 75 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ఉండగా, వచ్చే ఏడాది అద నంగా 3 లక్షల ఎకరాలకు విస్తరించేలా ప్రణాళి కలు రూపొందించామని చెప్పారు. మూడు సంవత్సరాల క్రితం పంట వేసిన రైతులకు ఇప్ప టికే దిగుబడి రావడం ప్రారంభ మైందని, దీన్ని పరిశీలించి ఇతర రైతులు కూడా ఆయిల్ పామ్ వైపు దృష్టి సారించాలని సూచిం చారు. గిరిజన ప్రాంతాల్లో సౌర విద్యు త్తుతో సాగు సౌకర్యాలు అందించే దిశలో ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. పామాయిల్ అన్నింటి కంటే చవక, ఆరోగ్యవంత మైనది, శాశ్వత ఆదాయాన్ని ఇచ్చే పంట అని మంత్రి పేర్కొన్నారు. ఆకాల వర్షాలు, రాళ్ళవానలు, చీడపీ డలకు పంట ప్రభావితం కాకపోవడం, కోతులు–అడవి పందుల భయం లేకపోవడం వంటి అనేక ప్రయోజ నాలు ఉన్నా యని చెప్పారు. సాగు ఖర్చులు తక్కువగా ఉండ టమే కాకుండా ఆదాయం ఎక్కువగా లభిస్తుందని తెలిపారు.అధికారు లు, ప్రజాప్రతినిధులు రైతుల్లో అవగాహన పెంచి ఆయిల్ పామ్ సాగును మరింత ప్రోత్సహించాలని సూచించారు. కార్య క్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, ఆర్డీవో నర్సిం హారావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఇతర అధికా రుల బృందం, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.



## ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ

**ప్రధాన జంక్షన్ ల వద్ద రోడ్లపైగో స్లో వైట్ పేయింట్ ఏర్పాట్లు**
**ఆర్ అండ్ బీ, మున్సిపల్ రోడ్ల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ అనుదీప్**



ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 14 (నినాదం) : ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, ఖమ్మం నగర పరిధిలో ఆర్ అండ్ బీ, మున్సిపల్ రోడ్ల నిర్వహణ, మరమ్మత్తు పనులపై అధికారు లతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న 20 బ్లాక్ స్పాట్స్ లు గుర్తించి అక్కడ స్పీడ్ కంట్రోల్ కు రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్లపై లైన్ మార్కింగ్ ఉండేలా చూడాలని లైన్ మార్కింగ్ వినియోగం వల్ల ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని దీనిపై విస్తృత ప్రచారం కల్పించాల ని కలెక్టర్ తెలిపారు.నగరంలో ప్రధాన జంక్షన్ల వద్ద రోడ్డుపై గో స్లో వైట్ పేయింట్ వేయాలని అన్నారు.ఐరాడ్ (ఇంటి గ్రేటెడ్ రోడ్డు ఆక్సిడెంట్ డిటెక్షన్ సెంటర్) వంటివి పరిశీలించి ప్రమా దాల నియంత్రణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు.బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నియం త్రణకు పటిష్ట కార్యాచరణ వెంటనే సిద్ధం చేసి, నెల రోజులలో మార్పు చూపించాలని అన్నారు. నగర పరిధిలో నూతన రోడ్లు వేసే సమ యంలో ఖచ్చితంగా డ్రైయిన్ కూడా చేపట్టాలని కలెక్టర్ సూచిం చారు. రోడ్డుపై దుమ్ము అధికంగా ఉండటం వల్ల గాలి నాణ్యత కూడా తగ్గుతుందని అన్నారు. ఖమ్మం బైపాస్ రోడ్ దానవాయిగూడెం నుండి రామన్న పేట ఆర్ అండ్ బీ రోడ్డు నూతనం గా ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ఆదేశించారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దానవాయిగూడెంలోటి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు) మరమ్మత్తు పనులకు సంబంధించి పిల్లలకు ఇచ్చిన మాట మేరకు మంత్రి 3 కోట్ల 80 లక్షల కేటాయించడం జరిగిందని, అట్టి నిధులతో కాంపౌండ్ వాల్, ల్యాండ్ ఫిల్లింగ్, జనరేటర్ ఏర్పాటు, స్పోర్ట్స్ ఇన్ ఫ్రా (వాలీ బాల్ కోర్టు) కల్పనకు ప్రణాళిక సిద్ధం చేయాల ని అన్నారు.విద్యార్థినులకు అవస రమైన వసతులు ఉండేలా భవనం లో మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబు, ఇఇ పవార్, పబ్లిక్ హెల్త్ ఇ ఇ రంజిత్, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, మునిసి పల్ డిఇ ధరణి సంబంధిత అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

## సుడిగాలి పర్యటన చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్, నవంబర్ 14(నినాదం ): రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం రాత్రి పది గంటల వరకు జిల్లాలోని ఆయా మండలా ల్లో అభివృద్ధి, కాళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ, పెరటి కోళ్ళను మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. దారూర్ మండలంలో గట్టెపల్లి, గడ్డమీద గంగారం,ఆవుసుపల్లి అల్లీపూర్ గ్రామాల్లో రూ 5.42 కోట్లు విలువ చేసే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. దారూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో అభివృద్ధి పనులకు భూమి పూజచేశారు. నాగారం, హరిదాస్ పల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రాజాపూర్ గ్రామంలో 91 లక్షల, మోమిన్ కుర్దు నుండి రాజాపూర్ వరకు ఉ ఉన్న బి టీ రోడ్డును ప్రారంభించారు. అల్లీపూర్ గ్రామంలో 1.10 కోట్ల రూపాయల వయ్యంతో నిర్మాణం చేసిన బి టీ రోడ్డును కూడ ప్రారంభించారు. దారూర్ లో ఎనిమిది లక్షలతో నిర్మాణం చేయనున్న అంగన్వాడీ భవనానికి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో సంబంధింత శాఖల అధికారులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## నేడు రామోజీలో ఎస్ఎస్ఎంబీ29' మూవీ ఈవెంట్
**పాస్ ఉంటేనే రావాలన్న దర్శకుడు రాజమౌళి**




మహేశ్‌బాబు కథానాయకుడిగా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శక త్వంలో భారీ యాక్షన్ అడ్వెంచర్ తెరకెక్కుతున్న 'ఎస్–ఎస్ఎంబీ29' మూవీకి సంబంధించి శనివారం రామోజీ ఫల్మ్ సిటీలో భారీ ఈవెంట్ ప్లాన్ చేశారు. దీనికి ప్రత్యేకంగా పాస్‌లు కూడా విడుదల చేశారు. ఈ చిత్రాన్ని శ్రీదుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్ నారాయణ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం అభిమానులు, ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దర్శకుడు రాజమౌళి ఈ చిత్రానికి సంబంధించి ఏ సమాచారం లేకుం డా పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రా లుక్‌లతోపాటు సంచారి పాటను విడుదల చేసి సినిమాపై ఆసక్తి రేకెత్తిస్తున్నారు. ఈ నెల 15న రామోజీ ఫిల్మ్ సిటీ ఈ చిత్రానికి సంబంధించి ఓ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జియో హాట్‌స్టార్‌లో ఈ వేడుక స్ట్రీమింగ్ కానుంది. దీనికి సంబంధించిన కార్యక్ర మాలు పూర్తయ్యాయి. ఈవెంట్‌ను వీక్షించడానికి వచ్చే అభిమానులు, ప్రేక్షకుల కోసం చిత్ర బృందం ప్రత్యేకంగా పాస్‌లు సిద్ధం చేసింది. పాస్‌పోర్ట్ తరహాలో తీర్చిదిద్దిన సంబంధించి ఆయన పుట్టినరోజులు విడుదల చేసిన ప్రీలుక్‌లో ధరించిన త్రిశూలం బొమ్మతో ప్రింట్ చేసిన పాస్‌లో లోపల పేజీలో మహేశ్, ప్రియాంక, పృథ్వీరాజ్, రాజమౌళి ఫొటోలను, ఈవెంట్‌కు వచ్చేవారు పాటించాల్సిన సలహా, సూచనలు, రూట్ మ్యాప్ అందులో ఉంచారు.

## సంక్రాంతి రిలీజ్ కోటాలో అఖండ-2




టాలీవుడ్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీక్వెల్‌లలో 'అఖండ 2' ఒకటి. నందమూరి బాలకృష్ణ – బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. 'అఖండ' బ్లాక్‌బస్టర్ విజయానంతరం వస్తున్న సీక్వెల్ కావడంతో అభిమానుల్లో ఉత్కంఠ పీక్స్‌కి చేరింది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రంలో సంయుక్త మీనన్, ప్రగ్యా జైస్వాల్ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన అఖండ 2 ఫస్ట్ గ్లిమ్స్ సోషల్ మీడియాలో దుమ్ము రేపింది. బాలయ్య పవర్‌ఫుల్ లుక్, బోయపాటి స్టైల్ మాస్ ఎలివేషన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. సినిమా షూటింగ్, డబ్బింగ్ పూర్తయ్యాయి. అయితే, విజువల్ ఎఫెక్ట్స్ పనులు ఇంకా వేగంగా సాగుతున్నాయి. మేకర్స్ ముందుగా ప్రకటించిన డిసెంబర్ 5 రిలీజ్ ఇప్పటికి అనుమానాస్పదంగా మారింది. రిలీజ్‌కి ఇంకా 20 రోజులు మాత్రమే ఉన్నప్పటికీ, ప్రమోషన్స్‌లో అంత వేగం కనిపించక పోవడంతో మూవీ విడుదలపై అనుమానాలు మొదలయ్యాయి. అంతేకాక ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, మేకర్స్ ఇప్పుడు సంక్రాంతి రిలీజ్ పై దృష్టి పెట్టారని వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది జనవరి 9న విడుదల కావాల్సిన రాజాసాబ్ సినిమా పనులు పూర్తి కావడం లేదని , దీంతో ఆ స్లాట్ ఖాళీ కావచ్చని టాక్ వినిపిస్తున్న నేపథ్యంలో ఆ తేదీకి అఖండ 2ను రిలీజ్ చేసేందుకు టీమ్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే, ఈసారి సంక్రాంతికి బాలయ్య ,చిరంజీవి బాక్సాఫీస్ క్లాష్ జరిగే అవకాశం ఉంది. చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు చిత్రం'తో రానుండగా, బాలయ్య 'అఖండ 2'తో దుమ్మురేపేందుకు రెడీ అవుతున్నారు. ఇప్పటికే అభిమానులు సోషల్ మీడియాలో 'అఖండ 2 ఎప్పుడు రిలీజవుతుంది?', 'సంక్రాంతికేనా?' అని ప్రశ్నలు కురిపిస్తున్నారు. మేకర్స్ త్వరలోనే రిలీజ్‌పై స్పష్టమైన ప్రకటన ఇవ్వనున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో అఖండ 2 రిలీజ్ డేట్ చర్చ హాట్ టాపిక్‌గా మారింది.

## రివాల్వర్ రీటాగా వస్తోన్న కీర్తి సురేశ్




విభిన్న పాత్రలతో దూసుకు పోతున్న అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ నటిస్తున్న తాజా చిత్రం 'రివాల్వర్ రీటా'. ఈ సినిమాకు కె. చంద్రు దర్శకత్వం వహిస్తుండగా.. సీనియర్ నటి రాధికా శరత్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. కీర్తి సురేశ్ ఈ సినిమాలో 'రీటా' అనే సామాన్య మధ్యతరగతి యువతి పాత్రలో కనిపిం చనుంది. అనూహ్య పరిస్థితుల కారణంగా ఆమె తుపాకీ (రివాల్వర్) పట్టుకోవాల్సి వస్తుంది. ఆ తర్వాత ఆమె ఎలాంటి సాహసాలు, సవాళ్లు ఎదుర్కొంది అనేది ప్రధాన కథాంశం. ఇది కామెడీ అంశాలతో కూడిన పక్కా యాక్షన్ థ్రిల్లర్ చిత్రంగా రాబోతుంది.

## ఈ నెలాఖరులో స్పిరిట్ రెగ్యులర్ షూటింగ్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న ప్రాజెక్ట్ 'స్పిరిట్' భారీ బ్జడెట్‌తో తెరకెక్కనుంది. ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూవీ నుంచి ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా అప్‌డేట్ అంటూ అనౌన్స్‌మెంట్‌ను వీడియోను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి దర్శకుడు సందీప్ రెడ్డి వంగ స్పందించాడు. ఈ సినిమా షూటింగ్‌ను నవంబర్ ఎండింగ్‌లో ప్రారంభించ బోతున్నట్లు సందీప్ రెడ్డి వెల్లడించాడు. నవంబర్ తర్వాత రెగ్యులర్ షూటింగ్ ఉండబోతుందని 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నమని సందీప్ తెలిపాడు. అయితే ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి ప్రభాస్ తండ్రి పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను సందీప్ ఖండించాడు. ఇక ఈ చిత్రంలో యానిమల్ భామ తృప్తి డిమ్రి కథానాయికగా నటించబోతుంది.

## షారూఖ్ ఖాన్‌ను డైరెక్ట్ చేయనున్న బుచ్చిబాబు




'ఉప్పెన' సినిమాతో మంచి హిట్ అందుకున్న యువ దర్శకుడు బుచ్చిబాబు సానా ఇప్పుడు పెద్దితో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న 'పెద్ది' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి సంబంధించి విడుదలైన వీడియోలు సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. మూవీ హిట్ అనే అభిప్రాయానికి వచ్చేశారు ఫ్యాన్స్. ఇక 'పెద్ది' తరువాత బుచ్చిబాబు తన కెరీర్‌లో మరో భారీ ప్రాజెక్ట్ సిద్ధమవుతున్నట్టు సమాచారం. గత కొంతకాలంగా మైత్రి మూవీ మేకర్స్ తెలుగు మాత్రమే కాకుండా తమిళం, హిందీ భాషల్లోనూ సినిమాలు నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే తమిళంలో గుడ్ బ్యాడ్ అగ్లీ, హిందీలో జాట్ సినిమాలు నిర్మించిన ఈ బ్యానర్, ఇప్పుడు బాలీవుడ్ లో సూపర్ క్రేజీ ప్రాజెక్ట్‌ను సిద్ధం చేస్తోందట. ఇటీవలే మైత్రి మూవీ మేకర్స్ ప్రతినిధులు షారుఖ్ ఖాన్‌ను కలిసి ప్రాజెక్ట్ గురించి చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించడానికి దర్శకుడిగా బుచ్చిబాబును ఎంపిక చేసినట్టు సమాచారం. 'ఉప్పెన' నుంచి 'పెద్ది' వరకు తన పనితీరుతో ఆకట్టుకున్న బుచ్చిబాబు.. షారూఖ్ లాంటి స్టార్‌ని డైరెక్ట్ చేయడం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాలలో చర్చనీయాంశం అయింది.

## శ్రీవారిని దర్శించుకున్న అంజలి



కలియుగ దైవం తిరుమల శ్రీవారిని నటి అంజలి, నటుడు శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో వీరిద్దరూ కలిసి స్వామివారి దివ్య దర్శనంలో పాల్గొన్నారు. దర్శనం పూర్తయిన తర్వాత రంగనాయకుల మండపంలో పండితులు వారికి ఆశీర్వచనాలు అందించి స్వామివారి పవిత్ర తీర్థం ప్రసాదాలు సమర్పించారు. 'గీతాంజలి', 'గీతాంజలి మళ్లీ వచ్చింది' వంటి సూపర్‌హిట్ చిత్రాలతో నటి అంజలి, నటుడు శ్రీనివాస్‌రెడ్డి ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకున్న విషయం అందరికీ తెలిసిందే.

## అలనాటి నటి కామినీ కౌశల్ కన్నుమూత



హిందీ చిత్రసీమలో దాదాపు ఏడు దశాబ్దాల పాటు నటిగా తనదైన ముద్ర వేసిన కామినీ కౌశల్ (98) కన్నుమూశారు. 1946 నుండి 1963 వరకూ కథానాయికగా రాణించిన ఆమె ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్టుగా కొనసాగారు. చివరగా కామినీ కౌశల్... షాహీద్ కపూర్ 'కబీర్ సింగ్' లో నటించారు. తెలుగు 'అర్జున్ రెడ్డి'లో కాంచన పోషించిన హీరో నానమ్మ పాత్రను హిందీలో ఆమె చేశారు. ఆ తర్వాత ఆమిర్ ఖాన్ 'లాల్ సింగ్ చద్దా' లో గెస్ట్ అప్పియరెన్స్ ఇచ్చారు. దీనికి ముందు ఆమె 'చెన్నయ్ ఎక్స్ ప్రెస్'లోనూ నటించారు. 1927 ఫిబ్రవరి 24న కామినీ కౌశల్ లాహోర్ ఓ ఉన్నత విద్యావంతుల కుటుంబంలో జన్మించింది. ఆమె అసలు పేరు ఉమ. తొలిసారి ఆమె 1946లో 'నీచ నగర్' సినిమాలో నటించింది. చేతన్ ఆనంద్ తెరకెక్కించిన ఆ సినిమాలో ఆయన భార్య ఉమ కూడా నటించారు. అందువల్ల తన పేరును కామినీగా మార్చుకోవాల్సి వచ్చిందని ఆమె అప్పట్లో తెలిపారు. 'దో భాయ్ , షాహీద్ , నదియా కే పార్, జిద్దీ , షబ్నం, పారాస్, నమూనా, అర్జూ, జంజర్, ఆబ్రూ, బడే సర్కార్, జైలర్, నైట్ క్లబ్, గోదాన్' తదితర చిత్రాలు నటిగా ఆమెకు మంచి పేరు తెచ్చిపెట్టాయి. హీరోయిన్ పాత్రలకు స్వస్తి పలికి క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మారిన తర్వాత కామినీ కౌశల్ 'దో రాస్తే', అన్నోనీ, ప్రేమ్ నగర్, మహా చోర్' వంటి చిత్రాలలో నటించారు. కెరీర్ ప్రారంభం నుండి కామినీ కౌశల్ అనేక అవార్డులను అందుకున్నారు. సంచలన పాత్రలను పోషించడం కంటే నటిగా తనకు మంచి గుర్తింపు వచ్చే పాత్రలకే ఆమె ప్రాధాన్యం ఇచ్చారు. ఆమె మృతికి పలువురు బాలీవుడ్ ప్రముఖులు సంతాపం తెలిపారు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787